
సంస్కృత
వ్యాకరణ సంగ్రహము

(శబ్దమంజరి, ధాతుమంజరి, సంధి, సమాస, కర్తృ-
కర్మవాచ్య, కారక, తద్ధిత, కృదంత, స్త్రీప్రత్యయ-
అనువాదఅభ్యాస, లఘువ్యాఖ్యలతో)



ప్రకాశకులు :

సాహితి సదన్

141, టి. నగర్, తిరుపతి.

శ్రీ యై న మః

శ్రీనివాసాయనమః

నిరుపమ గుణసింధు ర్నిత్య లక్ష్మీసమేతః
నిఖిల నిగమ వేద్యో నిస్తులో వేఙ్క టేశః।
నిజచరణ సమర్చా సక్తభక్తౌఘ రక్షీ
నివసతు హృదయే మే స్వాంఘ్రి భక్తింవితన్వన్॥

యేనాక్షరసమామ్నాయమధిగమ్య మహేశ్వరాత్।
కృత్స్నం వ్యాకరణం ప్రోక్తం తస్మై పాణినయే నమః॥

యేన ధౌతా గిరః పుంసాం విమలైశ్శబ్దవారిభిః।
తమశ్చాజ్ఞానజం భిన్నం తస్మై పాణినయే నమః॥

వాక్యకారం వరరుచిం భాష్యకారం పతఞ్జలిమ్।
పాణినిం సూత్రకారంచ ప్రణతోఽస్మి మునిత్రయమ్॥

ఓం నమః పాణినికాత్యాయనపతఞ్జలిభ్యః శబ్ద విద్యా సంప్రదాయ ప్రవర్తకేభ్యో వంశర్షిభ్యో మహద్భ్యో మునిభ్యో గురుభ్యః.

ముద్రణ. క్రాంతి ప్రెస్, మద్రాసు-1.

నివేదన

సంస్కృత వ్యాకరణ మొక మహాసాగరము. దాని రచనా-ప్రణాళిక యొక యద్భుతము. అందు ప్రవేశించిననే కాని లోతు తెలియదు, కాదు ప్రవేశించినను లోతు తెలియదు. అది తొలుత సూత్రప్రాయమయ్యు, మహాభాష్య, తద్వ్యాఖ్యానాదులవఱకు విస్తరించి, నేటి నవీన విమర్శనా మార్గమున మరింత విపులమై విరాడ్రూపము దాల్చినది.

లక్ష్యము కొలది ఫలము. ఈ పుస్తకము వెలయించుటలో మా లక్ష్యము జిజ్ఞాసువులకు సుబోధముగ సంస్కృత వ్యాకరణ పరిచయము కలిగించుటయే అందులకు లభించిన 'ప్రాచీన - నవీన' వ్యాకరణ గ్రంథముల నొరవడి చేసికొంటిమి. ప్రథమ ప్రయత్నము 'గచ్ఛతః స్ఖలనం క్వాపి'. సహృదయు లిందలి గుణములు గ్రహింతు రని విశ్వాసము. ఇంక మా ప్రయత్న మెంతవఱకు ఫలించినదో తెలుపవలసినవారు పాఠకులు.

మే మిట్టి సాహస మొనరించుటకు పండిత మిత్రులు శ్రీమాన్ E. గోపాలకృష్ణమాచార్యులు, శ్రీమాన్ T. A. గోపాలన్ గార్ల ప్రోత్సాహము, పర్యవేక్షణ కారణము. ఇందలి గుణములకు వారే కొనియాడ దగుదురు, దొసగులు మావి. సహృదయుల సూచనలు ముందు ముద్రణకు మెఱుగు దెచ్చునని వారి సూచనల నాహ్వానించుచున్నాము.

మా కృషిని ప్రోత్సహించుచు తమ యమూల్యాభిప్రాయము వెలిబుచ్చిన శ్రీయుతులు డాక్టరు ఆచార్య జి. ఎన్. రెడ్డి (ఆంధ్రశాఖాధ్యక్షులు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము, తిరుపతి) గారికి, మా ప్రయత్నము. ప్రశంసించిన శ్రీయుతులు డాక్టర్ కోరాడ మహాదేవశాస్త్రి (స్పెషల్ ఆఫీసరు, పి. జి. సెంటర్, అనంతపురం) గారికిని మా హార్దిక కృతజ్ఞతలు.

యీ గ్రంథము నిట్లు సర్వాంగ సుందరముగ ముద్రించి యిచ్చిన 'ముద్రాపక చక్రవర్తి' 'మిత్రరత్నము' శ్రీ ధనికొండ హనుమంతరావు (క్రాంతిప్రెస్ అధినేత) గారి నేమని పొగడుదుము? నిజముగ ధనికొండ మాకు కొండంత యండ. వారి సహకారముననే గ్రంథమింత స్వల్ప వ్యవధిలో ముద్రింప సాధ్యమైనది. వారికి మా కృతజ్ఞతలు.

కృతజ్ఞతాంజలి

మా ప్రార్థన మన్నించి, ప్రతిఫలమున కాసపడక కేవల మైత్రీ భావముతో యీ గ్రంథమును సంస్కృత జిజ్ఞాసువులకై సిద్ధపరచి మాకు సకాలమున అందించిన రచయితలకు మా హార్దిక కృతజ్ఞతలు.

ప్రకాశకులు.

ఆచార్య జి. యన్. రెడ్డి, యమ్.ఏ; యమ్. లిట్, పిహెచ్.డి.
ఆంధ్ర శాఖాధ్యక్షులు, డీన్-ఫాకల్టి ఓరియంటల్ లర్నింగ్,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము, తిరుపతి.

భారతీయ సంస్కృతి, చరిత్ర విజ్ఞానాదులకు సంబంధించిన విశేషాంశములను తెలుసుకోవాలనే జిజ్ఞాసువులకు 'సంస్కృతభాషా పరిచయం ముఖ్యం. భారతీయ భాషా సాహిత్య విద్యార్థులకు సంస్కృతాధ్యయనం అవసరం, అందులో తెలుగు భాషాసాహిత్యాధ్యయనపరులకు, తెలుగు రచయితలకు సంస్కృతభాషా ప్రవేశం అనివార్యం. అయినా తెలుగు విద్యార్థుల్ని దృష్టిలో పెట్టుకొని, వారికి అనువుగా అనుకూలంగా ప్రత్యేకించి రచింపబడిన సంస్కృత వ్యాకరణాలు, పాఠ్యగ్రంథాలు ఇంతవరకు లేవు. పాశ్చాత్యులకు, ప్రాథమికవిద్యార్థులకు ఉద్దేశింపబడిన భండార్కర్ పుస్తకాలే—వంద సంవత్సరాలకు ముందు రచింపబడినట్టివి—మనకందరికీ ఇంకా శరణ్యం. తెలుగు విద్యార్థులకు సంస్కృతాన్ని నేర్పడంగాని బోధించడం కాని సులభమని నా నమ్మకం. ఎందుచేతనంటే, ఉన్నత పాఠశాల విద్య పూర్తి అయ్యేసరికి తెలుగు విద్యార్థికి సంస్కృత పదజాలం, సమాసాలు వీటి అర్థాలు చాలావరకు సుపరిచితం అయివుంటుంది. ఇక తెలుకోదగింది పదప్రత్యయ సంబంధస్వరూపం, పదనిష్పన్నవిధానం, వాక్యరచనారీతి ఇత్యాది. ఇట్టి విశేషాంశాలను సోపానక్రమంలో వివరించే పాఠ్యగ్రంథాలు **(Graded Readers)** ఉన్నట్లయితే సంస్కృతాన్ని మన కళాశాలా విద్యార్థులు చాలావరకు స్వయంగా నేర్చుకోవచ్చని నా అభిప్రాయం.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బి.ఏ. తరగతుల్లో తెలుగును ప్రధాన విషయంగా ఎన్నుకొనే విద్యార్థులకు సంస్కృతభాషా పరనం

విధిగా నియమితం. దానికి సంబంధించిన పాఠ్యప్రణాళిక గూడ నిర్ణీతమై ఉంది. అట్టి పాఠ్యప్రణాళికను దృష్టిలో పెట్టుకొని శ్రీ కనకగిరి కృష్ణమాచార్యులు, శ్రీ చలమచర్ల వెంకటశేషాచార్యులు ఈ గ్రంథాన్ని రచించినారు. ఇందులో వివిధ ప్రకరణాంతర్గతాలైన వివరాలు బి.ఏ. విద్యార్థులకే కాక, వాళ్ళకు సంస్కృతాన్ని బోధించే అధ్యాపకులకు కూడ ఉపయోగకారి అని నాకు తోస్తుంది. ఎం. ఏ. విద్యార్థులకు కూడ ఈ గ్రంథం ఉపయోగపడవచ్చు. ఇట్టి గ్రంథాన్ని కూర్చి ప్రచురించిన శ్రీ కృష్ణమాచార్యులు, శ్రీ చలమచర్ల వెంకటశేషాచార్యులు అభినందనీయులు.

(Sd.) జి. యన్. రెడ్డి.
4-2-76

యస్. వి. యూనివర్సిటీవారి 'బి.ఏ.' అడ్వాన్సు తెలుగుపార్టు లోని సంస్కృత వ్యాకరణ ప్రణాళిక-(III పేపరు-మార్కులు 60)

(A) శబ్దములు— రామ, హరి, ధాతృ, పితృ, గో, రమా, గౌరీ, ధేను, వధూ, మాతృ, జ్ఞాన, వారి, శుచి, మధు, కర్మ, జలముక్, భిషక్, మరుత్, పచత్, ధీమత్, దివిషద్, రాజన్, ఆత్మన్, గుణిన్, వేధస్, శ్రేయస్, విద్వస్, అప్, గిర్, దివ్, జగత్, హృద్, నామన్, మనస్, *సర్వ, తద్, ఏతద్, యద్, కిమ్, ఇదమ్, అదస్ (*నుండి 3 లింగము లలో) యుష్మద్, అస్మద్.

(B) సంధులు—సవర్ణదీర్ఘ 23 గుణ 24 వృద్ధి 24 యణాదేశ 24 అయవయవాదేశ 24 పూర్వరూప 24 పరరూప శ్చుత్వ 25 ష్టుత్వ 26 జశ్త్వ 27 చర్త్వ 27 అనునాసిక 26 లకారాదేశ 27 ఙముడాగమ 26 తుగా గమ 27 స్వాది 28 అన్ని విసర్గసంధులు 28-29.

(C) ధాతువులు—

1-భ్వాది వికరణము—భూ, గమ్, నీఞ్, పత్, రక్ష్, వస్, సృ, చర్, జీవ్, త్యజ్, దహ్, నమ్, పచ్, జి, దృశ్, ధావ్, యజ్, పా, వహ్, స్మృ, హృ, చల్, నిన్ద్, శంస్, ద్రు, రుహ్, స్థా, కమ్ప్, భాష్. యత్, లభ్, వన్ద్, వేప్, శ్లాఘ్. సహ్, సేవ్, భిక్ష్, యాచ్, హస్,

4 దివాదులు—దివ్, నశ్, నృత్, పుష్, తుష్, శుష్, కుప్, క్లిష్, శమ్, యుధ్.

6 తుదాదులు—తుద్, ఇష్, ప్రచ్ఛ్. - సృజ్, విశ్, స్పృశ్, మృ, లజ్జ్, విద్, ముచ్.

10 చురాదులు—చుర్, రచ్, పూజ్, తడ్. పీడ్, గణ్, చిత్, కథ్, ఘుష్, భూష్

(i) పై ధాతువులకు లట్, లృట్, లోట్, లఙ్, విధిలిఙ్ లు.

(ii) పై ధాతువులకు క్రింది రూపములుకూడ నేర్చుకొనవలయును-

a) కర్మార్ధకధాతు b) రూప నిర్మాణక్రమము c) కృదంత d) క్తాంత e) క్త్వాంత f) తుమున్ g) శతృ, శానచ్.

ఇంటర్ సంస్కృత వ్యాకరణ పాఠ్యప్రణాళిక

(a) శబ్దములు—అజంత సాధారణ శబ్దములు, శ్రీః 6 స్త్రీః 7 యద్, తద్, కిమ్, అస్మద్, యుష్మద్, భిషక్, మరుత్, ఆత్మన్, గుణిన్, మనస్, విద్వస్,

(b) 'సేట్' పరస్మైపది ఆత్మనేపదులలో లట్, లఙ్, విధిలిఙ్, లోట్, లృట్ రూపములు 1-4-6-10 వికరణములలో మాత్రమే, 2 వ వికరణములో 'అస్' కూడ.

(c) ద్వంద్వ, తత్పురుష బహువ్రీహులలోని సాధారణ రూపములు-

శబ్ద, ధాతు, సమాసములలో ప్రతి ప్రధాన విభాగములోను కనీసము 'రెండేసి' చొప్పున కంఠస్థము చేయవలెను. వాని నాధారముగా పెట్టుకొని పాఠ్యగ్రంథములలోని శబ్దాదుల గుర్తించుట నేర్చుకొనవలయును.

సమాస విగ్రహ రూపములగూడ నేర్చుకొనవలయును.

ఓరియంటల్ హైస్కూల్సు వ్యాకరణ పాఠ్యాంశము

VIII తరగతి ధాతువులు—భూ, జి. శ్రు, పా, దృశిర్, స్థా, గమ్లు, హన, ఛిదిర్, కృ, ముద, పఠ్, అర్థ్, క్రీ, గ్రహ్, చుర్, ఖాద్, పచ్, నాశ్, జ్ఞా, వద్, అస్, దా, నృత్, జని, వృఙ్, ప్రచ్ఛ్, ముంచ్, విద్, శీ, యజ్, లభ్, సహ్, నీ, యత్, ఏధ్, వంద్, రమ్, రాజృ, లిఖ్. సాధారణ శబ్దములు.

IX తరగతి. శతృ, శానచ్, క్త, క్త్వా, తుమున్-

X తరగతి: కృత్ తృచ్, ణిచ్, తవతు, సన్, వతుప్, తద్ధిత, అపత్య, సామూహిక, భావార్థక, తర, తమ, అవ్యయ, దేవతార్థక, అధీతి, వేత్తి, సతి సప్తమి, అనాదరషష్ఠి.

సంఖ్యలు పేజీల సంఖ్యను తెలుపును.

విషయ సూచిక

శబ్దసూచి

సంఖ్యలు పేజీలను తెలుపును

ధాతు సూచి

ఈ పుస్తకమున ధాతు రూపముల ప్రయోగమును లక్ష్యమందిడుకొని 'ఇత్సంజ్ఞక' వర్ణముల వదలి ప్రయోగరూపముల మాత్రమే చూపితిమి. శాస్త్రప్రయోజనము మాత్రమే-ఇత్సంజ్ఞకములు.

ఉదా. ధాతు పాఠమున 'డుకృఞ్' అని వున్నదాని నిట 'కృ' గాను 'గమ్లృ' అను దానిని 'గమ్' గను చూపితిమి—

వర్ణోచ్చారణ స్థానములు

1. అకుహవిసర్జనీయానాం కంఠః, 2. ఇచుయశానాంతాలు,
3. ఋటు రషాణాం మూర్ధా, 4. ఌతులసానాం దన్తాః,
5. ఉపూపధ్మానీయానామోష్ఠౌ, 6. ఞమఙణనానాం నాసికాచ,
7. ఏదైతోః కంఠతాలు, 8. ఓదౌతోః కంఠోష్ఠమ్,
9. వకారస్య దన్తోష్ఠమ్, 10. జిహ్వామూలీయస్యజిహ్వామూలమ్,
11. నాసికా అనుస్వారస్య

ఏక మాత్రో భవేద్ధ్రస్వో, ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే।
త్రిమాత్రస్తు ప్లుతోజ్ఞేయో, వ్యఞ్జన స్త్వర్ధమాత్రకమ్॥ 1
కర్తా చ కర్మ కరణం। సంప్రదానం తథైవ చ।
అపాదానాధికరణే. ఇతి షట్ కారకాణివై॥ 2
రామో జనాన్ధనైః కీర్త్యై దారిద్ర్యా న్నగరే పితుః।
రక్షత్యాలోచ్య శాస్త్రార్ధం ధర్మజ్ఞో రాజసత్తమః॥ 3

* (1) రామో విరాజతే, (2) రామో భూమండల మపాలయత్। 1
(3) ఉపార్జితా చ రామేణకీర్తి రన్యా దృశీ భువి॥ 4
(4) రామచంద్రో దశగ్రీవం పరలోకమనీనయత్।
(5) బంధయామాస కపిభిస్సేతుం సీతాపతి స్స్వయమ్॥ 5
(6) వాయుపుత్రేణ రామేణ లఙ్కా-ఽకారి చ భస్మసాత్।
(7) దశాస్యో జానకీశేన త్రివిష్టపమనాయిచ॥ 6
(8) వసుదేవేన దేవర్షిర్హరిస్సంస్మారితో గుణైః।

---

* 1. అకర్మక కర్తరి ప్రయోగము, 2. సకర్మక కర్తరిప్రయోగము, 3. కర్మణి, 4. ద్వికర్మక కర్తరి, 5. ద్వికర్తృక కర్తరి, 6. ద్వికర్తృక కర్మణి, 7. ద్వికర్మక కర్మణి, 8. కర్మకర్తరి, 9. భావే ప్రయోగము. ఇట్లు ప్రయోగములు తొమ్మిది విధములు.

పూజ్యతే చ స్వయం రామో, 9. రామచంద్రేణ భూయతే॥ 7
లడ్వ ర్తమానే లేడ్వేదే భూతే లుజ్లజ్లిట స్తథా।
విధ్యా శిషో స్తు లిజ్లోటౌ లృజ్లృడ్లుట్చ భవిష్యతి॥ 8
* భ్వాద్యదాదీ జుహోత్యాదిర్దివాదిః స్వాదిరేవచ।
తుదాదిశ్చరుధాదిశ్చ తనక్ర్యాదిచురాదయః॥ 9
వృద్ధి క్షయ భయ జీవిత మరణం లజ్జా సత్తా స్థితి జాగరణమ్।
శయన క్రీడా రుచి దీప్త్యర్థం ధాతుగణం తమ కర్మకమాహుః॥ 10

విభక్తి ప్రత్యయములు

సు(స్)	ఔ	జస్(అస్)	ప్రథమా
అమ్	ఔట్(ఔ)	శస్ (అస్)	ద్వితీయా
టా (ఆ)	భ్యామ్	భిస్	తృతీయా
ఙే (ఏ)	భ్యామ్	భ్యస్	చతుర్థీ
ఙసి (అస్)	భ్యామ్	భ్యస్	పంచమీ
ఙస్ (అస్)	ఓస్	ఆమ్	షష్ఠీ
ఙి (ఇ)	ఓస్	సుప్ (సు)	సప్తమీ

ఉప సర్గలు (20)

ప్ర, పరా, అప, సమ్, అను, అవ, నిస్ (నిర్) దుస్ (దుర్) వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప.

---

* వికరణముల నింగ్లీషు సంప్రదాయమున 1, 2, 3 ...'కాంజు కేషన్లు'గా చెప్పెదరు. అనగా 'భ్వాది'ని ఒకటవ వికరణము, అదాది రెండవ వికరణము. ఇట్లే మిగిలినవి (మొత్తము 10 వికరణములు).

శ్రీః

అజంత పుంలింగ శబ్దములు

1. అకారాంతః పుంలింగో రామశబ్దః. రాముఁడు (సా.)

ఏకవచనము	* ద్వివచనము	బహువచనము	విభక్తి
రామః	రామౌ	రామాః	ప్రథమా
(రాముడు)	[1](ఇద్దరు రాములు)	(రాములు)	
హే రామ	హే రామౌ	హే రామాః	సంబోధన
(ఓ రామా)	[1](ఓ ఇద్దరు రాములారా)	(ఓ రాములారా)	ప్రథమా
రామమ్	రామౌ	రామాన్	ద్వితీయా
(రాముని)	[1](ఇద్దరు రాములను)	(బహురాములను)	
రామేణ	రామాభ్యామ్	రామైః	తృతీయా
(రామునిచే)	[2](ఇద్దరు రాములచే)	(రాములచే)	
రామాయ	రామాభ్యామ్	రామేభ్యః	చతుర్థీ
(రామునికొఱకు)	[2](ఇద్దరురాములకొఱకు)	[3](రాములకొఱకు)	
రామాత్	రామాభ్యామ్	రామేభ్యః	పంచమీ
(రామునివలన)	[2](ఇద్దరురాములవలన)	[3](రాములవలన)	
రామస్య	రామయోః	రామాణామ్	షష్ఠీ
(రామునియొక్క)	[4](,,రాములయొక్క)	(రాములయొక్క)	
రామే	రామయోః	రామేషు	సప్తమీ
(రామునియందు)	[4](,,రాములయందు)	(రాములయందు)	

* ద్వివచనము సంస్కృత భాషలోని యొక ప్రత్యేకత. రెండు వస్తువులను తెలుపుటకు ఈ వచనము నుపయోగింప వలయును.

1-1, 2-2, 3-3 అని వేసిన సంఖ్యలరూప సామ్యమును గుర్తింపుడు.

ఇట్లే కృష్ణః, గోవిందః, ముకుందః, శివః, ప్రథమః[1], ద్వితీయః[2] మున్నగునవి

2. అకారాంతః పుంలింగో నిర్జర శబ్దః. దేవత. (వి.)

నిర్జరః	నిర్జరౌ, నిర్జరసౌ	నిర్జరాః, నిర్జరసః	ప్ర
హే నిర్జర	హే నిర్జరౌ హే నిర్జరసౌ	హే నిర్జరాః హే నిర్జరసః	సం
నిర్జరమ్, నిర్జరసమ్	నిర్జరౌ, నిర్జరసౌ	నిర్జరాన్, నిర్జరసః	ద్వి
నిర్జరేణ, నిర్జరసా	నిర్జరాభ్యామ్	నిర్జరైః	తృ
నిర్జరాయ, నిర్జరసే	నిర్జరాభ్యామ్	నిర్జరేభ్యః	చ
నిర్జరాత్, నిర్జరసః	నిర్జరాభ్యామ్	నిర్జరేభ్యః	పం

(సా) సాధారణ శబ్దములను సూచించు గుర్తు. (వి) విశేష శబ్దములను సూచించు గుర్తు. వ్యాకరణ శాస్త్రపు సామాన్యనియమములకు లోబడినవి, విరివిగా నుపయోగింపబడునవి సాధారణ శబ్దములు. వ్యాకరణ శాస్త్రపు విశేష నియమముల వల్ల ఏర్పడి అరుదుగా వాడబడునవి విశేషశబ్దములు. ఇంతియకాక సాధారణ శబ్దములను జాగ్రత్తగా పరిశీలించినచో ప్రతివచనమునకు సాధారణముగ ఒకే రూపముండును. (మతి, ధేను, శుచి, మృదు, వంటివి తప్ప) విశేష శబ్దములో రెండు రూపము లున్నచో సాధారణముగా ఒక రూపము సాధారణ శబ్దరూపము వలెనే యుండును. రెండవ రూపమే క్రొత్తగా వచ్చుట చెప్పబడును.

గమనిక. 1. ప్రథమ శబ్దము, ప్రథమావిభక్తి, సంబోధన ప్రథమా విభక్తుల బహువచనములో మాత్రము ప్రథమే, ప్రథమాః, హే ప్రథమే, హే ప్రథమాః అని రెండేసి రూపములు.

2. ద్వితీయ శబ్దము చతుర్థీ, పంచమీ, సప్తమీ విభక్తుల ఏక వచనమున ద్వితీయస్మై, ద్వితీయాయ; ద్వితీయస్మాత్, ద్వితీయాత్, ద్వితీయస్మిన్, ద్వితీయే అని రెండేసి రూపములు.

నిర్జరస్య, నిర్జరసః	నిర్జరయోః, నిర్జరసోః	నిర్జరాణామ్ నిర్జరసామ్	ష
నిర్జరే, నిర్జరసి	నిర్జరయోః, నిర్జరసోః	నిర్జరేషు	స

3. ఇకారాంతః పుంలిఙ్గో 'హరి' శబ్దః. విష్ణువు.

హరిః	హరీ	హరయః
హే హరే	హే హరీ	హే హరయః
హరిమ్	హరీ	హరీన్
హరిణా	హరిభ్యామ్	హరిభిః
హరయే	హరిభ్యామ్	హరిభ్యః
హరేః	హరిభ్యామ్	హరిభ్యః
హరేః	హర్యోః	హరీణామ్
హరౌ	హర్యోః	హరిషు

ఏవం కవిః, రవిః, అగ్నిః, దాశరథిః ఇత్యాదయః.

4. ఉకారాన్తః పుంలిఙ్గః 'శమ్భు' శబ్దః. శివుడు (సా)

శమ్భుః	శమ్భూ	శమ్భవః
హే శమ్భో	హే శమ్భూ	హే శమ్భవః
శమ్భుమ్	శమ్భూ	శమ్భూన్
శమ్భునా	శమ్భుభ్యాం	శమ్భుభిః
శమ్భవే	శమ్భుభ్యాం	శమ్భుభ్యః
శమ్భోః	శమ్భుభ్యాం	శమ్భుభ్యః
శమ్భోః	శమ్భ్వోః	శమ్భూనామ్
శమ్భౌ	శమ్భ్వోః	శమ్భుషు

ఇట్లే – గురుః – విష్ణుః – భానుః – వాయుః – బాహుః – విధుః – మొ॥

5. ఋకారాన్తః పుంలిఙ్గో 'ధాతృ' శబ్దః – బ్రహ్మ (సా)

ధాతా	ధాతారౌ	ధాతారః
హే ధాతః	హే ధాతారౌ	హే ధాతారః

ధాతారమ్	ధాతారౌ	ధాతౄన్
ధాత్రా	ధాతృభ్యాం	ధాతృభిః
ధాత్రే	ధాతృభ్యాం	ధాతృభ్యః
ధాతుః	ధాతృభ్యాం	ధాతృభ్యః
ధాతుః	ధాత్రోః	ధాతౄణామ్
ధాతరి	ధాత్రోః	ధాతృషు

ఇట్లే - నప్తా - శంస్తా - కర్తా - యన్తా - గోప్తా - మొ॥

6. ఋకారాన్తః పుంలిఙ్గః 'పితృ' శబ్దః - తండ్రి (సా)

పితా	పితరౌ	పితరః
హే పితః	హే పితరౌ	హే పితరః
పితరమ్	పితరౌ	పితౄన్

మిగిలిన విభక్తుల రూపములు 'ధాతృ' శబ్దమువలె.

7. ఓకారాన్తః పుంలిఙ్గః 'గో' శబ్దః - ఎద్దు (సా)

గౌః	గావౌ	గావః
హే గౌః	హే గావౌ	హే గావః
గామ్	గావౌ	గాః
గవా	గోభ్యాం	గోభిః
గవే	గోభ్యాం	గోభ్యః
గోః	గోభ్యాం	గోభ్యః
గోః	గవోః	గవామ్
గవి	గవోః	గోషు

ఇట్లే - సుద్యౌః - స్మృతౌః - మొ॥

(2) అజంత స్త్రీలింగ శబ్దములు

8. ఆకారాన్తః స్త్రీలిఙ్గో 'రమా' శబ్దః - లక్ష్మి.

రమా	రమే	రమాః
హే రమే	హే రమే	హే రమాః
రమామ్	రమే	రమాః

రమయా	రమాభ్యాం	రమాభిః
రమాయై	రమాభ్యాం	రమాభ్యః
రమాయాః	రమాభ్యాం	రమాభ్యః
రమాయాః	రమయోః	రమాణామ్
రమాయామ్	రమయోః	రమాసు

ఇట్లే - సీతా - భామా - పద్మా - ప్రజా - దుర్గా - మొ॥

గమనిక : 'అంబా' శబ్ద సంబోధన ప్రథమైకవచనము 'హే అంబ' అగును. 'ద్వితీయా' శబ్దపు, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ విభక్తుల ఏకవచనములలో వరుసగా - ద్వితీయస్యై, ద్వితీయాయై; ద్వితీయస్యాః. ద్వితీయాయాః; ద్వితీయస్యాః, ద్వితీయాయాః; ద్వితీయస్యాం, ద్వితీయాయాః అని రెండేసి రూపములు. ఇందు మొదటి రూపము 'సర్వా' శబ్దమును, రెండవది 'రమా' శబ్దమును పోలును.

9. ఈకారాన్తః స్త్రీలిఙ్గో 'గౌరీ' శబ్దః - పార్వతి.

గౌరీ	గౌర్యౌ	గౌర్యః
హే గౌరి	హే గౌర్యౌ	హే గౌర్యః
గౌరీమ్	గౌర్యౌ	గౌరీః
గౌర్యా	గౌరీభ్యాం	గౌరీభిః
గౌర్యై	గౌరీభ్యాం	గౌరీభ్యః
గౌర్యాః	గౌరీభ్యాం	గౌరీభ్యః
గౌర్యాః	గౌర్యోః	గౌరీణామ్
గౌర్యాం	గౌర్యోః	గౌరీషు

ఇట్లే - వాణీ - నదీ - లక్ష్మీ - కర్త్రీ - మున్నగునవి. కాని 'లక్ష్మీ' ప్రథమైకవచనమున 'లక్ష్మీః' అని విసర్గలుండుట విశేషము.

10. ఉకారాన్తః స్త్రీలిఙ్గో 'ధేను' శబ్దః - ఆవు.

ధేనుః	ధేనూ	ధేనవః
హే ధేనో	హే ధేనూ	హే ధేనవః

ధేనుమ్	ధేనూ	ధేనూః
ధేన్వా	ధేనుభ్యాం	ధేనుభిః
ధేన్వై, ధేనవే	ధేనుభ్యాం	ధేనుభ్యః
ధేన్వాః, ధేనోః	ధేనుభ్యాం	ధేనుభ్యః
ధేన్వాః, ధేనోః	ధేన్వోః	ధేనూనామ్
ధేన్వాం, ధేనౌ	ధేన్వోః	ధేనుషు

ఇట్లే - తనుః - ఇషుః - పటుః - మొ॥

11. ఊకారాన్త స్త్రీలిఙ్గో 'వధూ' శబ్దః - వధువు.

వధూః	వధ్వౌ	వధ్వః
హే వధు	హే వధ్వౌ	హే వధ్వః
వధూమ్	వధ్వౌ	వధూః
వధ్వా	వధూభ్యాం	వధూభిః
వధ్వై	వధూభ్యాం	వధూభ్యః
వధ్వాః	వధూభ్యాం	వధూభ్యః
వధ్వాః	వధ్వోః	వధూనామ్
వధ్వామ్	వధ్వోః	వధూషు

ఇట్లే - తనూః - చమూః - కణ్డూః - రంభోరూః - మొ॥

12. ఈకారాన్త స్త్రీలిఙ్గః 'శ్రీ' శబ్దః - లక్ష్మి (వి)

శ్రీః	శ్రియౌ	శ్రియః
హే శ్రీః	హే శ్రియౌ	హే శ్రియః
శ్రియమ్	శ్రియౌ	శ్రియః
శ్రియా	శ్రీభ్యామ్	శ్రీభిః
శ్రియై, శ్రియే	శ్రీభ్యామ్	శ్రీభ్యః
శ్రియాః, శ్రియః	శ్రీభ్యామ్	శ్రీభ్యః
శ్రియాః, శ్రియః	శ్రియోః	శ్రీణామ్, శ్రియామ్
శ్రియామ్, శ్రియి	శ్రియోః	శ్రీషు

ఇట్లే - హ్రీః - భీః - ధీః - మొ॥

13. ఈకారాన్తః స్త్రీలిఙ్గః 'స్త్రీ' శబ్దః – మహిళ (వి)

స్త్రీ	స్త్రియౌ	స్త్రియః
హే స్త్రి	హే స్త్రియౌ	హే స్త్రియః
స్త్రియమ్, స్త్రీమ్	స్త్రియౌ	స్త్రియః, స్త్రీః
స్త్రియా	స్త్రీభ్యామ్	స్త్రీభిః
స్త్రియై	స్త్రీభ్యామ్	స్త్రీభ్యః
స్త్రియః	స్త్రీభ్యామ్	స్త్రీభ్యః
స్త్రియః	స్త్రియోః	స్త్రీణామ్
స్త్రియామ్	స్త్రియోః	స్త్రీషు

(3) అజన్త నపుంసక శబ్దములు

14. అకారాన్త నపుంసక లిఙ్గః 'జ్ఞాన' శబ్దః – తెలివి (సా)

జ్ఞానమ్	జ్ఞానే	జ్ఞానాని
హే జ్ఞాన	హే జ్ఞానే	హే జ్ఞానాని
జ్ఞానం	జ్ఞానే	జ్ఞానాని
జ్ఞానేన	జ్ఞానాభ్యామ్	జ్ఞానైః
జ్ఞానాయ	జ్ఞానాభ్యామ్	జ్ఞానేభ్యః
జ్ఞానాత్	జ్ఞానాభ్యామ్	జ్ఞానేభ్యః
జ్ఞానస్య	జ్ఞానయోః	జ్ఞానానామ్
జ్ఞానే	జ్ఞానయోః	జ్ఞానేషు

ఇట్లే – ధనం – వనం – ఫలం – లోచనం – గాంభీర్యం – మొ॥

15. ఇకారాన్త నపుంసకలిఙ్గః 'వారి' శబ్దః – నీరు (సా)

వారి	వారిణీ	వారీణి
హే వారే } హే వారి	హే వారిణీ	హే వారీణి
వారి	వారిణీ	వారీణి
వారిణా	వారిభ్యాం	వారిభిః

వారిణే	వారిభ్యాం	వారిభ్యః	
వారిణః	వారిభ్యాం	వారిభ్యః	
వారిణః	వారిణోః	వారిణామ్	
వారిణి	వారిణోః	వారిషు	

16. ఇకారాన్త నపుంసకలిఙ్గః 'శుచి' శబ్దః - పరిశుద్ధము. (సా)
ప్రథమ, ద్వితీయ. తృతీయా విభక్తులు 'వారి' వలె.

శుచినే, శుచయే	శుచిభ్యాం	శుచిభ్యః	చతు
శుచినః, శుచేః	శుచిభ్యాం	శుచిభ్యః	పం
శుచినః, శుచేః	శుచినోః, శుచ్యోః	శుచీనామ్	
శుచిని, శుచౌ	శుచినోః, శుచ్యోః	శుచిషు	

ఇట్లే - శివతాతి - నీలరుచి - మొ॥

17. ఉకారాన్త నపుంసక లిఙ్గో 'మధు' శబ్దః - తేనె. (సా)

మధు	మధునీ	మధూని
హే మధో, హే మధు	హే మధునీ	హే మధూని
మధు	మధునీ	మధూని
మధునా	మధుభ్యాం	మధుభిః
మధునే	మధుభ్యాం	మధుభ్యః
మధునః	మధుభ్యాం	మధుభ్యః
మధునః	మధునోః	మధూనామ్
మధుని	మధునోః	మధుషు

ఇట్లే - అమ్బు - శ్మశ్రు - జత్రు - మొ॥

18. ఋకారాన్త నపుంసకలిఙ్గః 'కర్తృ' శబ్దః (చేయునది) (సా)

కర్తృ	కర్తృణీ	కర్తౄణి
హే కర్తః హే కర్తృ	హే కర్తృణీ	హే కర్తౄణి

కర్తృ	కర్తృణీ	కర్తౄణి
కర్త్రా, కర్తృణా	కర్తృభ్యాం	కర్తృభిః
కర్త్రే, కర్తృణే	కర్తృభ్యాం	కర్తృభ్యః
కర్తుః, కర్తృణః	కర్తృభ్యాం	కర్తృభ్యః
కర్తుః, కర్తృణః	కర్త్రోః, కర్తృణోః	కర్తౄణామ్
కర్తరి, కర్తృణి	కర్త్రోః, కర్తృణోః	కర్తృషు

ఇట్లే - హర్తృ - మొ॥

II. (4) హలన్త పుంలిఙ్గశబ్దః

19. చకారాన్తః పుంలిఙ్గో 'జలము'క్ఛబ్దః - మేఘము

జలముక్	జలముచౌ	జలముచః
హే జలముక్	హే జలముచౌ	హే జలముచః
జలముచమ్	జలముచౌ	జలముచః
జలముచా	జలముగ్భ్యామ్	జలముగ్భిః
జలముచే	జలముగ్భ్యామ్	జలముగ్భ్యః
జలముచః	జలముగ్భ్యామ్	జలముగ్భ్యః
జలముచః	జలముచోః	జలముచామ్
జలముచి	జలముచోః	జలముక్షు

ఇట్లే - వాక్ - సువాక్ - పయోముక్ - త్వక్ - మొ॥

20. జకారాన్తః పుంలిఙ్గః 'భిష'క్ఛబ్దః - వైద్యుడు. (సా)

భిషక్	భిషజౌ	భిషజః
హే భిషక్	హే భిషజౌ	హే భిషజః
భిషజమ్	భిషజౌ	భిషజః
భిషజా	భిషగ్భ్యాం	భిషగ్భిః
భిషజే	భిషగ్భ్యాం	భిషగ్భ్యః
భిషజః	భిషగ్భ్యాం	భిషగ్భ్యః
భిషజః	భిషజోః	భిషజామ్
భిషజి	భిషజోః	భిషక్షు

ఇట్లే - తనుత్యక్ - ఋత్విక్ - మొ॥

21. తకారాన్తః పుంలిఙ్గో 'మరు'చ్ఛబ్దః - వాయువు. (సా)

మరుత్	మరుతౌ	మరుతః
హే మరుత్	హే మరుతౌ	హే మరుతః
మరుతమ్	మరుతౌ	మరుతః
మరుతా	మరుద్భ్యాం	మరుద్భిః
మరుతే	మరుద్భ్యాం	మరుద్భ్యః
మరుతః	మరుద్భ్యాం	మరుద్భ్యః
మరుతః	మరుతోః	మరుతామ్
మరుతి	మరుతోః	మరుత్సు

ఇట్లే - దదత్ - ఇన్ద్రజిత్ - దధత్ - సోమసుత్ - భాష్యకృత్ - హరిత్ - మొ॥

22. తకారాన్తః పుంలిఙ్గో 'పచత్' శబ్దః - వండువాడు. (సా)

పచన్	పచన్తౌ	పచన్తః
పచన్తమ్	పచన్తౌ	పచతః
*	*	*

ఇట్లే - 'భవన్' - మొ॥

23. తకారాన్తః పుంలిఙ్గో 'ధీమత్' శబ్దః - బుద్ధిమంతుడు (సా)

ధీమాన్	ధీమన్తౌ	ధీమన్తః
హే ధీమన్	హే ధీమన్తౌ	హే ధీమన్తః
ధీమన్తమ్	ధీమన్తౌ	ధీమతః
*	*	*

ఇట్లే - గుణవాన్ - భవాన్ - మొ॥

గమనిక:- పై 'పచత్' 'ధీమత్' 'దివిషద్' శబ్దముల తృతీయనుండి, సప్తమి వరకు గల విభక్తులు 'మరుత్తు' వలె ఉండును.

24. దకారాన్తః పుంలిఙ్గో "దివిషద్" శబ్దః దేవత. (సా)

దివిషత్	దివిషదౌ	దివిషదః
హే దివిషత్	హే దివిషదౌ	హే దివిషదః
దివిషదం	దివిషదౌ	దివిషదః (23 చూ)

25. నకారాన్తః పుంలిఙ్గో "రాజన్" శబ్దః. రాజు. (సా)

రాజా	రాజానౌ	రాజానః
హే రాజన్	హే రాజానౌ	హే రాజానః
రాజానం	రాజానౌ	రాజ్ఞః
రాజ్ఞా	రాజభ్యాం	రాజభిః
రాజ్ఞే	రాజభ్యాం	రాజభ్యః
రాజ్ఞః	రాజభ్యాం	రాజభ్యః
రాజ్ఞః	రాజ్ఞోః	రాజ్ఞామ్
రాజ్ఞి, రాజని	రాజ్ఞోః	రాజసు

ఇట్లే - సుత్రామా - వృషా - మహిమా - యజ్వా - మొ॥

26. నకారాన్తః పుంలింగః 'ఆత్మన్' శబ్దః ఆత్మ. (సా)

ఆత్మా	ఆత్మానౌ	ఆత్మానః
హే ఆత్మన్	హే ఆత్మానౌ	హే ఆత్మానః
ఆత్మానమ్	ఆత్మానౌ	ఆత్మనః
ఆత్మనా	ఆత్మభ్యాం	ఆత్మభిః
ఆత్మనే	ఆత్మభ్యాం	ఆత్మభ్యః
ఆత్మనః	ఆత్మభ్యాం	ఆత్మభ్యః
ఆత్మనః	ఆత్మనోః	ఆత్మనామ్
ఆత్మని	ఆత్మనోః	ఆత్మసు

ఇట్లే - బ్రహ్మ - పాప్మా - యజ్వా - మొ॥

27. నకారాన్తః పుల్లింగో "గుణిన్" శబ్దః. గుణవంతుడు. (సా)

గుణీ	గుణినౌ	గుణినః
హేగుణిన్	హేగుణినౌ	హేగుణినః

గుణినమ్	గుణినౌ	గుణినః
గుణినా	గుణిభ్యామ్	గుణిభిః
గుణినే	గుణిభ్యామ్	గుణిభ్యః
గుణినః	గుణిభ్యామ్	గుణిభ్యః
గుణినః	గుణినోః	గుణినామ్
గుణిని	గుణినోః	గుణిషు

ఇట్లే - సారథీ - శశీ - కేసరీ - జయీ - మొ॥

28. సకారాన్తః పుంలిఙ్గో "వేధ" శ్శబ్దః - బ్రహ్మ. (సా)

వేధాః	వేధసౌ	వేధసః
హే వేధః	హే వేధసౌ	హే వేధసః
వేధసం	వేధసౌ	వేధసః
వేధసా	వేధోభ్యామ్	వేధోభిః
వేధసే	వేధోభ్యాం	వేధోభ్యః
వేధసః	వేధోభ్యాం	వేధోభ్యః
వేధసః	వేధసోః	వేధసామ్
వేధసి	వేధసోః	వేధస్సు.

ఇట్లే - చన్ద్రమస్ - ప్రచేతస్ - పురోధస్ - మొ॥

29. సకారాన్తః పుంలిఙ్గః శ్రేయశ్శబ్దః. శ్రేష్ఠుఁడు (సా)

శ్రేయాన్	శ్రేయాంసౌ	శ్రేయాంసః
హే శ్రేయః	హే శ్రేయాంసౌ	హే శ్రేయాంసః
శ్రేయాంసమ్	శ్రేయాంసౌ	శ్రేయసః

మిగిలినది వేధశ్శబ్దము వలె.

ఇట్లే - ప్రేయాన్ - గరీయాన్ - మొ॥

30. సకారాన్తః పుంలిఙ్గో "విద్వ"చ్ఛబ్దః - విద్వాంసుడు. (సా)

విద్వాన్	విద్వాంసౌ	విద్వాంసః
హే విద్వన్	హే విద్వాంసౌ	హే విద్వాంసః

విద్వాంసమ్	విద్వాంసౌ	విదుషః
విదుషా	విద్వద్భ్యాం	విద్వద్భిః
విదుషే	విద్వద్భ్యాం	విద్వద్భ్యః
విదుషః	విద్వద్భ్యాం	విద్వద్భ్యః
విదుషః	విదుషోః	విదుషామ్
విదుషి	విదుషోః	విద్వత్సు

ఇట్లే - సేదివాన్ - ఉపేయివాన్ - తస్థివాన్ - మొ॥

(5) హలంత స్త్రీలింగ శబ్దములు

31. ధకారాన్తః స్త్రీలింగః క్షుచ్ఛబ్దః. ఆకలి (వి)

క్షుత్	క్షుధౌ	క్షుధః
క్షుధమ్	క్షుధౌ	క్షుధః
క్షుధా	క్షుద్భ్యామ్	క్షుద్భిః
క్షుధే	క్షుద్భ్యామ్	క్షుద్భ్యః
క్షుధః	క్షుద్భ్యామ్	క్షుద్భ్యః
క్షుధః	క్షుధోః	క్షుధామ్
క్షుధి	క్షుధోః	క్షుత్సు.

ఇట్లే - యుత్ - మర్మవిత్ - మొ॥

32. పకారాన్తః స్త్రీలింగః 'అప్' శబ్దః.

అపః, అపః, అద్భిః, అద్భ్యః, అద్భ్యః, అపామ్, అప్సు.

(ఇది నిత్యబహువచనాంతము. దీనికి ఏక, ద్వివచనరూపము లుండవు.)

33. రేఫాన్తః స్త్రీలిఙ్గో గిర్శబ్దః. వాక్కు (సా)

గీః	గిరౌ	గిరః
గిరమ్	గిరౌ	గిరః
గిరా	గీర్భ్యామ్	గీర్భిః

గిరే	గీర్భ్యామ్	గీర్భ్యః
గిరః	గీర్భ్యామ్	గీర్భ్యః
గిరః	గిరోః	గిరామ్
గిరి	గిరోః	గీర్షు

ఇల్లే - పూః - ధూః - మొ॥

34. వకారాన్తః స్త్రీలిఙ్గో 'దివ్' శబ్దః. స్వర్గము (వి) (సా)

ద్యౌః	దివౌ	దివః
దివమ్	దివౌ	దివః
దివా	ద్యుభ్యామ్	ద్యుభిః
దివే	ద్యుభ్యామ్	ద్యుభ్యః
దివః	ద్యుభ్యామ్	ద్యుభ్యః
దివః	దివోః	దివామ్
దివి	దివోః	ద్యుషు.

35. శకారాన్తః స్త్రీలిఙ్గో 'దిక్' శబ్దః. దిక్కు. (సా)

దిక్	దిశౌ	దిశః
దిశం	దిశౌ	దిశః
దిశా	దిగ్భ్యాం	దిగ్భిః
దిశే	దిగ్భ్యాం	దిగ్భ్యః
దిశః	దిగ్భ్యాం	దిగ్భ్యః
దిశః	దిశోః	దిశామ్
దిశి	దిశోః	దిక్షు.

(6) హలంత నపుంసకలింగ శబ్దములు

37. తకారాన్త నపుంసకలింగః 'జగత్' శబ్దః. లోకము (సా)

జగత్	జగతీ	జగన్తి
జగత్	జగతీ	జగన్తి

* * *

38. తకారాన్త నపుంసకలింగః పచచ్ఛబ్దః (సా)

పచత్	పచతీ	పచన్తి
పచత్	పచతీ	పచన్తి

* * *

37, 38. శబ్దములు తృతీయనుండి మరుచ్ఛబ్దమువలె.

39. తకారాన్త నపుంసకలింగః 'మహత్' శబ్దః. గొప్పది (సా)

మహత్	మహతీ	మహాన్తి
మహత్	మహతీ	మహాన్తి

* * *

40. దకారాన్త నపుంసకలిఙ్గో హృచ్ఛబ్దః. మనస్సు (సా)

హృత్	హృదీ	హృన్ది
హృత్	హృదీ	హృన్ది

* * *

39, 40. తృతీయనుండి దివిపచ్ఛబ్దము వలె.

41. నకారాన్త నపుంసకలిఙ్గో నామన్ శబ్దః. పేరు (సా)

నామ	నామ్నీ, నామనీ	నామాని
హే నామన్ / హే నామ	హే నామ్నీ / హే నామనీ	హే నామాని
నామ	నామ్నీ, నామనీ	నామాని

* * *

తృతీయనుండి రాజన్ శబ్దము వలె. 11 పేజి

ఇల్లే - దామ - సురాజ - మొ॥

42. నకారాన్త నపుంసకలిఙ్గః కర్మన్ శబ్దః. పని (సా)

కర్మ	కర్మణీ	కర్మాణి
హే కర్మన్ / హే కర్మ	హే కర్మణీ	హే కర్మాణి
కర్మ	కర్మణీ	కర్మాణి

తృతీయనుండి ఆత్మన్ శబ్దము వలె.

ఇట్లే - వర్మ - మర్మ - మొ॥

43. నకారాన్త నపుంసలిఙ్గః "అహన్" శబ్దః (దినము) (సా)

అహః	అహ్నీ, అహనీ	అహాని
అహః	అహ్నీ, అహనీ	అహాని
అహ్నా	అహోభ్యాం	అహోభిః
అహ్నే	అహోభ్యాః	అహోభ్యః
అహ్నః	అహోభ్యాం	అహోభ్యః
అహ్నః	అహ్నోః	అహ్నామ్
అహ్ని, అహని	అహ్నోః	అహస్సు

44. సకారాన్త నపుంసకలిఙ్గః "మన" శ్శబ్దః—మనస్సు. (సా)

మనః	మనసీ	మనాంసి
హే మనః	హే మనసీ	హే మనాంసి
మనః	మనసీ	మనాంసి
మనసా	మనోభ్యామ్	మనోభిః
మనసే	మనోభ్యామ్	మనోభ్యః
మనసః	మనోభ్యామ్	మనోభ్యః
మనసః	మనసోః	మనసామ్
మనసి	మనసోః	మనస్సు

ఇట్లే - వచస్ - పయస్ - వయస్ - మొదలగునవి.

III. సర్వనామ శబ్దములు

45. అకారాన్తః పుంలిఙ్గః "సర్వ" శబ్దః. ప్రతివ్యక్తి.

సర్వః	సర్వౌ	సర్వే
హే సర్వ	హే సర్వౌ	హే సర్వే
సర్వం	సర్వౌ	సర్వాన్
సర్వేణ	సర్వాభ్యాం	సర్వైః

సర్వస్మై	సర్వాభ్యాం	సర్వేభ్యః
సర్వస్మాత్	సర్వాభ్యాం	సర్వేభ్యః
సర్వస్య	సర్వయోః	సర్వేషాం
సర్వస్మిన్	సర్వయోః	సర్వేషు

46. ఆకారాన్తః స్త్రీలిఙ్గః "సర్వా" శబ్దః ప్రతిస్త్రీ.

సర్వా	సర్వే	సర్వాః
హేసర్వే	హేసర్వే	హేసర్వాః
సర్వామ్	సర్వే	సర్వాః
సర్వయా	సర్వాభ్యామ్	సర్వాభిః
సర్వస్యై	సర్వాభ్యామ్	సర్వాభ్యః
సర్వస్యాః	సర్వాభ్యామ్	సర్వాభ్యః
సర్వస్యాః	సర్వయోః	సర్వాసామ్
సర్వస్యామ్	సర్వయోః	సర్వాసు

47. అకారాన్త నపుంసకలిఙ్గః "సర్వ" శబ్దః ప్రతిది.

సర్వమ్	సర్వే	సర్వాణి
హే సర్వ	హే సర్వే	హే సర్వాణి
సర్వమ్	సర్వే	సర్వాణి

మిగిలిన రూపములు పుంలిఙ్గ 'సర్వ' శబ్దమువలె.

48. దకారాన్తః పుంలిఙ్గః 'తత్' శబ్దః—వాడు.

సః	తౌ	తే
తమ్	తౌ	తాన్
తేన	తాభ్యాం	తైః
తస్మై	తాభ్యాం	తేభ్యః
తస్మాత్	తాభ్యాం	తేభ్యః
తస్య	తయోః	తేషామ్
తస్మిన్	తయోః	తేషు

49. దకారాన్తః స్త్రీలిఙ్గ 'త'చ్ఛబ్దః—ఆమె.

సా	తే	తాః
తామ్	తే	తాః
తయా	తాభ్యామ్	తాభిః
తస్యై	తాభ్యామ్	తాభ్యః
తస్యాః	తాభ్యామ్	తాభ్యః
తస్యాః	తయోః	తాసామ్
తస్యామ్	తయోః	తాసు

50. తకారాన్త నపుంసకలిఙ్గః "తత్" శబ్దః—అది.

తత్	తే	తాని
తత్	తే	తాని—

మిగిలినవి పుంలింగ 'తత్' శబ్ద రూపములవలె.

51. దకారాన్తః పుంలిఙ్గో 'య'చ్ఛబ్దః—ఎవడు.

యః	యౌ	యే
యం	యౌ	యాన్
యేన	యాభ్యాం	యైః
యస్మై	యాభ్యాం	యేభ్యః
యస్మాత్	యాభ్యాం	యేభ్యః
యస్య	యయోః	యేషాం
యస్మిన్	యయోః	యేషు

52. దకారాన్తః స్త్రీలింగో 'యద్' శబ్దః—ఎవతె

యా	యే	యాః
యాం	యే	యాః
యయా	యాభ్యాం	యాభిః
యస్యై	యాభ్యాం	యాభ్యః
యస్యాః	యాభ్యాం	యాభ్యః

యస్యాః	యయోః	యాసామ్
యస్యామ్	యయోః	యాసు

53. దకారాన్త నపుంసకలిఙ్గో 'య'చ్ఛబ్దః. ఏది.

యత్	యే	యాని
యత్	యే	యాని

మిగిలినవి పుంలింగ యచ్ఛబ్దమువలె.

54. దకారాన్తః పుంలిఙ్గః 'అస్మత్' శబ్దః – నేను.

అహమ్	ఆవామ్	వయమ్
మామ్, మా	ఆవామ్, నౌ	అస్మాన్, నః
మయా	ఆవాభ్యామ్	అస్మాభిః
మహ్యమ్, మే	ఆవాభ్యామ్, నౌ	అస్మభ్యమ్, నః
మత్	ఆవాభ్యామ్	అస్మత్
మమ, మే	ఆవయోః, నౌ	అస్మాకమ్, నః
మయి	ఆవయోః	అస్మాసు

55. దకారాన్తః పుంలిఙ్గః 'యుష్మత్' శబ్దః – నీవు.

త్వమ్	యువామ్	యూయమ్
త్వామ్, త్వా	యువామ్, వామ్	యుష్మాన్, వః
త్వయా	యువాభ్యామ్	యుష్మాభిః
తుభ్యమ్, తే	యువాభ్యామ్, వామ్	యుష్మభ్యమ్, వః
త్వత్	యువాభ్యామ్	యుష్మత్
తవ, తే	యువయోః, వామ్	యుష్మాకమ్, వః
త్వయి	యువయోః	యుష్మాసు

యుష్మద్, అస్మద్ శబ్దములకు లింగభేదము లేదు.

56. దకారాన్తః పుంలిఙ్గః 'ఏతత్' శబ్దః వీడు.

ఏషః	ఏతౌ	ఏతే
ఏతం, ఏనం	ఏతౌ, ఏనౌ	ఏతాన్, ఏనాన్

ఏతేన, ఏనేన	ఏతాభ్యాం	ఏతైః
ఏతస్మై	ఏతాభ్యాం	ఏతేభ్యః
ఏతస్మాత్	ఏతాభ్యాం	ఏతేభ్యః
ఏతస్య	ఏతయోః, ఏనయోః	ఏతేషామ్
ఏతస్మిన్	ఏతయోః, ఏనయోః	ఏతేషు

57. దకారాన్త స్త్రీలిఙ్గః 'ఏత'చ్ఛబ్దః – ఈమె.

ఏషా	ఏతే	ఏతాః
ఏతాం, ఏనాం	ఏతే, ఏనే	ఏతాః, ఏనాః
ఏతయా, ఏనయా	ఏతాభ్యాం	ఏతాభిః
ఏతస్యై	ఏతాభ్యాం	ఏతాభ్యః
ఏతస్యాః	ఏతాభ్యాం	ఏతాభ్యః
ఏతస్యాః	ఏతయోః, ఏనయోః	ఏతాసాం
ఏతస్యాం	ఏతయోః, ఏనయోః	ఏతాసు

58. దకారాన్త నపుంసక లిఙ్గః 'ఏతద్' శబ్దః – ఇది.

ఏతత్	ఏతే	ఏతాని
ఏతత్, ఏనత్	ఏతే, ఏనే	ఏతాని, ఏనాని

మిగిలినవి పుంలిఙ్గము వలె.

59. మకారాన్తః పుంలిఙ్గః 'కిమ్' శబ్దః – ఎవడు.

కః	కౌ	కే
కమ్	కౌ	కాన్
కేన	కాభ్యామ్	కైః

మిగిలినవి పుంలిఙ్గ తచ్ఛబ్దము వలె (48)

60. మకారాన్త స్త్రీలింగః 'కిమ్' శబ్దః – ఎవతె.

కా	కే	కాః
కాం	కే	కాః

మిగిలినవి స్త్రీలిఙ్గ తచ్ఛబ్దము వలె (49)

61. మకారాన్త నపుంసక లిఙ్గః 'కిమ్' శబ్దః - ఏది.

కిమ్	కే	కాని
కిమ్	కే	కాని

మిగిలినది 'తత్' శబ్దము వలె (48)

62. మకారాన్తః పుంలిఙ్గః 'ఇదమ్' శబ్దః - ఇతడు.

అయం	ఇమౌ	ఇమే
ఇమం. ఏనం	ఇమౌ, ఏనౌ	ఇమాన్, ఏనాన్
అనేన, ఏనేన	ఆభ్యామ్	ఏభిః
అస్మై	ఆభ్యామ్	ఏభ్యః
అస్మాత్	ఆభ్యామ్	ఏభ్యః
అస్య	అనయోః, ఏనయోః	ఏషామ్
అస్మిన్	అనయోః, ఏనయోః	ఏషు

63. మకారాన్తః స్త్రీలిఙ్గః 'ఇదం' శబ్దః - ఈమె.

ఇయం	ఇమే	ఇమాః
ఇమాం, ఏనాం	ఇమే, ఏనే	ఇమాః, ఏనాః
అనయా, ఏనయా	ఆభ్యాం	ఆభిః
అస్యై	ఆభ్యాం	ఆభ్యః
అస్యాః	ఆభ్యాం	ఆభ్యః
అస్యాః	అనయోః, ఏనయోః	ఆసాం
అస్యాం	అనయోః, ఏనయోః	ఆసు

64. మకారాన్త నపుంసక లిఙ్గః 'ఇదమ్' శబ్దః - ఇది.

ఇదమ్	ఇమే	ఇమాని
ఇదమ్, ఏనత్	ఇమే, ఏనే	ఇమాని ఏనాని

మిగిలిన రూపములు 62 వలె.

65. సకారాన్తః పుంలిఙ్గః 'అదస్' శబ్దః - వీడు.

అసౌ	అమూ	అమీ
అముమ్	అమూ	అమూన్
అమునా	అమూభ్యాం	అమీభిః
అముష్మై	అమూభ్యాం	అమీభ్యః
అముష్మాత్	అమూభ్యాం	అమీభ్యః
అముష్య	అముయోః	అమీషామ్
అముష్మిన్	అముయోః	అమీషు

66. సకారాన్త స్త్రీలిఙ్గః 'అద'శ్శబ్దం - ఈమె.

అసౌ	అమూ	అమూః
అమూమ్	అమూ	అమూః
అముయా	అమూభ్యామ్	అమూభిః
అముష్యై	అమూభ్యామ్	అమూభ్యః
అముష్యాః	అమూభ్యామ్	అమూభ్యః
అముష్యాః	అముయోః	అమూషామ్
అముష్యాం	అముయోః	అమూషు

67. సకారాన్త నపుంసక లింగః 'అద'శ్శబ్దః - ఇది.

అదః	అమూ	అమూని
అదః	అమూ	అమూని

మిగిలిన రూపములు 65 వలె.

III. సంధి స్వరూపములు

1. అ ఇ ఉ ణ్, 2. ఋ ఌ క్, 3. ఏ ఓ ఙ్, 4. ఐ ఔ చ్, 5. హయవరట్, 6. లణ్, 7. ఞమఙణనమ్, 8. ఝభఞ్, 9. ఘఢధష్, 10. జబగడదశ్, 11. ఖఫఛఠథచటతవ్, 12. కపయ్, 13. శషసర్, 14. హల్.

పై పదునాలుగును "మాహేశ్వర సూత్రము"లను పేర ప్రసిద్ధములు. వీనినుండి 'అణ్' 'అక్' అను "ప్రత్యాహారములు" సిద్ధించును.

భిన్న పదోచ్చారణమున మొదటిపదపు చివరి వర్ణమునకు, రెండవ పదపు మొదటి వర్ణమునకును అర్ధమాత్రా కాలమే వ్యవధానముగా గలుగు సాన్నిధ్యమునకు 'సంధి'యనియు, 'సంహిత'యనియు పేరు. సం + ధా— ధాతువునకు 'కి' ప్రత్యయాంత రూపము 'సంధి'యనియు, 'క్త' ప్రత్యయాంత రూపము 'సంహిత'యనియు నగును.

ఈ సంధులు ప్రధానముగా నాలుగు విధములు, అవి—

1. "అచ్ సంధి" 2. "హల్ సంధి" 3. "విసర్గ సంధి" 4. "స్వాది సంధి".

1. అచ్ సంధి :—అచ్ వర్ణమునకు మరల అచ్ వర్ణమే పరమైనపుడీ సంధి గలుగును. దీనికే 'స్వరసన్ధి'యనియు పేరు. అచ్చులకు 'స్వరము'లనియు పేరు గలదు.

2. హల్ సంధి :—హల్ వర్ణమునకు, తిరిగి హల్ వర్ణము పరమైనపుడీ సంధి గలుగును. ఒకచో హల్ వర్ణమునకు అచ్ వర్ణము పరమైనను, అచ్ వర్ణమునకు హల్ వర్ణము పరమైనను 'హల్ సంధి' గలుగును.

3. విసర్గ సంధి :—ఒక పదము చివరి విసర్గకు హల్ వర్ణముగాని, అచ్ వర్ణముగాని పరమైనచో నీ సంధి గలుగును.

4. స్వాది సంధి :—'సుప్' ప్రత్యయమునకు హల్లు పరమగునపుడీ సంధి కలుగును.

అచ్ సంధి ఎనిమిది విధములుగ నగును. 1. సవర్ణదీర్ఘ 2. గుణ 3. వృద్ధి 4. యణాదేశ 5. అయవాయావాదేశ 6. పూర్వరూప 7. పరరూప 8. ప్రకృతిభావ మనియెడివిగా నగును.

1. సవర్ణదీర్ఘసంధి :—అ, ఇ, ఉ, ఋ, ౡ అను వర్ణములకు సవర్ణమగు నచ్చు పరమగునపుడు దీర్ఘవర్ణము (అచ్చులు) లాదేశములగును.

ఉదా :—1. దైత్య + అరిః = దైత్యారిః, 2. విష్ణు + ఉదయః = విష్ణూదయః.

2. గుణసంధి :—అ, ఆ అను వర్ణములకంటె నచ్చు (ఇ-ఉ-ఋ-ౡ) పరమగునపుడు (అర్-ఏ-ఓ) గుణవర్ణము లాదేశములగును.

ఉదా.—1. ఉప + ఇన్ద్రః = ఉపేన్ద్రః, 2. రమా + ఈశః = రమేశః, 3. గఙ్గా + ఉదకమ్ = గఙ్గోదకమ్.

3. వృద్ధిసంధి —అ, ఆ అను వర్ణములకంటె ఏ, ఓ, ఐ, ఔ లు పరమగునపుడు ఐ, ఔ, ఆర్ అను వర్ణము లాదేశమగును.

ఉదా.—1. కృష్ణ + ఏకత్వమ్ = కృష్ణైకత్వమ్, 2. గఙ్గా + ఓఘః గఙ్గౌఘః.

4. యణాదేశసంధి :—సంధి వివక్షితమైనపుడు అచ్చులకు నవ్యవహితముగ పూర్వమునసుండు ఇక్కుల (ఇ-ఉ-ఋ-ౡ) స్థానమున యణ్ణులు (య-వ-ర-ల) ఆదేశములగును.

ఉదా —సుధీ + ఉపాస్యః = సుధ్యుపాస్యః, 2. గమిష్యామి + అపహాస్యతామ్ = గమిష్యామ్యపహాస్యతామ్.

5. అయవాద్యాదేశసంధి :—ఏ, ఓ, ఐ, ఔ లకు అచ్చు పరమగుచో క్రమముగ అయ్, అవ్, ఆయ్, ఆవ్ లు వచ్చును.

ఉదా :—1. హరే + ఏ = హరయ్ + ఏ = హరయే, 2. విష్ణో + ఏ = విష్ణవ్ + ఏ = విష్ణవే, 3. నై + అకః = నాయ్ + అకః = నాయకః, 4. పౌ + అకః = పావ్ + అకః = పావకః.

6. పూర్వరూపసంధి —పదాన్తమునందున్న ఏ, ఓ అను వర్ణములకు 'అ' యను వర్ణము పరమగునపుడు పూర్వరూపమాదేశమగును.

ఉదా.—1. హరే + అవ = హరేఽవ, 2. విష్ణో + అవ = విష్ణోఽవ.

7. పరరూపసంధి :—'అ'యను వర్ణము చివరగల యుపసర్గకంటె ఏకారముగాని, ఓకారముగాని మొదటగల ధాతువు పరమైనపుడు పరరూప మేకాదేశమగును.

ఉదా.—ప్ర + ఏజతే = ప్రేజతే.

మఱియును అవర్ణముకంటె 'ఓమ్ - ఆ' యను వర్ణములు పరమగు నపుడును పరరూపము వచ్చును. 'ఓమాఙోశ్చ' (6-1-95)

ఉదా —1. శివాయ + ఓమ్ నమః = శివాయోం నమః, 2. శివ + ఏహి = శివేహి.

8. ప్రకృతిభావసంధి :—ప్లుత ప్రగృహ్యసంజ్ఞక వర్ణముల కచ్చు పరమగునపుడు ప్రకృతి భావము (ఉన్నదున్నట్లుండుట) గలుగును.

* త్రిమాత్రాకాలమున (ఊ 3 అను వర్ణము నుచ్చరించుటకు పట్టు నంత సమయమున) నుచ్చరింపబడు నచ్చునకు ప్లుతమని పేరు.

* ఈ - ఊ - ఏ అను వర్ణము లంతమందుగల ద్వివచనములకు ప్రగృహ్యము లని పేరు.

ఉదా —1. ఏహికృష్ణ3 + అత్ర గౌశ్చరతి = ఏహికృష్ణ3 అత్ర గౌశ్చరతి. ఇట సవర్ణదీర్ఘమున కపవాదము.

2. హరీ + ఏతౌ = హరీ ఏతౌ. ఇట యణాదేశమున కపవాదము.

,, పదాన్తములగు 'అ, ఇ, ఉ, ఋ, ౠ' వర్ణములకు హ్రస్వమగు 'ఋ' పరమగునపుడు వికల్పముగ ప్రకృతి భావము గలుగును.

ఉదా —1. బ్రహ్మ + ఋషిః = బ్రహ్మ ఋషిః - బ్రహ్మర్షిః,

2. సప్త + ఋషీణామ్ = సప్తఋషీణామ్ - సప్తర్షీణామ్.

(2) హల్సంధి

ఇయ్యది బహువిధములుగా నుండును. అందు సామాన్యముగ ప్రసిద్ధమైన సంధులు పదునొకండు.

1. శ్చుత్వసంధి, 2. ష్టుత్వసంధి, 3. ఙముడాగమసంధి, 4. అనునాసికసంధి, 5. అనుస్వారసంధి, 6. జశ్త్వసంధి, 7. ఛత్వసంధి, 8. చర్త్వసంధి, 9. లకారాదేశసంధి, 10. పదాన్తసకారరేఫాదేశసంధి, 11. తుగాగమసంధి.

1. శ్చుత్వసంధి :—'స'కారమునకు, తవర్గము (త, థ, ద, ధ, న)

నకు 'శ'కారముతోగాని, చవర్గముతోగాని (చ, ఛ, జ, ఝ, ఞ) సంయోగము గలిగిన-క్రమముగ శవర్ణము, చవర్గము (చ, ఛ, జ, ఝ, ఞ) నాదేశముగా వచ్చును.

ఉదా:—1. హరిస్ + శేతే = హరిశ్శేతే

2. రామస్ + చినోతి = రామశ్చినోతి.

2. ష్టుత్వసంధి:—'స'కారమునకు, తవర్గము (త, థ, ద, ధ, న) నకు 'ష'కారముతోగాని, టవర్గముతోగాని (ట, ఠ, డ, ఢ, ణ) సంయోగము గలిగిన క్రమముగ 'ష'కారము-టవర్గము (ట, ఠ, డ, ఢ, ణ) ఆదేశముగా వచ్చును.

ఉదా:—1. రామస్ + షష్ఠః = రామష్షష్ఠః

2. చక్రిన్ + ఢౌకసే = చక్రిణ్ఢౌకసే.

3. ఙముడాగమసంధి:—హ్రస్వముకంటె పరమగు ఙమ్ (ఙ, ణ, న) వర్ణము చివరగల పదముకంటె పరమైన యచ్చునకు ఙముడాగమము నిత్యముగ వచ్చును.

ఉదా:—ప్రత్యఙ్ + ఆత్మా = ప్రత్యఙ్ఙాత్మా

2. వినేష్యన్ + ఇవ = వినేష్యన్నివ.

4. అనునాసికసంధి —పదాన్తమునందలి 'యర్' (య, వ, ర, ల, ఞ, మ, ఙ, ణ, న, ఝ, భ, ఘ, ఢ, ధ, జ, బ, గ, డ, ద, ఖ, ఫ, ఛ, ఠ, థ, చ, ట, త, క, ప. శ, ష, స) వర్ణములకు అనునాసిక వర్ణములు (ఞ, మ, ఙ, ణ, న) పరమగునపుడు అనునాసికము వికల్పముగ నగును.

ఉదా:—1. ఏతద్ + మురారిః = ఏతన్మురారిః

2. ఆసీత్ + మహీక్షితామ్ = ఆసీన్మహీక్షితామ్.

5. అనుస్వారసంధి:—'మ'కారము చివరగల పదమునకు హల్లు పరమగునపు డనుస్వార మాదేశమగును.

ఉదా:—1. హరిమ్ + వన్దే = హరిం వన్దే.

పదాన్తములుగాని, నకార మకారములకు ఝల్ (ఝ, భ, ఘ, ఢ,

ధ, జ, బ, గ, డ, ద, ఖ, ఫ, ఛ, ఠ, థ, చ, ట, త, క, ప, శ, ష, స, హ) వర్ణములు పరమగునపు డనుస్వారమాదేశమగును.

ఉదా:—1. యశాన్ స్ + ఇ = యశాంసి

2. ఆక్రమ్ + స్యతే = ఆక్రంస్యతే.

6. జశ్త్వసంధి.—పదాన్తమందలి ఝల్ (ఝ, భ, ఘ, ఢ, ధ, జ, బ, గ, డ, ద, ఖ, ఫ, ఛ, ఠ, థ, చ, ట, త, క, ప, శ, ష, స) వర్ణములకు జశ్ (జ, బ, గ, డ, ద) వర్ణములాదేశములగును.

ఉదా:—1. వాక్ + ఈశః = వాగీశః

2. దిక్ + అన్తరమ్ = దిగన్తరమ్.

7. ఛత్వసన్ధిః:—'ఝయ్' పరమగు 'శ'కారమునకు 'అమ్' పరమగు నపుడు ఛకారము వికల్పముగ నగును.

1. తద్ + శివః = తచ్ఛివః 2. తచ్ + శ్లోకః = తచ్ఛ్లోకః.

8. చర్త్వసన్ధిః:—'ఝల్లు'ల స్థానమున 'ఖర్' పరము కాగా 'చర్'లు వచ్చును.

1. తచ్ + శివః = తచ్ఛివః 2. తచ్ + శ్లోకః = తచ్ఛ్లోకః 3. వాక్ + పతిః = వాక్పతిః 4. తత్ + సరః = తత్సరః.

9. లకారాదేశసంధి:—'త'వర్గకు లకారము పరమైనచో పర సవర్ణము వచ్చును.

ఉదా—1. తద్ + లయః = తల్లయః

2. విద్వాన్ + లిఖతి = విద్వాల్లిఖతి.

సన్ + శంభుః = సన్ + త్ + శమ్భుః (తుక్ వచ్చుచో)

సన్ + చ్ + ఛమ్భుః (ఛత్వము)

సఞ్ + చ్ + ఛమ్భుః (శ్చుత్వము)

సఞ్ + చ్ + ఛమ్భుః

అజంతమునకు ఛకారము పరమగుచో నిత్యముగ తుగాగమము (త్) వచ్చును. ఆఙ్, మాఙ్ కాని పదాంత దీర్ఘమునకు ఛకారము పరమగుచో వికల్పముగ (త్) వచ్చును.

1. రామ + ఛత్రమ్ = రామచ్ఛత్రమ్.

2. లక్ష్మీ + ఛాయా = లక్ష్మీచ్ఛాయా, లక్ష్మీఛాయా.

నకారాంత పదమునకు శకారము పరమైనను వికల్పముగ తుగాగమము వచ్చును. పక్షాంతరమున చత్వము. ఛ్చత్వము, అనుస్వారము పరసవర్ణత వచ్చును.

ఉదా:—సన్ + శివః = 1. సఞ్ఛివః 2. సఞ్చ్ఛివః
3. సఞ్చ్ శివః 4. సఞ్ శివః.

విసర్గసంధి

3. విసర్గసంధి:—విసర్గమునకు 'శర్' (శ, ష, స) వర్ణములు పరమగునపుడు విసర్గము వికల్పముగా వచ్చును.

ఉదా:—1. హరిః + శేతే = హరిశ్శేతే - హరిః శేతే.

విసర్గమునకు 'క' 'ఖ' అను వర్ణములు పరమగునపుడు 'జిహ్వామూలీయము,' 'ప' 'ఫ' అను వర్ణములు పరమగునపుడు 'ఉపధ్మానీయ' మాదేశమగును.

1. ఉదా —కః + కరోతి = కᳵకరోతి.

2. నౄన్ + పాహి = నౄᳵపాహి. నలాంᳵపాహి.

స్వాదిసంధి

స్వాదిసంధి:—నఞ్ సమాసముగానిచోట, కకార రహితములగు ఏతత్-తత్ శబ్దముల (ప్రథమా విభక్త్యేకవచనమగు 'సుప్' ప్రత్యయము) హల్లు పరమగునపుడు లోపించును.

ఉదా:—1. ఏషః + విష్ణుః = ఏష విష్ణుః
2. సః + శమ్భుః = స శమ్భుః
3. సః + కీచకైః = స కీచకైః

ఇంతవరకు అతిముఖ్యములగు కొన్ని సంధు లివ్వబడినవి. ప్రస్తుతము ఇంకను గమనింపదగిన మఱికొన్ని సంధు లిచట సూచింపబడుచున్నవి.

I. అచ్ సంధిః—1. 'శకన్ధ్వాదిగణ' పఠితములగు పదములందలి 'టి' సంజ్ఞకల వర్ణమునకు పరరూపము వచ్చును.

(1) శక + అన్ధుః = శకన్ధుః (2) మనస్ + ఈషా = మనీషా.

2. అవర్ణముకంటె 'ఓ' కారముగాని, 'ఆఙ్' గాని, అనవధారణార్థకమగు 'ఏవ' కారముగాని, పరముకాగా 'పరరూప'ము వచ్చును.

(1) శివాయ + ఓంనమః = శివాయోంనమః. (2) శివ + ఆ + ఇహి = శివేహి. (3) క్వ + ఏవభోక్ష్యసే = క్వేవభోక్ష్యసే.

3. 'అవఙాదేశసంధి'.—పదాన్తమునందలి 'గో' శబ్దమునకు 'అత్' పరము కాగా 'అవఙాదేశము' నిత్యముగానగును. 'ఇన్ద్ర' పరముకాగా వికల్పముగానగును.

(1) గో + అగ్రమ్ = గోఅగ్రమ్, గోఽగ్రమ్. (2) గో + ఈశః = గవేశః, గవీశః (3) గో + ఇన్ద్రః = గవేంద్రః.

4. 'స్వాదిసంధి':—1. హ్రస్వమగు అకారముకంటె పరమగు పదాన్త సకారమునకు హ్రస్వాకారము 'హశ్' వర్ణము పరమగునపుడు 'ఉ' అనునది ఆదేశమగును.

(1) మనస్ + రథః = మనోరథః. (2) అవర్ణముకంటె పరమగు తదన్త నకారమునకు 'అశ్' వర్ణము పరముకాగా యాదేశము వచ్చును.

అవర్ణముకంటె పరమగు పదాన్త 'య'కార 'వ'కారములకు 'అశ్' వర్ణము పరముకాగా వికల్పముగ లోపము కల్గును.

(1) దేవాః + ఇహ = దేవాయ్ + ఇహ = దేవా ఇహ.

(2) దేవాః + నమ్యాః = దేవాయ్ + నమ్యాః = దేవా నమ్యాః.

3. 'రే'ఫమునకు 'ఢ'కారమునకు క్రమముగ రేఫము ఢకారము పరముకాగా లోపము కల్గును. అట్లే రేఫ ఢకారలోప నిమిత్తములగు రేఫఢకారములకు ముందుండు 'అణ్'నకు దీర్ఘము వచ్చును.

(1) పునః + రమతే = పునా రమతే.

4. ప్రకృతిభావసంధి.—పదాన్తములగు 'ఇక్' వర్ణమునకు అసవర్ణమగు అచ్చు పరమైనపుడు అట్లే యుండును. వికల్పముగ హ్రస్వములగును. సమాసమునందు హ్రస్వములు కావు.

(1) చక్రీ + అత్ర = చక్రి, అత్ర - చక్రీఅత్ర - చక్ర్యత్ర.

(2) వాపీ + అశ్వః = వాప్యశ్వః.

హల్సంధి — 1. 'పరసవర్ణసంధి' — అపదాన్తమగు అనుస్వారమునకు 'యయ్' వర్ణములు పరముకాగా పరసవర్ణము నిత్యముగానగును. పదాన్తమగు అనుస్వారమునకు వికల్పముగ నగును. 'త' వర్గమునకు 'ల' కారము పరముకాగా నిత్యముగ నగును.

(1) అఙ్కితః, (2) అఞ్చితః, (3) కుణ్ఠితః, (4) శాన్తః, (5) త్వంకరోషి, (6) త్వఙ్కరోషి, (7) త్వంచతురః, (8) త్వఞ్చతురః, (9) తంధర్మమ్, (10) తన్ధర్మమ్, (11) సంయన్తా, సయ్యన్తా, (12) సంవత్సరః, సవ్వత్సరః, (13) యంలోకమ్, యల్లోకమ్, (14) తత్ + లయః, తల్లయః, (15) విద్వాన్ + లిఖతు = విద్వాల్లిఖతు.

2. 'పూర్వసవర్ణసంధిః' —'ఝయ్' పరమగు హకారమునకు పూర్వసవర్ణము వికల్పముగానగును. 'ఉత్' అను ఉపసర్గకంటె పరమగు 'స్థా' 'స్తమ్భ' ధాతువులకు పూర్వసవర్ణము నిత్యమగును.

(1) వాక్ + హరిః (2) షట్ + హయాః = షడ్ఢయాః, తత్ + హితమ్ = తద్ధితమ్.

ధాతువులు (Roots)

క్రియలను తెలుపు 'భూ', 'దివ్' మొదలగునవి ధాతువులు. సంస్కృత భాషలో రెండు వేలకు పైబడిన ధాతువులున్నవి. అన్ని ధాతువులకు కర్తయుండును. కర్మ మాత్రము కొన్ని ధాతువులకుండదు. కర్మ కల ధాతువులకు సకర్మకములు (Transitive). కర్మ లేనివి అకర్మకములు (Intransitive). సకర్మక ధాతువులకు కర్త్రర్థము,

కర్మార్థములందును, అకర్మకములకు కర్త్రర్థము, భావార్థములందును [1]లట్ మున్నగు ప్రత్యయములు వచ్చును. ఈ లడాదులు లేక 'లకారములు' పది విధములు. ఇందులో 6 కాలము తెలుపునవి (Tenses). 4 ప్రకారము తెలుపునవి (Moods). ఇవికాక వేదమున మాత్రమే ప్రయోగింపబడు 'లేట్' అను లకారమును కలదు.

కాలవాచకములు (Tenses)

క్ర. సం.	లకారము	కాలము	ఇంగ్లీషు	ఉదాహరణము
1.	లట్	వర్తమాన కాలము	Present	పిబతి = త్రాగుచున్నాడు
2.	లఙ్	అనద్యతన భూతకాలము	Past Imperfect	అపిబత్ = త్రాగెను
3.	లుఙ్	భూతకాలము	Past Aorist	అపాత్ = త్రాగెను
4.	లిట్	పరోక్ష భూతకాలము	Past Perfect	పపౌ = త్రాగెను
5.	లుట్	అనద్యతన భవిష్యత్కాలము	First Future	పాతా = త్రాగగలడు
6.	ల్ఋట్	భవిష్యత్కాలము	Second Future	పాస్యతి = త్రాగగలడు

ప్రకారవాచకములు (Moods)

1.	లోట్	ఆజ్ఞ	Imperative	పిబతు = త్రాగుగాక
2.	విధిలిఙ్	విధి	Potential	పిబేత్ = త్రాగవలెను

1. 'లడ్వర్తమానే లేడ్వేదే భూతే లుఙ్ లఙ్ లిట స్తథా ।
విధ్యాశిషో స్తు లిఙ్ లోటౌ ల్ఋఙ్ ల్ఋట్ లుట్ చ భవిష్యతి' ॥

3. ఆశీర్లిఙ్ ఆశీస్సు **Benedictive** పేయాత్ = త్రాగును గాక

4. లృఙ్ క్రియాతిపత్తి **Conditional** అపాస్యత్ = త్రాగియుండెడివాడు

వీనిలో ప్రతి లకారస్థానమునను పురుషప్రత్యయములు (Personal Terminations) [2]ఆదేశముగ వచ్చును. పురుషలు మూడు విధములు : 1. ప్రథమ పురుష (Third Person). 2. మధ్యమ పురుష (Second Person). 3. ఉత్తమ పురుష (First Person). ప్రతి పురుషకు మూడు వచనములు కలవు.

1.	ఏకవచనము	Singular	ఒకదానిని బోధించును.
2.	ద్వివచనము	Dual	రెంటిని బోధించును.
3.	బహువచనము	Plural	రెండికంటె మించినవానిని బోధించును.

పురుషప్రత్యయములకే 'తిఙు'లు అని పేరు. తిఙులకు 'పరస్మై పదము', 'ఆత్మనేపద'మని రెండు పదములున్నవి. కొన్ని ధాతువులకు పరస్మైపదము మాత్ర ముండును. వీనినే 'పరస్మైపదులు' అందుము. కొన్నింటికి ఆత్మనేపదము మాత్ర ముండును. వీనిని 'ఆత్మనేపదులు' అందుము. కొన్నింటి కి రెండు పదములుండును. వీనిని 'ఉభయపదులు' అందుము.

లకారములు 'సార్వధాతుకములు' (Conjugatianal Tenses and Moods) అనియు, 'ఆర్ధధాతుకములు' (Non-Conjugationol Tenses and Moods) అనియు రెండు విధములు. (అ) లట్, లఙ్, లోట్, విధిలిఙ్ అను నీ నాల్గును సార్వధాతుకములు. మిగిలిన యారును ఆర్ధధాతుకములు. ఇందు సార్వ

---

2. 'ఆదేశము'లు వేనికి విధింపబడునో వానిని త్రోసిపుచ్చి ఆ స్థానమున వచ్చును. ('శత్రువత్ ఆదేశః' = ఆదేశము శత్రువువలె వచ్చును).

ధాతుకలకారములు పరమైనపుడు ధాతువు - ప్రత్యయముల నడుమ వికరణములు (Conjugations) అను పేరు గల ప్రత్యయములు చేర్చ బడును. కావున 'పిబతి' మున్నగువానిలో 'మూడు' అంశము లున్నవి. పిబ్ (పా) - అ (శప్) - తి (తిప్). ఇందు పిబ్ (పా) అనునది ధాతువు. అ (శప్) అనునది వికరణ ప్రత్యయము. తి (తిప్) అనునది లకార స్థానమున ఆదేశముగ వచ్చిన పురుషప్రత్యయము.

వికరణ ప్రత్యయములు పది విధములు. వాని భేదమునుబట్టి ధాతువులు పది గణములుగ విభజింపబడినవి. (34వ పేజీ చూడుము)

(ఆ) ఆర్ధధాతుక లకారములు

(Non-conjugational Tenses and Moods)

1. లుట్	First Future	4. ఆశీర్లిఙ్	Benedictive
2. ల్ఋట్	Second Future	5. లిట్	Perfect
3. ల్ఋఙ్	Conditional	6. లిఙ్	Aorist

పై ఆరును ఆర్ధధాతుక లకారములు. వీనికి వికరణ భేదము లేదు. ఏ ధాతువుకైనను వికరణ ప్రత్యయ వ్యవధానము లేకుండ పై లకారముల పురుష ప్రత్యయములు (తిఙ్లు) చేర్చిన వీని రూపములు సిద్ధించును.

'ఇట్' ఆగమము

ఆర్ధధాతుకములలో 'ఇట్' ఆగమము వచ్చుట విశేషము. కొన్ని ధాతువులపైనుండు ప్రత్యయములకు 'ఇట్' అను [1]ఆగమము ఆద్యవయవముగ వచ్చును. ఏ ధాతువుల కిడాగమము వచ్చునో అవి (i) 'సేట్టులు' అనబడును. ఇడాగమము రాని ధాతువులు (ii) 'అనిట్టులు'. కొన్ని ధాతువులకు ఇడాగమము వికల్పముగ వచ్చును. అవి (iii) 'వేట్టులు'

1. ఆగమములు వేనికి విధింపబడునో వానికి ముందు లేక వెనుక వచ్చును. ('మిత్రవత్ ఆగమః' = మిత్రునివలె ఆగమము చేరును.)

క్ర. సం.	Conjugation	గణము పేరు	ధాతువు	వికరణ ప్రత్యయము	ప్రత్యయము పరస్మై	ప్రత్యయము ఆత్మనే	రూపము పరస్మైపద	రూపము ఆత్మనేపద
1.	First	భ్వాది	భూ	అ	తి		భవతి	
			లభ్	అ		తే		లభతే
2.	Second	అదాది	అద్	—	తి		అత్తి	
			సూ	—		తే		సూతే
3.	Third	జుహోత్యాది	హు	—	తి		జుహోతి	
			మా	—		తే		మిమీతే
4.	Fourth	దివాది	దివ్	య	తి		దీవ్యతి	
			యుధ్	య		తే		యుధ్యతే
5.	Fifth	స్వాది	సు	ను	తి		సునోతి	
			వృ	ను		తే		వృణుతే
6.	Sixth	తుదాది	తుద్	అ	తి		తుదతి	
			లజ్జ్	అ		తే		లజ్జతే
7.	Seventh	రుధాది	రుధ్	న	తి		రుణద్ధి	
			విద్	న		తే		విన్త్తే
8.	Eighth	తనాది	తన్	ఉ	తి		తనోతి	
			మన్	ఉ		తే		మనుతే
9.	Nineth	క్ర్యాది	క్రీ	నా	తి		క్రీణాతి	
			వృ	నా		తే		వృణీతే
10.	Tenth	చురాది	చుర్	(ఇ+అ) = అయ	తి		చోరయతి	
			భూష్	అయ		తే		భూషయతే

అనబడును. 'సేట్' ధాతువులు 'అనిట్' ధాతువులకంటె చాల అధికము. కాని అనిట్ ధాతువులు చాల ముఖ్యములు. తఱచు సంస్కృత భాషలో నుపయుక్తములగుటచే నివి శ్రద్ధతో గమనించదగినవి. *చురాది ధాతువులన్నియు 'సేట్' ధాతువులగుట విశేషము.

ఇడాగమ నియమములు

1. ఒకే అచ్చు కల ధాతువునకు యకారము తక్క మరి యే హల్లైనను ముందుగల ఆర్ధధాతుక ప్రత్యయము పరమైనపుడు ఆ ప్రత్యయమునకు ముందు ఇడాగమము వచ్చును.

2. అజంతములగు ధాతువులలో ఊకారాంత, ఋూకారాంతములును, "యు, రు, క్ష్ణు, శీఙ్, స్ను, ను, క్షు, శ్వి, డీఙ్, శ్రిఞ్, వృఙ్, వృఞ్" ధాతువులు ఉదాత్తములు. కావున సేట్టులు. మిగిలినవి అనుదాత్తములు. కాన అనిట్టులు.

3. హలంత ధాతువులలో నీ క్రింద తెలుపబడిన 102 ధాతువులనుదాత్తములు. అందుచే 'అనిట్టులు.' మిగిలిన హలంత ధాతువులన్నియు ఉదాత్తములు. ఇంచుమించు అన్నియు సేట్టులే.

"శక్ల్, పచ్, ముచి, రిచ్, వచ్, విచ్, సిచ్, ప్రచ్ఛి, త్యజ్, నిజిర్, భజః ।

భఞ్జ్, భుజ్, భ్రస్జ్, మస్జి, యజ్, యుజ్, రుజ్, రఞ్జ్, విజిర్, స్వఞ్జి, సఞ్జ్, సృజః॥

అద్, క్షుద్, ఖిద్, ఛిద్, తుది, నుదః, పద్య, భిద్, విద్యతిర్, వినద్ ।

శద్, సదీ, స్విద్యతిః, స్కన్ది, హదీ, క్రుధ్, క్షుధి, బుధ్యతీ॥

---

*"ఊదృదన్తై ర్యౌతిరుక్ష్ణుశీఙ్ స్నునుక్షుశ్వి డీఙ్ శ్రిభిః ।
వృఙ్ వృఞ్భ్యాం చ వినైకాచోఽజంతేషు నిహతాః స్మృతాః॥"

బన్ధిర్, యుధి, రుధీ, రాధి, వ్యధ్, శుధః, సాధి, సిధ్యతీ।
మన్య, హన్, ఆప్, క్షిప్, ఛుపి, తప్, తిప, స్తృప్యతి, దృప్యతీ॥
లిప్, లుప్, వప్, శప్, స్వప్, సృపి, యభ్, రభ్, లభ్, గమ్,
నమ్, యమో, రమిః।
క్రుశిర్, దంశి, దిశీ, దృశ్, మృశ్, రిశ్, రుశ్, లిశ్, విశ్,
స్పృశః, కృషిః॥
త్విష్, తుష్, ద్విష్, దుష్, పుష్య, పిష్, విష్, శిష్, శుష్,
శ్లిష్యతయో, ఘసిః।
వసతిర్, దహ్, దిహి, దుహో, నహ్, మిహ్, రుహ్, లిహ్ , వహి
స్తథా॥
అనుదాత్తా హలంతేషు ధాతవో ద్వ్యధికం శతమ్॥"

ల్ఋట్ లకారము – విశేషములు

1. ధాతువునకు ల్ఋట్ లకారసంబంధములగు తిఙ్ ప్రత్యయములు చేర్చినపుడు ఆ ప్రత్యయములకు ముందు 'స్య' కలియును. ధాతువు (i) సేట్ అగుచో 'స్య'కు ముందు 'ఇ' (ఇట్) కూడ కలియును. అట్లు చేరునపుడు 'స్య'లోని సకారము షకారముగ మారి' ష్య' అగును. ధాతువు (ii) అనిట్ అగుచో 'స్య' లో మార్పు కలుగదు. ధాతువు (iii) వేట్ అగుచో 'స్య' 'ఇష్య' రెండును వచ్చును. ఇవి పరమైనపుడు ఇ, ఉ, ఋ, ౠ అనునవి చివరగాని, చివరి అక్షరమునకు ముందు అక్షరము (ఉపధ) గా కాని యున్న ధాతువునకు గుణము కూడ వచ్చును. ఉదా —"జి – జేష్యతి. ఛిద్ – ఛేత్స్యతి. సు – సోష్యతి. ముచ్ – మోక్ష్యతి. కృ – కరిష్యతి. కృశ్ – కర్క్ష్యతి. క్లృప్ – కల్ప్స్యతే."

2. ధాతువు సకారాంత మగుచో ల్ఋట్ లో ఇడాగమము రాని సందర్భమున ధాతు సకారస్థానమున 'త'కారము వచ్చును.

ఉదా: వస్ – వత్స్యతి,

3. గమ్, హన్ ధాతువులును, ఋకారాంత ధాతువులును అనిట్టు లైనను వీనికి పరమైన 'స్య'కు ముందు 'ఇ' (ఇట్) వచ్చును.

ఉదా: గమ్ - గమిష్యతి. హన్ - హనిష్యతి. కృ - కరిష్యతి.

4. కృత్, నృత్ ధాతువులు సేట్టు లైనను వీనికి పరమగు 'స్య' కు ముందు ఇడాగమము వికల్పముగ వచ్చును.

ఉదా. (i) కర్తిష్యతి, కర్త్స్యతి; (ii) నర్తిష్యతి, నర్త్స్యతి.

5. క్లృప్ ధాతువు ఆత్మనేపది. దీనికి ల్ృట్ పరమైనపుడు వికల్ప ముగ పరస్మైపదరూపముకూడ వచ్చును. పరస్మైపదరూపములో ఇడా గమము లేదు. ఆత్మనేపదరూపములో ఇడాగమము వికల్పముగ వచ్చును. (i) కల్ప్స్యతి, (ii) కల్పిష్యతే, (iii) కల్ప్స్యతే. ఇట్లే 'వృత్, వృధ్, శృధ్, స్యన్ద్' ధాతువులకుగూడ భవిష్యత్ కాలమున రూపములు తెలియ నగును. ఉదా: వృత్. వర్త్స్యతి, వర్తిష్యతే, వర్త్స్యతే;

వృధ్: వర్త్స్యతి, వర్ధిష్యతే, వర్త్స్యతే;

శృధ్ శర్త్స్యతి, శర్ధిష్యతే, శర్త్స్యతే;

స్యన్ద్ స్యన్త్స్యతి, స్యన్దిష్యతే, స్యన్త్స్యతే.

6. ల్ృట్ లకారము పరమగు మరికొన్ని సందర్భములు:

(1) లభ్-స్య-తే భకారాంత ధాతువు

లప్-స్య-తే ధాతువు చివరి భకారము పకార మగుట.

(2) దిశ్-స్య-తి శకారాంత ధాతువు

దేశ్-స్య-తి గుణము

దేష్-స్య-తి శకారమునకు షత్వము

దేక్-స్య-తి షకారమునకు కత్వము

దేక్-ష్య-తి స్య లో సకారమునకు షత్వము.

(3) దుహ్-స్య-తి హకారాంత ధాతువు

దోహ్-స్య-తి గుణము

దోఘ్-స్య-తి హకారమునకు ఘకారము (ఘత్వము)

ధోఘ్-స్య-తి దకారమునకు ధకారము (భష్భావము)

ధోక్-స్య-తి ఘకారమునకు కకారము (చర్త్వము)

ధోక్-ష్య-తి 'స్య' 'ష్య' అగుట.

(4) దృశ్-స్య-తి శకారాంతమై, ఋకారోపధమైన ధాతువు.

ద్రశ్-స్య-తి ఋకారము రేఫ యగుట (అమాగమము, ఋకారమునకు యణాదేశము)

ద్రక్-స్య-తి శకారమునకు కత్వము

ద్రక్-ష్య-తి 'స్య' 'ష్య' యగుట.

(5) సృప్-స్య-తి ఋకారోపధ ధాతువు

I సర్ప్-స్య-తి గుణము (ఇడాగమము రాదు)

II స్రప్-స్య-తి ఋకారము రేఫ యగుట (వికల్పముగ అమాగమము, ఋకారమునకు యణాదేశము)

(6) తృప్-స్య-తి ఋకారోపధ ధాతువు

I త్రప్-స్య-తి మరియు II తర్ప్-ఇ-ష్య-తి. ఋకారము రేఫ యగుట. అట్లు కానిచో గుణము, ఇడాగమము, 'స్య' కు 'ష్య' వచ్చుట.

ఇట్లే మిగిలిన ధాతురూపములును గుర్తించునది.

సార్వధాతుక లకారముల స్థానమున వచ్చు తిఙ్ ప్రత్యయములు

పరస్మైపద ప్రత్యయములు | ఆత్మనేపద ప్రత్యయములు

1. లట్ (Present Tense)

తి	తః	అన్తి	(ప్ర. పు.)	తే	ఇతే	అన్తే
సి	థః	థ	(మ. పు.)	సే	ఇథే	ధ్వే
మి	వః	మః	(ఉ. పు.)	ఇ	వహే	మహే

2. లఙ్ (Imperfect Past Tense)

త్	తామ్	అన్	(ప్ర. పు.)	త	ఇతామ్	అన్త
స్	తమ్	త	(మ. పు.)	థాః	ఇథామ్	ధ్వమ్
అమ్	వ	మ	(ఉ. పు.)	ఇ	వహి	మహి

3. లోట్ (Imperative Mood)

తు, తాత్	తామ్	అన్తు	(ప్ర. పు.)	తామ్	ఇతామ్	అన్తామ్
హి, తాత్	తమ్	త	(మ. పు.)	స్వ	ఇథామ్	ధ్వమ్
ఆని	ఆవ	ఆమ	(ఉ. పు.)	ఐ	ఆవహై	ఆమహై

4. విధి లిఙ్ (Potential Mood)

ఈత్	ఈతామ్	ఈయుః	(ప్ర. పు.)	ఈత	ఈయాతామ్	ఈరన్
ఈః	ఈతమ్	ఈత	(మ. పు.)	ఈథాః	ఈయాథామ్	ఈధ్వమ్
ఈయమ్	ఈవ	ఈమ	(ఉ. పు.)	ఈయ	ఈవహి	ఈమహి

5. ఆర్ధధాతుకము - ౣట్ (Second Future)

స్యతి	స్యతః	స్యన్తి	(ప్ర. పు.)	స్యతే	స్యేతే	స్యన్తే
స్యసి	స్యథః	స్యథ	(మ. పు.)	స్యసే	స్యేథే	స్యధ్వే
స్యామి	స్యావః	స్యామః	(ఉ. పు.)	స్యే	స్యావహే	స్యామహే

పై వానిలో 1, 5 లలోని సామ్యము గమనింపుడు. అట్లే 2, 4 లలోను పోలికలు గలవు.

కర్తృపదములతో క్రియాపదప్రయోగము

	ఏ. వ.	ద్వి. వ.	బ. వ.
ప్ర. పు.	సః పిబతి వాడు త్రాగుచున్నాడు	తౌ పిబతః వారిద్దరు త్రాగుచున్నారు	తే పిబన్తి వారు త్రాగుచున్నారు
మ. పు.	త్వం పిబసి నీవు త్రాగుచున్నావు	యువాం పిబథః మీరిద్దరు త్రాగుచున్నారు	యూయం పిబథ మీరు త్రాగుచున్నారు
ఉ. పు.	అహం పిబామి నేను త్రాగుచున్నాను	ఆవాం పిబావః మేమిద్దరము త్రాగుచున్నాము	వయం పిబామః మేము త్రాగుచున్నాము

ఉత్తమ పురుష	నేను, మేము	(అస్మచ్ఛబ్దార్థము) కర్త
మధ్యమ పురుష	నీవు, మీరు	(యుష్మచ్ఛబ్దార్థము) కర్త
ప్రథమ పురుష	నేను, మేము నీవు, మీరు_	(యుష్మదస్మచ్ఛబ్దార్థభిన్నము) కర్త

వీనిని విడచి మిగిలినది అనగా వాడు, వారు, నీవు (భవాన్) సీత, కృష్ణుడు మొ॥

ఇట్లే అన్ని లకారములను తెలియనగును.

కర్మార్థక రూపములు (Passive Forms)

సకర్మక ధాతువులకు మాత్రమే కర్మార్థక రూపము లుండును. సంస్కృతమున కర్త్రర్థక ప్రయోగముకంటె కర్మార్థక ప్రయోగమే సులభము. ఈ క్రింది సూచనలు కర్మార్థక రూప నిష్పాదనమున కుపకరించును.

1. ధాతువు సహజముగ పరస్మైపది యైనను, ఆత్మనేపది యైనను కర్మార్థక రూపము లాత్మనేపదులుగనే ఉండును.

2. కర్మణి ప్రయోగమున క్రియారూపములు కర్మ ననుసరించి యుండును. ఇందు అన్ని పురుషలు, వచనములు ఉండును. (భావే ప్రయోగమున కేవల ప్రథమ పురుష, ఏకవచనము మాత్ర ముండును.)

3. కర్మార్థమున సార్వధాతుక లకారములగు 'లట్, లఙ్, లోట్, విధిలిఙ్'లకు ముందు య (యక్) వచ్చును. ధాతువునందలి అచ్చులకు గుణము రాదు.

4. అజంత ధాతువులకును, హన్, గ్రహ్, దృశ్ ధాతువులకు లృట్ మున్నగు ప్రత్యయములు పరమగుచో వికల్పముగ గుణవృద్ధులు, ఇడాగమము వచ్చును. ఉదా॰

అజంతము. భూ = భావిష్యతే_భవిష్యతే

హన్ = ఘానిష్యతే_హనిష్యతే

గ్రహ్ = గ్రాహిష్యతే-గ్రహీష్యతే
దృశ్ = దర్శిష్యతే-ద్రక్ష్యతే.

5. లట్, లోట్, లఙ్, విధిలిఙ్ లలో దివాదిగణము ఆత్మనే పదముతో సమానము.

6. లృట్ మున్నగు ఆర్ధధాతుకములలో భ్వాదిగణము చాలవఱకు ఆత్మనేపద సమానము.

7. ఆకారాంత ధాతువులలో దా, ధా, మా, స్థా, గా, పా, హా ధాతువులు 'య (క్)' పరమైనపుడు ఈకారాంతములగును.

ఉదా దీయతే, ధీయతే మొ॥

8. ఇకారాంత, ఉకారాంత ధాతువులకు 'య (క్)' పరమైనపుడు దీర్ఘము వచ్చును. ఉదా. √జి-జీయతే. √సు-సూయతే. కాని 'శ్వి' ధాతువునకు 'శూయతే' అనియు, 'శి' ధాతువునకు 'శయ్యతే' అనియు మాత్రమే అగును.

9. ఋకారాంత ధాతువులకు య (క్) పరమైనపుడు ఋకార స్థానమున 'రి' వచ్చును. ఉదా. కృ-క్రియతే, హృ-హ్రియతే ఇత్యాదులు. కాని 'ఋ' ధాతువు మఱియు సంయుక్తాక్షరము మొదట కల ఋకారాంత ధాతువునకును గుణము వచ్చును.

ఉదా: √ఋ = అర్యతే. √స్మృ = స్మర్యతే.

10. ౠకారాంత ధాతువులకు యక్ పరమగునపుడు ౠకార స్థానమున 'ఈర్' వచ్చును. తౄ = తీర్యతే, కౄ = కీర్యతే. కాని పవర్గ మొదట నున్నచో 'ఊర్' వచ్చును. ఉదా పౄ = పూర్యతే.

11, "వచ్, స్వప్, గ్రహ్, యజ్, వప్, వహ్, వద్, వస్, ప్రచ్ఛ్" మున్నగు ధాతువులకు యక్ పరమగుచో యకారమునకు ఇకారము, రేఫ (రకారమున) కు ఋకారము, వకారమునకు ఉకారము వచ్చును.

ఉదా: వచ్ = ఉచ్యతే, స్వప్ = సుప్యతే, గ్రహ్ = గృహ్యతే, యజ్ = ఇజ్యతే, వప్ = ఉప్యతే, వహ్ = ఉహ్యతే, వద్ = ఉద్యతే, వస్ = ఉష్యతే, ప్రచ్ఛ్ = పృచ్ఛ్యతే.

12. ధాతువులో నడుమనున్న నకారమునకు బహుళః లోపము వచ్చును. ఉదా: భ్రంశ్ = భ్రశ్యతే, స్రంస్ = స్రస్యతే (భ్రంశ్, స్రంస్‌లలో అనుస్వారము నకారమే) మన్ధ్ = మథ్యతే, బన్ధ్ = బధ్యతే. కాని కొన్నిచోట్ల ఈ లోపము రాదు.

ఉదా: వన్ద్ = వన్ద్యతే, నిన్ద్ = నిన్ద్యతే, చిన్త్ = చిన్త్యతే.

13. 'బ్రూ, అస్, అజ్' ధాతువులకు ఈ క్రింది యాదేశములు యక్ పరమైనచో వచ్చును. బ్రూ - వచ్ (ఉచ్యతే), అస్ - భూ (భూయతే), అజ్ - వి (వీయతే).

14. 'జన్, సన్, ఖన్, తన్' ధాతువులకు యక్ పరమైనచో రెండు రూపములు వచ్చును. వికల్పముగ నకారమునకు ఆకారము వచ్చును.

ఉదా: (1) జాయతే, జన్యతే; (2) సాయతే, సన్యతే;
(3) ఖాయతే, ఖన్యతే; (4) తాయతే, తన్యతే.

15. చురాది ధాతువులకు, కర్మణిలో ఇ (అయ్) లోపించును.

ఉదా: చుర్ = చోర్యతే, భక్ష్ = భక్ష్యతే.

గమనిక: అకర్మక ధాతువులకు కర్మార్థకరూపము లుండవు. కాని కొన్ని ఆట్టి ధాతువుల కుపసర్గ చేర్చిన సకర్మకము లగుటచే ఉపసర్గ చేర్చి కర్మార్థక రూపములు ముందు ప్రదర్శింపబడినవి. అట్లు సకర్మకము లగుటకు వీలులేని ధాతువులకు భావార్థకరూపము ప్రదర్శింపబడినది.

కృత్ ప్రత్యయములు

ధాతువునకు కలుపబడు నీ కృత్ప్రత్యయములలో దాదాపు ముప్పది వరకు ముఖ్యములు. అందు "క్త, శతృ, శానచ్, తుమున్, క్త్వా, ల్యప్" ప్రత్యయములు వాని బహుళోపయోగమునుబట్టి ప్రధానములుగ పరిగణింప బడినవి.

పచ్—పక్వ, శుష్—శుష్క, అస్—భూత,

ధా—హిత, దా—దత్త ఇత్యాదులు.

మరికొన్ని విశేషములు

1. గమనార్థకములు. అకర్మకములు, "శ్లిష్, శీ, స్థా, అస్, వస్, జన్, రుహ్, జౄ" ధాతువులకు 'క్త' ప్రత్యయము కర్త్రర్థమునగూడ వచ్చును.

2. ఇచ్ఛార్థకములు, బుద్ధి అను అర్థము నిచ్చునవి, పూజార్థకము లగు ధాతువులకు 'క్త' ప్రత్యయము వర్తమాన కాలార్థమున వచ్చును.

ఉదా: రాజ్ఞాం మతః – రాజునకు ఇష్టుడగుచున్నవాడు

జనానాం విదితః – జనులకు తెలియబడుచున్నవాడు

రాజ్ఞా పూజితః – రాజుచే పూజింపబడుచున్నవాడు ఇత్యాదులు.

(ii) శతృ, శానచ్ ప్రత్యయములు

లట్ ప్రత్యయస్థానమున శతృ, శానచ్ ప్రత్యయములు వచ్చును. పరస్మైపద ధాతువులకు 'శతృ' ప్రత్యయము, ఆత్మనేపద ధాతువులకు 'శానచ్' ప్రత్యయము వచ్చును. శతృలో 'అత్', శానచ్‌లో 'ఆన' మాత్రమే మిగులును.

ఉదా: భూ–భవత్ (పుం. భవన్. స్త్రీ భవన్తీ. నపుం. భవత్.)
ఏధ్ – ఏధమాన (పుం. ఏధమానః. స్త్రీ ఏధమానా. నపుం. ఏధమానమ్.)

గమనిక. ఏ ధాతువులకు వికరణ ప్రత్యయ సంబంధమగు అకారము వచ్చునో వానికి శానచ్ కలియునపుడు మకారము కలసి అమ్ అగును.

ఉదా: వృధ్ – అ. వర్ధ్ – అమ్ – ఆన (ః) – వర్ధమాన (ః).

(iii) తుమున్ ప్రత్యయము

వేరొక పని నుద్దేశించి యొక పని చేయునపుడు మొదటి పనిని తెలుపు ధాతువునకు తుమ్ (తుమున్) ప్రత్యయము వచ్చును.
ఉదా: గంతుమ్, కర్తుమ్.

నియమములు

1. తుమున్ ప్రత్యయము పరమగుచో ధాతువు చివరనున్న ఇ, ఈ లకు 'ఏ', ఉ, ఊ లకు 'ఓ', ఋ, ౠ లకు 'అర్' వచ్చును.
ఉదా' జి – జేతుమ్, భూ (భో) – భవితుమ్, కృ – కర్తుమ్.

2. ధాతువులో చివరి అక్షరమునకు ముందు 'ఇ'కి 'ఏ', 'ఉ'కు 'ఓ', 'ఋ'కు 'అర్' వచ్చును.
ఉదా. భిద్ – భేత్తుమ్, ముద్ – మోదితుమ్, కృత్ – కర్తితుమ్.

3. ధాతువు చివరనున్న చకార జకారములకు కకారము 'ద్'కు 'త్', 'ధ్'కు 'ద్', 'భ్'కు 'బ్' వచ్చును.
ఉదా: వచ్ – వక్తుమ్, యుజ్ – యోక్తుమ్, భిద్ – భేత్తుమ్, రుధ్ – రోద్ధుమ్, లభ్ – లబ్ధుమ్.

4. ధాతువు చివరనున్న ఛకార శకారములకు షకారము వచ్చును.

5. వ్రశ్చ్, భ్రస్జ్, సృజ్, మృజ్, యజ్, రాజ్, భ్రాజ్ ధాతువులకు 'ష్టుం' వచ్చును. వ్రష్టుం, భ్రష్టుం, స్రష్టుం ఇత్యాదులు.

6. ధాతువు చివరనున్న ఏ, ఐ లకు 'ఆ' వచ్చును. ఆహ్వే – ఆహ్వాతుమ్, గై – గాతుమ్ ఇత్యాదులు.

7. ధాతువు చివరనున్న మకారమునకు నకారము వచ్చును. గమ్ – గన్తుమ్ ఇత్యాదులు.

8. ధాతువు చివరి 'హ్', ఘ్ లేక ఢ్ లకు గ్ధుమ్ లేక ఢుమ్ అగును.
ఉదా: దహ్ – దగ్ధుమ్, ద్రుహ్ – ద్రోగ్ధుమ్, వహ్ – వోఢుమ్ ఇత్యాదులు.

(iv) క్త్వా లేక ల్యప్ ప్రత్యయము

కేవల ధాతువునకు "క్త్వా" ప్రత్యయమును, ఉపసర్గ పూర్వమందు కల ధాతువునకు 'ల్యప్' ప్రత్యయమును వచ్చును. ఒకే కర్త కల రెండు క్రియలు కల వాక్యములో పూర్వకాలిక క్రియ కీ ప్రత్యయము వచ్చును. తెలుగులో వీనినే అసమాపక క్రియలందురు. క్త ప్రత్యయము పరమైనపుడు ధాతువునకువచ్చు మార్పులన్నియు ఇంచుమించు క్త్వా పరమైననువచ్చును.

'ల్యప్' పరమైనపుడు నియమములు

1. ఇంచుమించు ధాతువులో మార్పు కలుగదు. (అనగా గుణ, వృద్ధులు రావు.)

ఉదా: సం_భూ_య, ఆ_నీ_య.

2. ధాతువులకు విధింపబడు ఆదేశములు ప్రవర్తింపవు.

ఉదా: ప్ర_దా_య, వి_ధా_య.

3. ఆకారాంత ధాతువుల ఆకారములో మార్పు రాదు.

4. గమ్ మున్నగు ధాతువుల మకారము వికల్పముగ లోపించును. హన్ ఆదులలో నిత్యముగ నకారము లోపించును.

ఉదా సం_గత్య, సం_గమ్య, ప్రణమ్య, ప్రణత్య, ఆహత్య, అనుమత్య.

5. అ, ఇ, ఉ, ఋ లకు ల్యప్ పరమగుచో దాని ముందు తకారము వచ్చును.

ఉదా ఆగత్య, అధీత్య, సంశ్రుత్య, ప్రకృత్య.

6. ఋూ కు ఈర్, పౄ కు పూర్ వచ్చును.

ఉదా: తౄ = ఉత్తీర్య, పౄ = ప్రపూర్య.

7. 'వచ్' మున్నగువానికి సంప్రసారణము వచ్చును.

ఉదా: వచ్ = ప్రోచ్య, వద్ = అనూద్య, వస్ = అధ్యుష్య, స్వప్ = ప్రసుప్య, హ్వే = ఆహూయ, గ్రహ్ = సంగృహ్య, ప్రచ్ఛ = ఆపృచ్ఛ్య.

8. ణిజంత ధాతువుల ఇకారము లోపించును.

ఉదా: విచారి = విచార్య. ధాతువులో చివరి అక్షరమునకు ముందు అక్షరము (ఉపధ) హ్రస్వమగుచో ణిజంతపు ఇకారమునకు అయ్ వచ్చును. విగణయ్య, ప్రణమయ్య, విరచయ్య.

9. కొన్ని విశేషములు. క్షి = ప్రక్షీయ, ప్రాపి = ప్రాప్య, ప్రాపయ్య, వే = ప్రవాయ, లీ = విలీయ, విలాయ.

1. భ్వాదులు I. పరస్మైపదములు

1. భూ (భవ్) = సత్తాయామ్ (అగుట, ఉండుట. to be) సేట్. అకర్మకః.

I. కర్త్రర్థక రూపములు

1. లట్:	భవతి	భవతః	భవన్తి
	భవసి	భవథః	భవథ
	భవామి	భవావః	భవామః॥
2. లోట్:	భవతు, భవతాత్	భవతామ్	భవన్తు
	భవ, భవతాత్	భవతమ్	భవత
	భవాని	భవావ	భవామ॥
3. లఙ్.	అభవత్	అభవతామ్	అభవన్
	అభవః	అభవతమ్	అభవత
	అభవమ్	అభవావ	అభవామ॥
4. విధిలిఙ్	భవేత్	భవేతామ్	భవేయుః
	భవేః	భవేతమ్	భవేత
	భవేయమ్	భవేవ	భవేమ॥
5. లృట్.	భవిష్యతి	భవిష్యతః	భవిష్యన్తి
	భవిష్యసి	భవిష్యథః	భవిష్యథ
	భవిష్యామి	భవిష్యావః	భవిష్యామః॥

II. కర్మార్థక రూపములు

1. లట్ : అనుభూయతే — అనుభూయేతే — అనుభూయన్తే
అనుభూయసే — అనుభూయేథే — అనుభూయధ్వే
అనుభూయే — అనుభూయావహే — అనుభూయామహే॥

2. లోట్ అనుభూయతామ్ — అనుభూయేతామ్ — అనుభూయన్తామ్
అనుభూయస్వ — అనుభూయేథామ్ — అనుభూయధ్వమ్
అనుభూయై — అనుభూయావహై — అనుభూయామహై॥

3. లఙ్. అన్వభూయత — అన్వభూయేతామ్ — అన్వభూయన్త
అన్వభూయథాః — అన్వభూయేథామ్ — అన్వభూయధ్వమ్
అన్వభూయే — అన్వభూయావహి — అన్వభూయామహి॥

4. వి. లిఙ్ : అనుభూయేత — అనుభూయేయాతామ్ — అనుభూయేరన్
అనుభూయేథాః — అనుభూయేయాథామ్ — అనుభూయేధ్వమ్
అనుభూయేయ — అనుభూయేవహి — అనుభూయేమహి॥

5. లృట్ : అనుభవిష్యతే — అనుభవిష్యేతే — అనుభవిష్యన్తే
అనుభవిష్యసే — అనుభవిష్యేథే — అనుభవిష్యధ్వే
అనుభవిష్యే — అనుభవిష్యావహే — అనుభవిష్యామహే॥

III. కృదంత రూపములు

1. క్త - భూత 2. శతృ - భవత్ 3. తుమున్ - భవితుమ్
4. క్త్వా - భూత్వా 5. ల్యప్ - సంభూయ.

*మిగిలిన ధాతురూపముల 'భూ' ధాతువువలె గమనింపుడు. కాన సంక్షిప్తరూప మివ్వబడినది.

2. పా (పిబ్) = పానే (త్రాగుట. To drink) అనిట్. సకర్మకః.

I. కర్త్రర్థకరూపములు

1. లట్ - పిబతి 2. లోట్ - పిబతు 3. లఙ్ - అపిబత్
4. విధిలిఙ్ - పిబేత్ 5. లృట్ - పాస్యతి.

II. కర్మార్థక రూపములు

1. లట్ _ పీయతే 2. లోట్ _ పీయతామ్ 3. లఙ్ _ అపీయత 4. విధిలిఙ్ _ పీయేత 5. ల్ఋట్ _ పాస్యతే.

III. కృదంత రూపములు

1. క్త _ పీత 2. శతృ _ పిబత్ 3. తుమున్ _ పాతుం 4. క్త్వా _ పీత్వా 5. ల్యప్ _ నిపీయ.

3. స్థా (తిష్ఠ్) = గతినివృత్తౌ (నిలచుట. To stay) అనిట్. అకర్మకః.

I. 1. తిష్ఠతి 2. తిష్ఠతు 3. అతిష్ఠత్ 4. తిష్ఠేత్ 5. స్థాస్యతి.

II. 1. ప్రస్థీయతే 2. ప్రస్థీయతామ్ 3. ప్రాస్థీయత 4. ప్రస్థీయేత 5. ప్రస్థాస్యతే.

III. 1. స్థిత 2. తిష్ఠత్ 3. స్థాతుమ్ 4. స్థిత్వా 5. ఆస్థాయ.

4. జి (జయ్)=జయే (జయించుట. To conquer) అనిట్. అకర్మకః.

I. 1. జయతి 2. జయతు 3. అజయత్ 4. జయేత్ 5. జేష్యతి.

II. 1. జీయతే 2. జీయతామ్ 3. అజీయత 4. జీయేత 5. జేష్యతే.

III. 1. జిత 2. జయత్ 3. జేతుమ్ 4. జిత్వా 5. నిర్జిత్య.

5. ద్రు (ద్రవ్) = గతౌ (పోవుట. ద్రవించుట. To go, To drop, To ooze) అనిట్. సకర్మకః.

I. 1. ద్రవతి 2. ద్రవతు 3. అద్రవత్ 4. ద్రవేత్ 5. ద్రోష్యతి.

II. 1. ద్రూయతే 2. ద్రూయతామ్ 3. అద్రూయత 4. ద్రూయేత 5. ద్రోష్యతే.

III. 1. ద్రుత 2. ద్రవత్ 3. ద్రోతుమ్ 4. ద్రుత్వా 5. అనుద్రుత్య.

6. సృ (సర్) = గతౌ (కదలుట. To move) అనిట్. అకర్మకః.

I. 1. సరతి 2. సరతు 3. అసరత్ 4. సరేత్ 5. సరిష్యతి.

II. 1. అనుస్రియతే 2. అనుస్రియతామ్ 3. అన్వస్రియత 4. అనుస్రియేత 5. అనుసరిష్యతే.

III. 1. సృత 2. సరత్ 3. సర్తుమ్ 4. సృత్వా 5. అనుసృత్య.

7. స్మృ (స్మర్) = చింతాయామ్ (స్మరించు. To remember) అనిట్. సకర్మకః.

I. 1. స్మరతి 2. స్మరతు 3. అస్మరత్ 4. స్మరేత్ 5. స్మరిష్యతి.

II. 1. స్మర్యతే 2. స్మర్యతామ్ 3. అస్మర్యత 4. స్మర్యేత 5. స్మరిష్యతే.

III. 1. స్మృత 2. స్మరత్ 3. స్మర్తుమ్ 4. స్మృత్వా 5. విస్మృత్య.

8. త్యజ్ = హానౌ (విడచిపెట్టుట. To abandon) అనిట్. సకర్మకః.

I. 1. త్యజతి 2. త్యజతు 3. అత్యజత్ 4. త్యజేత్ 5. త్యక్ష్యతి.

II. 1. త్యజ్యతే 2. త్యజ్యతామ్ 3. అత్యజ్యత 4. త్యజ్యేత 5. త్యక్ష్యతే.

III. 1. త్యక్త 2. త్యజత్ 3. త్యక్తుమ్ 4. త్యక్త్వా 5. సంత్యజ్య.

9. పత్ = గతౌ (పోవుట. To go. పడుట. To fall) సేట్. సకర్మకః.

I. 1. పతతి 2. పతతు 3. అపతత్ 4. పతేత్ 5. పతిష్యతి.

II. 1. పత్యతే 2. పత్యతామ్ 3. అపత్యత 4. పత్యేత 5. పతిష్యతే.

III. 1. పతిత 2. పతత్ 3 పతితుమ్ 4. పతిత్వా 5. నిపత్య.

10. నిన్ద్ = కుత్సాయామ్ (నిందించుట. To blame) సేట్. సకర్మకః.

I. 1. నిన్దతి 2. నిన్దతు 3. అనిన్దత్ 4. నిన్దేత్ 5. నిన్దిష్యతి.

II. 1. నిన్ద్యతే 2. నిన్ద్యతామ్ 3. అనిన్ద్యత 4. నిన్ద్యేత 5. నిన్దిష్యతే.

III. 1. నిన్దిత 2. నిన్దత్ 3. నిన్దితుమ్ 4. నిన్దిత్వా 5. వినిన్ద్య.

11. వద్ = వ్యక్తాయాం వాచి (మాట్లాడుట. To speak) సేట్. సకర్మకః.

I. 1. వదతి 2. వదతు 3. అవదత్ 4. వదేత్ 5. వదిష్యతి.

II. 1. ఉద్యతే 2. ఉద్యతామ్ 3. ఔద్యత 4. ఉద్యేత 5. ఉదిష్యతే.

III. 1. ఉదిత 2. వదత్ 3. వదితుమ్ 4. వదిత్వా 5. అనూద్య.

12. గమ్ (గచ్ఛ్) = గతౌ (పోవుట. To go) అనిట్. అకర్మకః.

I. 1. గచ్ఛతి 2. గచ్ఛతు 3. అగచ్ఛత్ 4. గచ్ఛేత్ 5. గమిష్యతి.

II. 1. అనుగమ్యతే 2. అనుగమ్యతామ్ 3. అన్వగమ్యత 4. అనుగమ్యేత 5. అనుగమిష్యతే.

III. 1. గత 2. గచ్ఛత్ 3. గన్తుమ్ 4. గత్వా 5. నిర్గత్య.

13. నమ్ = ప్రహ్వత్వే (నమస్కరించుట. To Salute) అనిట్, సకర్మకః

I 1. నమతి 2. నమతు 3. అనమత్ 4. నమేత్ 5. నంస్యతి.

II 1. నమ్యతే 2. నమ్యతామ్ 3. అనమ్యత 4. నమ్యేత 5. నంస్యతే.

III 1. నత 2. నమత్ 3. నన్తుమ్ 4. నత్వా 5. ప్రణమ్య.

14. చర్ = గతి భక్షణయోః (పోవుట, తినుట. To Go, To Eat) సేట్. సకర్మకః

I 1. చరతి 2. చరతు 3. అచరత్ 4. చరేత్ 5. చరిష్యతి.

II 1. చర్యతే 2. చర్యతామ్ 3. అచర్యత 4. చర్యేత 5. చరిష్యతే.

III 1. చరిత 2. చరత్ 3. చరితుమ్ 4. చరిత్వా 5. పరిచర్య.

15. చల్ = కంపనే (కదలుట. To Move) సేట్. అకర్మకః.

I 1. చలతి 2. చలతు 3. అచలత్ 4. చలేత్ 5. చలిష్యతి.

II (దీని కర్మణి ప్రయోగము లేదు) భావే ప్రయోగము:
1. చల్యతే 2. చల్యతామ్ 3. అచల్యత 4. చల్యేత 5. చలిష్యతే.

III 1. చలిత 2. చలత్ 3. చలితుమ్ 4. చలిత్వా 5. సంచాల్య.

16. జీవ్ = ప్రాణధారణే (జీవించుట. To Live) సేట్. అకర్మకః.

I 1. జీవతి 2. జీవతు 3. అజీవత్ 4. జీవేత్ 5. జీవిష్యతి.

II భావే ప్రయోగము :

1. జీవ్యతే 2. జీవ్యతామ్ 3. అజీవ్యత 4. జీవ్యేత 5. జీవిష్యతే.

III 1. జీవిత 2. జీవత్ 3. జీవితుమ్ 4. జీవిత్వా 5. ఉజ్జీవ్య.

17. దృశ్ (పశ్య) = ప్రేక్షణే (చూచుట. To See)
అనిట్. సకర్మకః.

I 1. పశ్యతి 2. పశ్యతు 3. అపశ్యత్ 4. పశ్యేత్ 5.* ద్రక్ష్యతి.

II 1. దృశ్యతే 2. దృశ్యతామ్ 3. అదృశ్యత 4. దృశ్యేత
5. ద్రక్ష్యతే.

III 1. దృష్ట 2. పశ్యత్ 3. ద్రష్టుమ్ 4. దృష్ట్వా 5. సందృశ్య.

18. రక్ష్ = పాలనే (కాపాడుట. To Protect) సేట్. సకర్మకః.

I 1. రక్షతి 2. రక్షతు 3. అరక్షత్ 4. రక్షేత్ 5. రక్షిష్యతి.

II 1. రక్ష్యతే 2. రక్ష్యతామ్ 3. అరక్ష్యత 4. రక్ష్యేత 5. రక్షిష్యతే.

III 1. రక్షిత 2. రక్షత్ 3. రక్షితుమ్ 4. రక్షిత్వా 5. సంరక్ష్య.

19. వస్ = నివాసే (నివసించుట. To Dwell) అనిట్. అకర్మకః

I 1. వసతి 2. వసతు 3. అవసత్ 4. వసేత్ 5. వత్స్యతి.

II 1. ఉష్యతే 2. ఉష్యతామ్ 3. ఔష్యత 4. ఉష్యేత 5. వత్స్యతే.

III 1. ఉషిత 2. వసత్ 3. వస్తుమ్ 4. ఉషిత్వా 5. ప్రోష్య.

20. శంస్ = స్తుతౌ (పొగడుట. To Praise) అనిట్. సకర్మకః

I 1. శంసతి 2. శంసతు 3. అశంసత్ 4. శంసేత్ 5. శంసిష్యతి.

II 1. శస్యతే 2. శస్యతామ్ 3. అశస్యత 4. శస్యేత 5. శంసిష్యతే.

III 1. శస్త 2. శంసత్ 3. శంసితుమ్ 4. శంసిత్వా - శస్త్వా
5. ప్రశంస్య.

21. హస్ = హసనే (నవ్వుట. To laugh)
సేట్. అకర్మకః (సకర్మకశ్చ).

I 1. హసతి 2. హసతు 3. అహసత్ 4. హసేత్ 5. హసిష్యతి.

II 1. హస్యతే 2. హస్యతామ్ 3. అహస్యత 4. హస్యేత 5. హసిష్యతే.

III 1. హసిత 2. హసత్ 3. హసితుమ్ 4. హసిత్వా 5. విహస్య.

22. దహ్ = భస్మీకరణే (తగులబెట్టుట. To burn) అనిట్. సకర్మకః.

I 1. దహతి 2. దహతు 3. అదహత్ 4. దహేత్ 5. ధక్ష్యతి.

II 1. దహ్యతే 2. దహ్యతామ్ 3. అదహ్యత 4. దహ్యేత 5. ధక్ష్యతే.

III 1. దగ్ధ 2. దహత్ 3. దగ్ధుమ్ 4. దగ్ధ్వా 5. ప్రదహ్య.

23. రుహ్ = బీజజన్మని, ప్రాదుర్భావే చ (మొలకెత్తుట, పుట్టుట. To grow from seed, To be born) అనిట్. అకర్మకః.

I 1. రోహతి 2. రోహతు 3. అరోహత్ 4. రోహేత్ 5. రోక్ష్యతి.

II 1. ఆరుహ్యతే 2. ఆరుహ్యతామ్ 3. ఆరుహ్యత 4. ఆరుహ్యేత 5. ఆరోక్ష్యతే.

III 1. రూఢ 2. రోహత్ 3. రోఢుమ్ 4. రూఢ్వా 5. ఆరుహ్య.

II ఆత్మనేపదులు

24. శ్లాఘ్ = కత్థనే (పొగడుట. To praise) సేట్. అకర్మకః.

I 1.	శ్లాఘతే	శ్లాఘేతే	శ్లాఘన్తే
	శ్లాఘసే	శ్లాఘేథే	శ్లాఘధ్వే
	శ్లాఘే	శ్లాఘావహే	శ్లాఘామహే
2.	శ్లాఘతామ్	శ్లాఘేతామ్	శ్లాఘన్తామ్
	శ్లాఘస్వ	శ్లాఘేథామ్	శ్లాఘధ్వమ్
	శ్లాఘై	శ్లాఘావహై	శ్లాఘామహై
3.	అశ్లాఘత	అశ్లాఘేతామ్	అశ్లాఘన్త
	అశ్లాఘథాః	అశ్లాఘేథామ్	అశ్లాఘధ్వమ్
	అశ్లాఘే	అశ్లాఘావహి	అశ్లాఘామహి

4.	శ్లాఘేత	శ్లాఘేయాతామ్	శ్లాఘేరన్
	శ్లాఘేథాః	శ్లాఘేయాథామ్	శ్లాఘేధ్వమ్
	శ్లాఘేయ	శ్లాఘేవహి	శ్లాఘేమహి
5.	శ్లాఘిష్యతే	శ్లాఘిష్యేతే	శ్లాఘిష్యన్తే
	శ్లాఘిష్యసే	శ్లాఘిష్యేథే	శ్లాఘిష్యధ్వే
	శ్లాఘిష్యే	శ్లాఘిష్యావహే	శ్లాఘిష్యామహే

II భావే ప్రయోగము·

1. శ్లాఘ్యతే 2. శ్లాఘ్యతామ్ 3. అశ్లాఘ్యత 4. శ్లాఘ్యేత 5. శ్లాఘిష్యతే.

III 1. శ్లాఘిత 2. శ్లాఘమాన 3. శ్లాఘితుమ్ 4. శ్లాఘిత్వా 5. సంశ్లాఘ్య·

25. యత్ = ప్రయత్నే (ప్రయత్నించుట. To try) సేట్. అకర్మకః.

I 1. యతతే 2. యతతాత్ 3. అయతత 4. యతేత 5. యతిష్యతే.

II 1. యత్యతే 2. యత్యతామ్ 3. అయత్యత 4. యత్యేత 5. యతిష్యతే.

III 1. యతిత 2. యతమాన 3. యతితుమ్ 4. యతిత్వా 5. ప్రయత్య

26. వన్ద్ = అభివాదన స్తుత్యోః (నమస్కరించుట. To bow down. స్తుతించుట. To praise) సేట్. సకర్మకః.

I 1. వన్దతే 2. వన్దతామ్ 3. అవన్దత 4. వన్దేత 5. వన్దిష్యతే.

II 1. వన్ద్యతే 2. వన్ద్యతామ్ 3. అవన్ద్యత 4. వన్ద్యేత 5. వన్దిష్యతే.

III 1. వన్దిత 2. వన్దమాన 3. వన్దితుమ్ 4. వన్దిత్వా 5. అభివంద్య.

27. కమ్ప్ = చలనే (వణకుట. To tremble) సేట్. అకర్మకః.

I 1. కమ్పతే 2. కమ్పతామ్ 3. అకమ్పత 4. కమ్పేత 5. కమ్పిష్యతే.

II భావే ప్రయోగము:

1. కమ్ప్యతే 2. కమ్ప్యతామ్ 3. అకంప్యత 4. కమ్ప్యేత 5. కమ్పిష్యతే.

III 1. కమ్పిత 2. కమ్పమాన 3. కమ్పితుమ్ 4. కమ్పిత్వా 5. ప్రకంప్య.

28. వేప్ = కంపనే (వణుకుట. To tremble) సేట్. అకర్మకః.

I 1. వేపతే 2. వేపతామ్ 3. అవేపత 4. వేపేత 5. వేపిష్యతే.

II భావే ప్రయోగము:

1. వేప్యతే 2. వేప్యతామ్ 3. అవేప్యత 4. వేప్యేత 5. వేపిష్యతే.

III వేపిత 2. వేపమాన 3. వేపితుమ్ 4. వేపిత్వా 5. ప్రవేప్య.

29. లభ్ = ప్రాప్తౌ (పొందుట. To obtain) అనిట్. సకర్మకః.

I 1. లభతే 2. లభతామ్ 3 అలభత 4. లభేత 5. లప్స్యతే.

II 1. లభ్యతే 2. లభ్యతామ్ 3. అలభ్యత 4. లభ్యేత 5. లప్స్యతే.

III 1. లబ్ధ 2. లభమాన 3. లబ్ధుమ్ 4. లబ్ధ్వా 5. ఉపలభ్య.

30. సేవ్ = సేవాయామ్ (సేవించు. To serve) సేట్. సకర్మకః,

I 1. సేవతే 2. సేవతామ్ 3. అసేవత 4. సేవేత 5. సేవిష్యతే.

II 1. సేవ్యతే 2. సేవ్యతామ్ 3. అసేవ్యత 4. సేవ్యేత 5. సేవిష్యతే.

III 1. సేవిత 2. సేవమాన 3. సేవితుమ్ 4. సేవిత్వా 5. సంసేవ్య.

31. భాష్ = వ్యక్తాయాం వాచి (స్పష్టముగా మాట్లాడుట. To speak distinctly) సేట్. సకర్మకః.

I 1. భాషతే 2. భాషతామ్ 3. అభాషత 4. భాషేత 5. భాషిష్యతే.

II 1. భాష్యతే 2. భాష్యతామ్ 3. అభాష్యత 4. భాష్యేత 5. భాషిష్యతే.

III 1. భాషిత 2. భాషమాణ 3. భాషితుమ్ 4. భాషిత్వా 5. సంభాష్య.

32. భిక్ష్ = భిక్షాయాం (యాచించుట. To beg) సేట్. సకర్మకః.

I 1. భిక్షతే 2. భిక్షతామ్ 3. అభిక్షత 4. భిక్షేత 5. భిక్షిష్యతే.

II 1. భిక్ష్యతే 2. భిక్ష్యతామ్ 3. అభిక్ష్యత 4. భిక్ష్యేత 5. భిక్షిష్యతే.

III 1. భిక్షిత 2. భిక్షమాణ 3. భిక్షితుమ్ 4. భిక్షిత్వా 5. ప్రభిక్ష్య.

33. సహ్ = మర్షణే (సహించుట. To endure) సేట్. సకర్మకః.

I 1. సహతే 2. సహతామ్ 3. అసహత 4. సహేత 5. సహిష్యతే.

II 1. సహ్యతే 2. సహ్యతామ్ 3. అసహ్యత 4. సహ్యేత 5. సహిష్యతే.

III 1. సోఢ 2. సహమాన 3. సోఢుమ్ 4. సోఢ్వా 5. విషహ్య.

iii. ఉభయ పదులు

34. నీ (నయ్) = ప్రాపణే (తీసికొనిపోవుట. To carry) అనిట్. సకర్మకః.

పరస్మైపది

I. 1. నయతి 2. నయతు 3. అనయత్ 4. నయేత్ 5. నేష్యతి.

II. 1. నీయతే 2. నీయతామ్ 3. అనీయత 4. నీయేత 5. నేష్యతే.

III. 1. నీత 2. నయత్ 3. నేతుమ్ 4. నీత్వా 5. ప్రణీయ.

ఆత్మనేపది

I. 1. నయతే 2. నయతామ్ 3. అనయత 4. నయేత 5. నేష్యతే.

II. కర్మార్థక రూపములు పై పరస్మైపదిలో వలె.

III. 2. నయమాన మిగిలిన 1, 3, 4, 5లు పరస్మైపది వలెనే.

35. హృ (హర్) = హరణే (తీసికొని పోవుట. To take away by force) సేట్. సకర్మకః.

పరస్మైపది

I. 1. హరతి 2. హరతు 3. అహరత్ 4. హరేత్ 5. హరిష్యతి.

II. 1. హ్రియతే 2. హ్రియతామ్ 3. అహ్రియత 4. హ్రియేత 5. హరిష్యతే.

III. 1. హృత 2. హరత్ 3. హర్తుమ్ 4. హృత్వా 5. ప్రహృత్య.

ఆత్మనేపది

I. 1. హరతే 2. హరతామ్ 3. అహరత 4. హరేత 5. హరిష్యతే.

II. పరస్మైపది వలె.
III. 2. ధ్రియమాణ.
36. పచ్ = పాకే (వండుట. To cook) అనిట్. సకర్మకః.

పరస్మైపది

I. 1. పచతి 2. పచతు 3. అపచత్ 4. పచేత్ 5. పక్ష్యతి.
II. 1. పచ్యతే 2. పచ్యతామ్ 3. అపచ్యత 4. పచ్యేత 5. పక్ష్యతే.
III. 1. పక్వ 2. పచత్ 3. పక్తుమ్ 4. పక్త్వా 5. సంపచ్య.

ఆత్మనేపది

I. 1. పచతే 2. పచతామ్ 3. అపచత 4. పచేత 5. పక్ష్యతే.
II. పరస్మైపది వలె.
III. 2. పచమాన.
37. యాచ్ = యాచ్ఞాయామ్ (కోరుట. To beg) సేట్. సకర్మకః.

పరస్మైపది

I. 1. యాచతి 2. యాచతు 3. అయాచత 4. యాచేత్
5. యాచిష్యతి.
II. 1. యాచ్యతే 2. యాచ్యతామ్ 3. అయాచ్యత 4. యాచ్యేత
5. యాచిష్యతే.
III. 1. యాచిత 2. యాచత్ 3. యాచితుమ్ 4. యాచిత్వా
5. ఉపయాచ్య.

ఆత్మనేపది

I. 1. యాచతే 2. యాచతామ్ 3. అయాచత 4. యాచేత
5. యాచిష్యతే.
II. పరస్మైపది వలె.
III. 2. యాచమాన.
38. యజ్ = దేవపూజాదిషు (పూజించుట. To worship) అనిట్. సకర్మకః.

పరస్మైపది

I. 1. యజతి 2. యజతు 3. అయజత్ 4. యజేత్ 5. యక్ష్యతి.

II. 1. *ఇజ్యతే 2. ఇజ్యతామ్ 3. ఐజ్యత 4. ఇజ్యేత 5. యక్ష్యతే.

III. 1. ఇష్ట 2. యజత్ 3. యష్టుమ్ 4. ఇష్ట్వా 5. సమిజ్య.

ఆత్మనేపది

I. 1. యజతే 2. యజతామ్ 3. అయజత 4. యజేత 5. యక్ష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. యజమాన.

39. ధావ్ = గతి శుద్ధ్యోః (పోవుట. To go; శుద్ధియగుట. To be pure) సేట్, సకర్మకః.

పరస్మైపది

I. 1. ధావతి 2. ధావతు 3. అధావత్ 4. ధావేత్ 5. ధావిష్యతే.

II. 1. ధావ్యతే 2. ధావ్యతామ్ 3. అధావ్యత 4. ధావ్యేత 5. ధావిష్యతే.

III. 1. ధావిత 2. ధావత్ 3. ధావితుమ్ 4. ధావిత్వా 5. ప్రధావ్య.

ఆత్మనేపది

I. 1. ధావతే 2. ధావతామ్ 3. అధావత 4. ధావేత 5. ధావిష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. ధావమాన.

40. వహ్ = ప్రాపణే (తీసికొనిపోవు. To carry) అనిట్. సకర్మకః.

పరస్మైపది

I. 1. వహతి 2. వహతు 3. అవహత్ 4. వహేత్ 5. వక్ష్యతి.

II. 1. ఉహ్యతే 2. ఉహ్యతామ్ 3. ఔహ్యత 4. ఉహ్యేత 5. వక్ష్యతే.

III. 1. ఊఢ 2. వహత్ 3. వోఢుమ్ 4. ఊఢ్వా 5. ప్రోహ్య.

ఆత్మనేపది

I. 1. వహతే 2. వహతామ్ 3. అవహత 4. వహేత 5. వక్ష్యతే.
II. పరస్మైపది వలె. III. 2. ఉహ్యమాన.

(4) దివాదులు

పరస్మైపదులు

41. దివ్ = క్రీడాదౌ (ఆడుట. To sport etc.) సేట్. సకర్మకః.

I. 1. దీవ్యతి	దీవ్యతః	దీవ్యన్తి
2. దీవ్యతు, దీవ్యతాత్	దీవ్యతామ్	దీవ్యన్తు
3. అదీవ్యత్	అదీవ్యతామ్	అదీవ్యన్
4. దీవ్యేత్	దీవ్యేతామ్	దీవ్యేయుః
5. దేవిష్యతి	దేవిష్యతః	దేవిష్యన్తి

(పైన ప్ర. పు. రూపములు చూపబడినవి. మిగిలిన పురుషలలో రూపముల నిట్లే యూహించునది)

II. 1. దీవ్యతే	దీవ్యేతే	దీవ్యన్తే
2. దీవ్యతామ్	దీవ్యేతామ్	దీవ్యన్తామ్
3. అదీవ్యత	అదీవ్యేతామ్	అదీవ్యన్త
4. దీవ్యేత	దీవ్యేయాతామ్	దీవ్యేరన్
5. దేవిష్యతే	దేవిష్యేతే	దేవిష్యన్తే

III. 1. ద్యూత, ద్యూన 2. దీవ్యత్ 3. దేవితుమ్ 4. దేవిత్వా
5. సందీవ్య.

42. నృత్ = గాత్ర విక్షేపే (నృత్యము చేయుట. To dance) సేట్. సకర్మకః.

I. 1. నృత్యతి 2. నృత్యతు 3. అనృత్యత్ 4. నృత్యేత్
5. నర్త్స్యతి.

II. 1. నృత్యతే 2. నృత్యతామ్ 3. అనృత్యత 4. నృత్యేత
5. నర్త్స్యతే.

III. 1. నృత్త 2. నృత్యత్ 3. నర్తితుమ్ 4. నర్తిత్వా 5. ప్రనృత్య.

43. కుప్ = క్రోధే (కోపించుట. To be angry) సేట్. అకర్మకః.

I. 1. కుప్యతి 2. కుప్యతు 3. అకుప్యత్ 4. కుప్యేత్ 5. కోపిష్యతి.

II. భావేప్రయోగః. 1. కుప్యతే 2. కుప్యతామ్ 3. అకుప్యత 4. కుప్యేత 5. కోపిష్యతే.

III. 1. కుపిత 2. కుప్యత్ 3. కోపితుమ్ 4. కోపిత్వా 5. ప్రకుప్య.

44. శమ్ = ఉపశమే. (తగ్గుట. To be calm) సేట్. అకర్మకః.

I. 1. శామ్యతి 2. శామ్యతు 3. అశామ్యత్ 4. శామ్యేత్ 5. శమిష్యతి.

II. భావార్థక (భావే) ప్రయోగము: 1. శామ్యతే 2. శామ్యతామ్ 3. అశామ్యత 4. శామ్యేత 5. శమిష్యతే.

III. 1. శాంత 2. శామ్యత్ 3. శమితుమ్ 4. శమిత్వా, శాన్త్వా 5. నిశామ్య, నిశమ్య.

45. నశ్ = అదర్శనే (కనుపించకుండుట. To be invisible. నశించుట. To perish) వేట్. సకర్మకః.

I. 1. నశ్యతి 2. నశ్యతు 3. అనశ్యత్ 4. నశ్యేత్ 5. నశిష్యతి, నంక్ష్యతి.

II. 1. నశ్యతే 2. నశ్యతామ్ 3. అనశ్యత 4. నశ్యేత 5. నశిష్యతే, నంక్ష్యతే.

III. 1. నష్ట 2. నశ్యత్ 3. నశితుమ్ 4. నశిత్వా 5. వినశ్య.

46. తుష్ = తుష్టౌ (సంతోషించుట. To be pleased) అనిట్. అకర్మకః.

I. 1. తుష్యతి 2. తుష్యతు 3. అతుష్యత్ 4. తుష్యేత్ 5. తోక్ష్యతి.

II. 1. తుష్యతే 2. తుష్యతామ్ 3. అతుష్యత 4. తుష్యేత 5. తోక్ష్యతే.

III. 1. తుష్ట 2. తుష్యత్ 3. తోష్టుమ్ 4. తుష్ట్వా 5. సంతుష్య.

47. పుష్ = పుష్టౌ (బలియుట. To be fat) అనిట్. అకర్మకః.

I. 1. పుష్యతి 2. పుష్యతు 3. అపుష్యత్ 4. పుష్యేత్
5. పోక్ష్యతి.

II. 1. పుష్యతే 2. పుష్యతామ్ 3. అపుష్యత 4. పుష్యేత
5. పోక్ష్యతే.

III. 1. పుష్ట 2. పుష్యత్ 3. పోష్టుమ్ 4. పుష్ట్వా 5. సంపుష్య.

48. శుష్ = శోషణే (శుష్కించుట. To dry) అనిట్. అకర్మకః.

I. 1. శుష్యతి 2. శుష్యతు 3. అశుష్యత్ 4. శుష్యేత్
5. శోక్ష్యతి.

II. భావార్థక రూపములు: 1. శుష్యతే 2. శుష్యతామ్ 3. అశుష్యత
4. శుష్యేత 5. శోక్ష్యతే.

III. 1. శుష్క 2. శుష్యత్ 3. శోష్టుమ్ 4. శుష్ట్వా 5. సంశుష్య.

49. శ్లిష్ = ఆలింగనే (కౌగలించుకొనుట. To embrace) అనిట్.
సకర్మకః.

I. 1. శ్లిష్యతి 2. శ్లిష్యతు 3. అశ్లిష్యత్ 4. శ్లిష్యేత్ 4. శ్లేక్ష్యతి.

II. 1. శ్లిష్యతే 2. శ్లిష్యతామ్ 3. అశ్లిష్యత 4. శ్లిష్యేత
5. శ్లేక్ష్యతే.

III. 1. శ్లిష్ట 2. శ్లిష్యత్ 3. శ్లేష్టుమ్ 4 శ్లిష్ట్వా 5. ఆశ్లిష్య.

ఆత్మనేపదులు

50. యుధ్ = సంప్రహారే (యుద్ధము చేయుట. To fight) అనిట్.
అకర్మకః.

I & II. కర్తృకర్మార్థకరూపములు సమానము:
1. యుధ్యతే 2. యుధ్యతామ్ 3. అయుధ్యత 4. యుధ్యేత
5. యోత్స్యతే.

III. 1. యుద్ధ 2. యుధ్యమాన 3. యోద్ధుమ్ 4. యుద్ధ్వా
5. ప్రయుధ్య.

(6) తుదాదులు

పరస్మైపదులు

51. ప్రచ్ఛ (పృచ్ఛ)=జ్ఞీప్సాయామ్ (తెలియగోరుట. To be eager to know) అనిట్. సకర్మకః.

I. 1. పృచ్ఛతి 2. పృచ్ఛతు 3. అపృచ్ఛత్ 4. పృచ్ఛేత్ 5. ప్రక్ష్యతి.

II. 1. పృచ్ఛ్యతే 2. పృచ్ఛ్యతామ్ 3. అపృచ్ఛ్యత 4. పృచ్ఛ్యేత 5. ప్రక్ష్యతే.

III. 1. పృష్ట 2. పృచ్ఛత్ 3. ప్రష్టుమ్ 4. పృష్ట్వా 5. ఆపృచ్ఛ్య.

52. సృజ్ =విసర్గే (సృజించుట, To create) అనిట్. సకర్మకః.

I. 1. సృజతి 2. సృజతు 3. అసృజత్ 4. సృజేత్ 5. స్రక్ష్యతి.

II. 1. సృజ్యతే 2. సృజ్యతామ్ 3. అసృజ్యత 4. సృజ్యేత 5. స్రక్ష్యతే.

III. 1. సృష్ట 2. సృజత్ 3. స్రష్టుమ్ 4. సృష్ట్వా 5. విసృజ్య.

53. విశ్ =ప్రవేశనే (ప్రవేశించుట. To enter) అనిట్. సకర్మకః.

I. 1. విశతి 2. విశతు 3. అవిశత్ 4. విశేత్ 5. వేక్ష్యతి.

II. 1. విశ్యతే 2. విశ్యతామ్ 3. అవిశ్యత 4. విశ్యేత 5. వేక్ష్యతే.

III 1. విష్ట 2. విశత్ 3. వేష్టుమ్ 4. విష్ట్వా 5. ఆవిశ్య.

54. స్పృశ్ = సంస్పర్శనే (తాకుట. To touch) అనిట్. సకర్మకః

I. 1. స్పృశతి 2. స్పృశతు 3. అస్పృశత్ 4. స్పృశేత్ 5. స్ప్రక్ష్యతి.

II. 1. స్పృశ్యతే 2. స్పృశ్యతామ్ 3. అస్పృశ్యత 4. స్పృశ్యేత 5. స్ప్రక్ష్యతే.

III. 1. స్పృష్ట 2. స్పృశత్ 3. స్ప్రష్టుమ్ 4. స్పృష్ట్వా 5. ఉపస్పృశ్య.

55. ఇష్ (ఇచ్ఛ్) = ఇచ్ఛాయామ్ (కోరుట. To wish) సేట్. సకర్మకః.

I. 1. ఇచ్ఛతి 2. ఇచ్ఛతు 3. ఐచ్ఛత్ 4. ఇచ్ఛేత్ 5. ఏషిష్యతి.

II. 1. ఇష్యతే 2. ఇష్యతామ్ 3. ఐష్యత 4. ఇష్యేత 5. ఏషిష్యతే.

III. 1. ఇష్ట 2. ఇచ్ఛత్ 3. ఏషితుమ్ 4. ఇష్ట్వా 5. సమిష్య.

ఆత్మనేపదులు

56. మృ (మ్రియ్) = ప్రాణత్యాగే (చచ్చుట. To die) అనిట్. అకర్మకః.

[1]I & II. సమానము. I. 5. మరిష్యతి.[2]

1. మ్రియతే 2. మ్రియతామ్ 3. అమ్రియత 4. మ్రియేత 5. మరిష్యతే.

III. 1. మృత 2. మ్రియమాణ 3. మర్తుమ్ 4. మృత్వా 5. అపమృత్య.

57. లజ్జ్ = వ్రీడాయామ్ (సిగ్గుపడుట. To be ashamed of) సేట్. అకర్మకః.

I. 1. లజ్జతే 2. లజ్జతామ్ 3. అలజ్జత 4. లజ్జేత 5. లజ్జిష్యతే.

II. [3]1. లజ్జ్యతే 2. లజ్జ్యతామ్ 3. అలజ్జ్యత 4. లజ్జ్యేత 5. లజ్జిష్యతే.

III. 1. లజ్జిత 2. లజ్జమాన 3. లజ్జితుమ్ 4. లజ్జిత్వా 5. విలజ్జ్య.

---

1. భావేప్రయోగము.

2. ఈ ధాతువునకు లిట్, లుట్, లృట్, లృఙ్ లలో పరస్మైపద రూపములే ఉండును.

3. భావేప్రయోగము.

ఉభయపదులు

58. తుద్ =వ్యథనే (పీడించుట. To afflict) అనిట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. తుదతి 2. తుదతు 3. అతుదత్ 4. తుదేత్ 5. తోత్స్యతి.
II. 1. తుద్యతే 2. తుద్యతామ్ 3. అతుద్యత 4. తుద్యేత 5. తోత్స్యతే.
III. 1. తున్న 2. తుదత్ 3. తోత్తుమ్ 4. తుత్త్వా 5. సంతుద్య.

ఆత్మనేపద రూపములు

I. 1. తుదతే 2. తుదతామ్ 3. అతుదత 4. తుదేత 5. తోత్స్యతే.
II. పరస్మైపది వలె.
III. 2. తుదమాన. మిగిలినవి పరస్మైపది వలె.

59. విద్ =లాభే (లాభపడుట. To gain) అనిట్ (సేట్ కూడ). సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1 విన్దతి 2. విన్దతు 3. అవిన్దత్ 4. విన్దేత్ 5. వేదిష్యతి.
II. 1. విద్యతే 2. విద్యతామ్ 3. అవిద్యత 4. విద్యేత 5. వేదిష్యతే.
III. 1. విత్త, విన్న 2. విదత్ 3. వేత్తుమ్ 4. విదిత్వా 5. సంవిద్య.

ఆత్మనేపద రూపములు

I. 1. విన్దతే 2. విన్దతామ్ 3. అవిన్దత 4. విన్దేత 5. వేదిష్యతే.
II. పరస్మైపది వలె.
III. 2. తుదమాన. మిగిలినవి పరస్మైపది వలె.

60. ముచ్ = మోక్షణే (విడచుట. To leave) అనిట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. ముఞ్చతి 2. ముఞ్చతు 3. అముఞ్చత్ 4. ముఞ్చేత్
5. మోక్ష్యతి.

II. 1. ముచ్యతే 2. ముచ్యతామ్ 3. అముచ్యత 4. ముచ్యేత
5. మోక్ష్యతే.

III. 1. ముక్త 2. ముఞ్చత్ 3. మోక్తుమ్ 4. ముక్త్వా 5. విముచ్య.

ఆత్మనేపద రూపములు

I. 1. ముఞ్చతే 2. ముఞ్చతామ్ 3. అముఞ్చత 4. ముఞ్చేత
5. మోక్ష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. ముఞ్చమాన. మిగిలినవి పరస్మైపది వలె.

(10) చురాదులు (ఉభయపదులు)

61. చుర్ = స్తేయే (దొంగిలించుట. To steal) సేట్. సకర్మకః.

పరస్మైపది రూపములు

I. 1. చోరయతి 2. చోరయతు 3. అచోరయత్ 4. చోరయేత్
5. చోరయిష్యతి.

II. 1. చోర్యతే 2. చోర్యతామ్ 3. అచోర్యత 4. చోర్యేత
5. చోరయిష్యతే.

III. 1. చోరిత 2. చోరయత్ 3. చోరయితుమ్ 4. చోరయిత్వా
5. సంచోర్య

ఆత్మనేపది రూపములు

I. 1. చోరయతే 2. చోరయతామ్ 3. అచోరయత 4. చోరయేత
5 చోరయిష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. చోరయమాణ. మిగిలినవి పరస్మైపది వలె.

62. రచ్ = ప్రతియత్నే (రచించుట. To do) సేట్. సకర్మకః.

పరస్మైపది రూపములు

I. 1. రచయతి 2. రచయతు 3. అరచయత్ 4. రచయేత్
5. రచయిష్యతి.

II. 1. రచ్యతే 2. రచ్యతామ్ 3. అరచ్యత 4. రచ్యేత
5. రచయిష్యతే.

III. 1. రచిత 2. రచయత్ 3. రచయితుమ్ 4. రచయిత్వా
5. విరచ్య.

ఆత్మనేపద రూపములు

I. 1. రచయతే 2. రచయతామ్ 3. అరచయత 4. రచయేత
5. రచయిష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. రచయమాణః. మిగిలినవి పరస్మైపది వలె.

63. పూజ్ = పూజనే (పూజించుట. To worship) సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. పూజయతి 2. పూజయతు 3. అపూజయత్ 4. పూజయేత్
5. పూజయిష్యతి.

II 1. పూజ్యతే 2. పూజ్యతామ్ 3. అపూజ్యత 4. పూజ్యేత
5. పూజయిష్యతే.

III 1. పూజిత 2. పూజయత్ 3. పూజయితుమ్ 4. పూజయిత్వా
5. సంపూజ్య.

ఆత్మనేపద రూపములు

I 1. పూజయతే 2. పూజయతామ్ 3. అపూజయత 4. పూజయేత
5. పూజయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. పూజయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

64. తడ్ (తాడ్) = ఆఘాతే (కొట్టుట. To beat) సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. తాడయతి 2. తాడయతు 3. అతాడయత్ 4. తాడయేత్
5. తాడయిష్యతి.

II 1. తాడ్యతే 2. తాడ్యతామ్ 3. అతాడ్యత 4. తాడ్యేత
5. తాడయిష్యతే.

III 1. తాడిత 2. తాడయత్ 3. తాడయితుమ్ 4. తాడయిత్వా
5. ప్రతాడ్య.

ఆత్మనేపద రూపములు

I 1. తాడయతే 2. తాడయతామ్ 3. అతాడయత 4. తాడయేత
5. తాడయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. తాడయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

65. పీడ్ = అవగాహనే (బాధించుట. To trouble)
సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. పీడయతి 2. పీడయతు 3. అపీడయత్ 4. పీడయేత్
5. పీడయిష్యతి.

II 1. పీడ్యతే 2. పీడ్యతామ్ 3. అపీడ్యత 4. పీడ్యేత 5. పీడయిష్యతే.

III 1. పీడిత 2. పీడయత్ 3. పీడయితుమ్ 4. పీడయిత్వా 5. సంపీడ్య.

ఆత్మనేపద రూపములు

I 1. పీడయతే 2. పీడయతామ్ 3. అపీడయత 4. పీడయేత
5. పీడయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. పీడయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

66. గణ్ = సంఖ్యానే (లెక్కించుట. To count) సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. గణయతి 2. గణయతు 3. అగణయత్ 4. గణయేత్
5. గణయిష్యతి.

II 1. గణ్యతే 2. గణ్యతామ్ 3. అగణ్యత 4. గణ్యేత 5. గణయిష్యతే.

III 1. గణిత 2. గణయత్ 3. గణయితుమ్ 4. గణయిత్వా 5. విగణయ్య.

ఆత్మనేపద రూపములు

I 1. గణయతే 2. గణయతామ్ 3. అగణయత 4. గణయేత
5. గణయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. గణయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

67. చిత్ (చిన్త్) = స్మృత్యామ్ (స్మరించుట. To remember)
సేట్ సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. చిన్తయతి 2. చిన్తయతు 3. అచిన్తయత్ 4. చిన్తయేత్
5. చిన్తయిష్యతి.

II 1. చిన్త్యతే 2. చిన్త్యతామ్ 3. అచిన్త్యత 4. చిన్త్యేత
5. చిన్తయిష్యతే.

III 1. చిన్తిత 2. చిన్తయత్ 3. చిన్తయితుమ్ 4. చిన్తయిత్వా
5. విచింత్య.

ఆత్మనేపద రూపములు

I 1. చిన్తయతే 2. చిన్తయతామ్ 3. అచిన్తయత 4. చిన్తయేత
5. చిన్తయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. చిన్తయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

68. కథ్ = వాక్యప్రబంధే (చెప్పుట. To tell) సేట్ సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. కథయతి 2. కథయతు 3. అకథయత్ 4. కథయేత్
5. కథయిష్యతి.

II 1. కథ్యతే 2. కథ్యతామ్ 3. అకథ్యత 4. కథ్యేత 5. కథయిష్యతే.

III కథిత 2. కథయత్ 3. కథయితుమ్ 4. కథయిత్వా 5. సంకథ్య.

ఆత్మనేపద రూపములు

I 1. కథయతే 1. కథయతామ్ 3. అకథయత 4. కథయేత
5. కథయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. కథయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

69. ఘుష్ = విశబ్దనే (శబ్దముచేయుట. To sound) సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. ఘోషయతి 2. ఘోషయతు 3. అఘోషయత్ 4. ఘోషయేత్
5. ఘోషయిష్యతి.

II 1. ఘుష్యతే 2. ఘుష్యతామ్ 3. అఘుష్యత 4. ఘుష్యేత
5. ఘోషయిష్యతే.

III 1. ఘోషిత 2. ఘోషయన్ 3. ఘోషయితుమ్ 4. ఘోషయిత్వా
5. సంఘోష్య.

ఆత్మనేపద రూపములు

I 1. ఘోషయతే 2. ఘోషయతామ్ 3. అఘోషయత 4. ఘోషయేత
5. ఘోషయిష్యతే.

II పరస్మైపది వలె.

III ఘోషయమాన. మిగిలినవి పరస్మైపది వలె.

70. భూష్ = అలంకారే (అలంకరించుట. To decorate)
సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1. భూషయతి 2. భూషయతు 3. అభూషయత్ 4. భూషయేత్
5. భూషయిష్యతి.

II 1. భూష్యతే 2. భూష్యతామ్ 3. అభూష్యత 4. భూష్యేత
5. భూషయిష్యతే.

III 1. భూషిత 2. భూషయత్ 3. భూషయితుమ్ 4. భూషయిత్వా
5. విభూష్య.

ఆత్మనేపద రూపములు

I 1. భూషయతే 2. భూషయతామ్ 3. అభూషయత 4. భూషయేత
5. భూషయిష్యతే.

II పరస్మైపది వలె.

III 2. భూషయమాణ. మిగిలినవి పరస్మైపది వలె.

మఱికొన్ని ముఖ్య ధాతువులు:—

భ్వాదులు పరస్మైపదులు

71. ఖాద్ = భక్షణే (తినుట. To eat) సేట్. సకర్మకః.

I. 1. ఖాదతి 2. ఖాదతు 3. అఖాదత్ 4. ఖాదేత్ 5. ఖాదిష్యతి.

II. 1. ఖాద్యతే 2. ఖాద్యతామ్ 3. అఖాద్యత 4. ఖాద్యేత 5. ఖాదిష్యతే.

III. 1. ఖాదిత 2. ఖాదత్ 3. ఖాదితుమ్ 4. ఖాదిత్వా 5. ప్రఖాద్య.

72. పఠ్ = వ్యక్తాయాంవాచి (చదువుట. To recite or to read) సేట్. సకర్మకః.

I. 1. పఠతి 2. పఠతు 3. అపఠత్ 4. పఠేత్ 5. పఠిష్యతి.

II. 1. పఠ్యతే 2. పఠ్యతామ్ 3 అపఠ్యత 4. పఠ్యేత 5. పఠిష్యతే.

III. 1. పఠిత 2. పఠత్ 3. పఠితుమ్ 4. పఠిత్వా 5. ప్రపఠ్య.

73. శ్రు = శ్రవణే (వినుట. To hear) అనిట్. సకర్మకః.

I. 1.	శృణోతి	శృణుతః	శృణ్వన్తి
	శృణోషి	శృణుథః	శృణుథ
	శృణోమి	శృణువః } శృణ్వః }	శృణుమః } శృణ్మః }
2.	శృణోతు } శృణుతాత్ }	శృణుతామ్	శృణ్వన్తు
	శృణు } శృణుతాత్ }	శృణుతమ్	శృణుత
	శృణవాని	శృణవావ	శృణవామ
3.	అశృణోత్	అశృణుతామ్	అశృణ్వన్
	అశృణోః	అశృణుతమ్	అశృణుత
	అశృణవమ్	అశృణువ } అశృణ్వ }	అశృణుమ } అశృణ్మ }
4.	శృణుయాత్	శృణుయాతామ్	శృణుయుః
	శృణుయాః	శృణుయాతమ్	శృణుయాత
	శృణుయామ్	శృణుయావ	శృణుయామ

5. శ్రోష్యతి శ్రోష్యతః శ్రోష్యన్తి
శ్రోష్యసి శ్రోష్యథః శ్రోష్యథ
శ్రోష్యామి శ్రోష్యావః శ్రోష్యామః

II. 1. శ్రూయతే 2. శ్రూయతామ్ 3. అశ్రూయత 4. శ్రూయేత
5. శ్రోష్యతే.

III. 1. శ్రుత 2. శృణ్వత్ 3. శ్రోతుమ్ 4. శ్రుత్వా 5. విశ్రుత్య.

ఆత్మనేపదులు

74. ముద్ = హర్షే (సంతోషించుట. To be jolly) సేట్. అకర్మకః.

I. 1. మోదతే 2. మోదతామ్ 3. అమోదత 4. మోదేత
5. మోదిష్యతే.

II. 1. ముద్యతే 2. ముద్యతామ్ 3. అముద్యత 4. ముద్యేత
5. మోదిష్యతే.

III. 1. ముదిత 2. మోదమాన 3. మోదితుమ్ 4. ముదిత్వా
5. ప్రముద్య.

75. రమ్ = క్రీడాయామ్ (ఆడుట. To sport) అనిట్. అకర్మకః.

I. 1. రమతే 2. రమతామ్ 3. అరమత 4. రమేత 5. రంస్యతే.

II. 1. రమ్యతే 2. రమ్యతామ్ 3. అరమ్యత 4. రమ్యేత 5. రంస్యతే.

III. 1. రత 2. రమమాణ 3. రన్తుమ్ 4. రత్వా 5. విరమ్య, విరత్య.

76. ఏధ్ = వృద్ధౌ (పెరుగుట. To prosper) సేట్. అకర్మకః.

I. 1. ఏధతే 2. ఏధతామ్ 3. ఐధత 4. ఏధేత 5. ఏధిష్యతే.

II. భావార్థక రూపములు :
1. ఏధ్యతే 2. ఏధ్యతామ్ 3. ఐధ్యత 4. ఏధ్యేత 5. ఏధిష్యతే.

III. 1. ఏధిత 2. ఏధమాన 3. ఏధితుమ్ 4. ఏధిత్వా 5. సమేధ్య.

ఉభయపది

77. రాజ్ = దీప్తౌ (ప్రకాశించుట. To shine) సేట్. అకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. రాజతి 2. రాజతు 3. అరాజత్ 4. రాజేత్ 5. రాజిష్యతి.

II. 1. రాజ్యతే 2. రాజ్యతామ్ 3. అరాజ్యత 4. రాజ్యేత
5. రాజిష్యతే.

III. 1. రాజిత 2. రాజత్ 3. రాజితుమ్ 4. రాజిత్వా 5. విరాజ్య.

ఆత్మనేపద రూపములు

I. 1. రాజతే 2. రాజతామ్ 3. అరాజత 4. రాజేత 5. రాజిష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. రాజమాన. మిగిలినవి పరస్మైపది వలె.

అదాదులు

పరస్మైపదులు

78. అద్ = భక్షణే (తినుట. To eat) అనిట్. సకర్మకః.

I. 1. అత్తి	అత్తః	అదన్తి
అత్సి	అత్థః	అత్థ
అద్మి	అద్వః	అద్మః
2. అత్తు, అత్తాత్	అత్తామ్	అదన్తు
అద్ధి, అత్తాత్	అత్తమ్	అత్త
అదాని	అదావ	అదామ
3. ఆదత్	ఆత్తామ్	ఆదన్
ఆదః	ఆత్తమ్	ఆత్త
ఆదమ్	ఆద్వ	ఆద్మ

4. అద్యాత్	అద్యాతామ్	అద్యుః
అద్యాః	అద్యాతమ్	అద్యాత
అద్యామ్	అద్యావ	అద్యామ
5. అత్స్యతి	అత్స్యతః	అత్స్యన్తి
అత్స్యసి	అత్స్యథః	అత్స్యథ
అత్స్యామి	అత్స్యావః	అత్స్యామః

II. 1. అద్యతే 2. అద్యతామ్ 3. ఆద్యత 4. అద్యేత 5. అత్స్యతే.

III. 1. జఘ్ధ 2. అదత్ 3. అత్తుమ్ 4. జగ్ధ్వా 5. ప్రజగ్ధ్య.

79. హన్ = హింసాగత్యోః (చంపుట. To kill, వెళ్లుట. To go)
అనిట్. సకర్మకః.

I. 1. హన్తి	హతః	ఘ్నన్తి
హంసి	హథః	హథ
హన్మి	హన్వః	హన్మః
2. హన్తు, హతాత్	హతామ్	ఘ్నన్తు
జహి, హతాత్	హతమ్	హత
హనాని	హనావ	హనామ
3. అహన్	అహతామ్	అఘ్నన్
అహన్	అహతమ్	అహత
అహనమ్	అహన్వ	అహన్మ
4. హన్యాత్	హన్యాతామ్	హన్యుః
హన్యాః	హన్యాతమ్	హన్యాత
హన్యామ్	హన్యావ	హన్యామ
5. హనిష్యతి	హనిష్యతః	హనిష్యన్తి
హనిష్యసి	హనిష్యథః	హనిష్యథ
హనిష్యామి	హనిష్యావః	హనిష్యామః

II. 1. హన్యతే 2. హన్యతామ్ 3. అహన్యత 4. హన్యేత
5. హనిష్యతే, ఘానిష్యతే.

III. 1. హత 2. హనన్ 3. హన్తుమ్ 4. హత్వా 5. నిహత్య.

80. అస్ = భువి (ఉండుట. To be) సేట్. అకర్మకః

I. 1. అస్తి	స్తః	సన్తి
అసి	స్థః	స్థ
అస్మి	స్వః	స్మః
2. అస్తు, స్తాత్	స్తామ్	సన్తు
ఏధి, స్తాత్	స్తమ్	స్త
అసాని	అసావ	అసామ
3. ఆసీత్	ఆస్తామ్	ఆసన్
ఆసీః	ఆస్తమ్	ఆస్త
ఆసమ్	ఆస్వ	ఆస్మ
4. స్యాత్	స్యాతామ్	స్యుః
స్యాః	స్యాతమ్	స్యాత
స్యామ్	స్యావ	స్యామ

5. భవిష్యతి.

II. భావార్థక రూపములు:

1. భూయతే 2. భూయతామ్ 3. అభూయత 4. భూయేత
5. భవిష్యతే భావిష్యతే.

III. 1. భూత 2. భవత్ 3. భవితుమ్ 4. భూత్వా 5. సంభూయ.

ఆత్మనేపదులు

81. ఆస = ఉపవేశనే (కూర్చుండుట. To sit) సేట్. అకర్మకః.

I. 1. ఆస్తే	ఆసాతే	ఆసతే
ఆస్సే	ఆసాథే	ఆద్ధ్వే, ఆధ్వే
ఆసే	ఆస్వహే	ఆస్మహే
2. ఆస్తామ్	ఆసాతామ్	ఆసతామ్
ఆస్స్వ	ఆసాథామ్	ఆద్ధ్వమ్, ఆధ్వమ్
ఆసై	ఆసావహై	ఆసామహై
3. ఆస్త	ఆసాతామ్	ఆసత
ఆస్థాః	ఆసాథామ్	ఆద్ధ్వమ్, ఆధ్వమ్
ఆసి	ఆస్వహి	ఆస్మహి
4. ఆసీత	ఆసీయాతామ్	ఆసీరన్
ఆసీథాః	ఆసీయాథామ్	ఆసీధ్వమ్
ఆసీయ	ఆసీవహి	ఆసీమహి
5. ఆసిష్యతే	ఆసిష్యేతే	ఆసిష్యన్తే
ఆసిష్యసే	ఆసిష్యేథే	ఆసిష్యధ్వే
ఆసిష్యే	ఆసిష్యావహే	ఆసిష్యామహే

భావార్థక రూపములు

II 1. ఆస్యతే 2. ఆస్యతామ్ 3. ఆస్యత 4. ఆస్యేత 5. ఆసిష్యతే.

III 1. ఆసిత 2. ఆసీన 3. ఆసితుమ్ 4. ఆసిత్వా 5. అధ్యాస్య.

82. శీ = స్వప్నే (నిద్రించుట. To sleep) సేట్. అకర్మకః.

I 1. శేతే	శయాతే	శేరతే
శేషే	శయాథే	శేధ్వే
శయే	శేవహే	శేమహే
2. శేతామ్	శయాతామ్	శేరతామ్
శేష్వ	శయాథామ్	శేధ్వమ్
శయై	శయావహై	శయామహై

3.	ఆశేత	ఆశయాతామ్	ఆశేరత
	ఆశేథాః	ఆశయాథామ్	ఆశేధ్వమ్
	ఆశయి	ఆశేవహి	ఆశేమహి
4.	శయీత	శయీయాతామ్	శయీరన్
	శయీథాః	శయీయాథామ్	శయీధ్వమ్
	శయీయ	శయీవహి	శయీమహి
5	శయిష్యతే	శయిష్యేతే	శయిష్యన్తే
	శయిష్యసే	శయిష్యేథే	శయిష్యధ్వే
	శయిష్యే	శయిష్యావహే	శయిష్యామహే

II 1. శయ్యతే 2. శయ్యతామ్ 3. అశయ్యత 4. శయ్యేత
5. శయిష్యతే

III 1. శయిత 2. శయాన 3. శయితుమ్ 4. శయిత్వా 5. సంశయ్య.

ఉభయ పదులు

83. దుహ్ = ప్రపూరణే (పాలు పిదుకుట. To milk)
అనిట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1.	దోగ్ధి	దుగ్ధః	దుహన్తి
	ధోక్షి	దుగ్ధః	దుగ్ధ
	దోహ్మి	దుహ్వః	దుహ్మః
2.	దోగ్ధు, దుగ్ధాత్	దుగ్ధామ్	దుహన్తు
	దుగ్ధి, దుగ్ధాత్	దుగ్ధమ్	దుగ్ధ
	దోహాని	దోహావ	దోహామ
3.	అధోక్, అధోగ్	అదుగ్ధామ్	అదుహన్
	అధోక్, అధోగ్	అదుగ్ధమ్	అదుగ్ధ
	అదోహమ్	అదుహ్వ	అదుహ్మ

4.	దుహ్యాత్	దుహ్యాతామ్	దుహ్యుః
	గుహ్యాః	దుహ్యాతమ్	దుహ్యాత
	దుహ్యామ్	దుహ్యావ	దుహ్యామ
5.	ధోక్ష్యతి	ధోక్ష్యతః	ధోక్ష్యన్తి
	ధోక్ష్యసి	ధోక్ష్యథః	ధోక్ష్యథ
	ధోక్ష్యామి	ధోక్ష్యావః	ధోక్ష్యామః

II 1. దుహ్యతే 2. దుహ్యతామ్ 3. అదుహ్యత 4. దుహ్యేత 5. ధోక్ష్యతే.

III 1. దుగ్ధ 2. దుహత్ 3. దోగ్ధుమ్ 4. దుగ్ధ్వా 5. సందుహ్య.

ఆత్మనేపద రూపములు

I 1.	దుగ్ధే	దుహాతే	దుహతే
	ధుక్షే	దుహాథే	ధుగ్ధ్వే
	దుహే	దుహ్వహే	దుహ్మహే
2.	దుగ్ధామ్	దుహాతామ్	దుహతామ్
	ధుక్ష్వ	దుహాథామ్	ధుగ్ధ్వమ్
	దోహై	దోహావహై	దోహామహై
3.	అదుగ్ధ	అదుహాతామ్	అదుహత
	అదుగ్ధాః	అదుహాథామ్	అదుగ్ధ్వమ్
	అదుహి	అదుహ్వహి	అదుహ్మహి
4.	దుహీత	దుహీయాతామ్	దుహీరన్
	దుహీథాః	దుహీయాథామ్	దుహీధ్వమ్
	దుహీయ	దుహీవహి	దుహీమహి
5.	ధోక్ష్యతే	ధోక్ష్యేతే	ధోక్ష్యన్తే
	ధోక్ష్యసే	ధోక్ష్యేథే	ధోక్ష్యధ్వే
	ధోక్ష్యే	ధోక్ష్యావహే	ధోక్ష్యామహే

II పరస్మైపది వలె.

III 2. దోహామాన. మిగిలినవి పరస్మైపది వలె.

84. బ్రూ = వ్యక్తాయాం వాచి (స్పష్టముగా పలుకుట. To speak clearly) అనిట్. సకర్మకః.

పరస్మైపది రూపములు

I 1.	బ్రవీతి / ఆహ	బ్రూతః / ఆహతుః	బ్రువన్తి / ఆహుః
	బ్రవీషి / ఆత్థ	బ్రూథః / ఆహథుః	బ్రూథ
	బ్రవీమి	బ్రూవః	బ్రూమః
2.	బ్రవీతు / బ్రూతాత్	బ్రూతామ్	బ్రువన్తు
	బ్రూహి / బ్రూతాత్	బ్రూతమ్	బ్రూత
	బ్రవాణి	బ్రవావ	బ్రవామ
3.	అబ్రవీత్	అబ్రూతామ్	అబ్రువన్
	అబ్రవీః	అబ్రూతమ్	అబ్రూత
	అబ్రవమ్	అబ్రూవ	అబ్రూమ
4.	బ్రూయాత్	బ్రూయాతామ్	బ్రూయుః
	బ్రూయాః	బ్రూయాతమ్	బ్రూయాత
	బ్రూయామ్	బ్రూయావ	బ్రూయామ
5.	వక్ష్యతి	వక్ష్యతః	వక్ష్యన్తి
	వక్ష్యసి	వక్ష్యథః	వక్ష్యథ
	వక్ష్యామి	వక్ష్యావః	వక్ష్యామః

II 1. ఉచ్యతే 2. ఉచ్యతామ్ 3. ఔచ్యత 4. ఉచ్యేత 5. వక్ష్యతే.

III 1. ఉక్త 2. బ్రువత్ 3. వక్తుమ్ 4. ఉక్త్వా 5. ప్రోచ్య

ఆత్మనేపద రూపములు

I 1.	బ్రూతే	బ్రువాతే	బ్రువతే
	బ్రూషే	బ్రువాథే	బ్రూధ్వే
	బ్రువే	బ్రూవహే	బ్రూమహే
2.	బ్రూతామ్	బ్రూవాతామ్	బ్రువతామ్
	బ్రూష్వ	బ్రువాథామ్	బ్రూధ్వమ్
	బ్రవై	బ్రవావహై	బ్రవామహై
3.	అబ్రూత	అబ్రువాతామ్	అబ్రువత
	అబ్రూథాః	అబ్రువాథామ్	అబ్రూధ్వమ్
	అబ్రువి	అబ్రూవహి	అబ్రూమహి
4.	బ్రువీత	బ్రువీయాతామ్	బ్రువీరన్
	బ్రువీథాః	బ్రువీయాథామ్	బ్రువీధ్వమ్
	బ్రువీయ	బ్రువీవహి	బ్రువీమహి
5.	వక్ష్యతే	వక్ష్యేతే	వక్ష్యన్తే
	వక్ష్యసే	వక్ష్యేథే	వక్ష్యధ్వే
	వక్ష్యే	వక్ష్యావహే	వక్ష్యామహే

II పరస్మైపది వలె.

III 2. బ్రువాణః. మిగిలిన రూపములు పరస్మైపది వలె.

(3) జుహోత్యాదులు

పరస్మైపదులు

85. హా=త్యాగే (విడచిపెట్టుట. To abandon) అనిట్. సకర్మకః.

I. 1.	జహాతి	జహితః / జహీతః	జహతి

జహాసి	జహిథః జహీథః	జహిథ జహీథ
జహామి	జహివః జహీవః	జహిమః జహీమః
2. జహాతు జహితాత్ జహీతాత్	జహితామ్ జహీతామ్	జహతు
జహాహి జహిహి జహీహి	జహితమ్ జహీతమ్	జహిత జహీత
జహాని	జహావ	జహామ
3. అజహాత్	అజహితామ్ అజహీతామ్	అజహుః
అజహాః	అజహితమ్ అజహీతమ్	అజహిత అజహీత
అజహామ్	అజహివ అజహీవ	అజహిమ అజహీమ
4. జహ్యాత్	జహ్యాతామ్	జహ్యుః
జహ్యాః	జహ్యాతమ్	జహ్యాత
జహ్యామ్	జహ్యావ	జహ్యామ
5. హాస్యతి	హాస్యతః	హాస్యన్తి
హాస్యసి	హాస్యథః	హాస్యథ
హాస్యామి	హాస్యావః	హాస్యామః

II. 1. హీయతే 2. హీయతామ్ 3. అహీయత 4. హీయేత 5. హాస్యతే.

III. 1. హీన 2. జహత్ 3. హాతుమ్ 4. హిత్వా 5. విహాయ.

ఆత్మనేపదులు

86. మా=మాఙ్ శబ్దేచ (కొలచుట. To measure) శబ్దము చేయుట. To sound) అనిట్. సకర్మకః.

I. 1. మిమీతే మిమాతే మిమతే
మిమీషే మిమాథే మిమీధ్వే
మిమే మిమీవహే మిమీమహే

2. మిమీతామ్ మిమాతామ్ మిమతామ్
మిమీష్వ మిమాథామ్ మిమీధ్వమ్
మిమై మిమావహై మిమామహై.

3. అమిమీత అమిమాతామ్ అమిమత
అమిమీథాః అమిమాథామ్ అమిమీధ్వమ్
అమిమి అమిమీవహి అమిమీమహి

4. మిమీత మిమీయాతామ్ మిమీరన్
మిమీథాః మిమీయాధాత్ మిమీధ్వమ్
మిమీయ మిమీవహి మిమీమహి

5. మాస్యతే మాస్యేతే మాస్యన్తే
మాస్యసే మాస్యేథే మాస్యధ్వే
మాస్యే మాస్యావహే మాస్యామహే

II. 1. మీయతే 2. మీయతామ్ 3. అమీయత 4. మీయేత 5. మాస్యతే.

III. 1. మిత 2. మిమాన 3. మాతుమ్ 4. మిత్వా 5. ప్రమాయ.

ఉభయపదులు

87. దా=దాఞ్ (ఇచ్చుట. To give) అనిట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. దదాతి	దత్తః	దదతి
దదాసి	దత్థః	దత్థ
దదామి	దద్వః	దద్మః
2. దదాతు / దత్తాత్	దత్తామ్	దదతు
దేహి / దత్తాత్	దత్తమ్	దత్త
దదాని	దదావ	దదామ
3. అదదాత్	అదత్తామ్	అదదుః
అదదాః	అదత్తమ్	అదత్త
అదదామ్	అదద్వ	అదద్మ
4. దద్యాత్	దద్యాతామ్	దద్యుః
దద్యాః	దద్యాతమ్	దద్యాత
దద్యామ్	దద్యావ	దద్యామ
5. దాస్యతి	దాస్యతః	దాస్యన్తి
దాస్యసి	దాస్యతః	దాస్యథ
దాస్యామి	దాస్యావః	దాస్యామః

II. 1. దీయతే 2. దీయతామ్ 3. అదీయత 4. దీయేత 5. దాస్యతే.

III. 1. దత్త 2. దదత్ 3. దాతుమ్ 4. దత్త్వా 5. ఆదాయ.

ఆత్మనేపద రూపములు

I. 1. దత్తే	దదాతే	దదతే
దత్సే	దదాథే	దద్ధ్వే
దదే	దద్వహే	దద్మహే

2. దత్తామ్	దదాతామ్	దదతామ్
దత్స్వ	దదాథామ్	దద్ధ్వమ్
దదై	దదావహై	దదామహై
3. అదత్త	అదదాతామ్	అదదత
అదత్థాః	అదదాథామ్	అదద్ధ్వమ్
అదది	అదద్వహి	అదద్మహి
4. దదీత	దదీయాతామ్	దదీరన్
దదీథాః	దదీయాథామ్	దదీధ్వమ్
దదీయ	దదీవహి	దదీమహి
5. దాస్యతే	దాస్యేతే	దాస్యన్తే
దాస్యసే	దాస్యేథే	దాస్యధ్వే
దాస్యే	దాస్యావహే	దాస్యామహే

II. పరస్మైపది వలె.

III. 2. దదాన. మిగిలినవి పరస్మైపది వలె.

(4) దివాదులు

ఆత్మనేపదులు

88. జన్ (జా) = ప్రాదుర్భావే (పుట్టుట. To be produced)
సేట్. అకర్మకః.

I. 1. జాయతే 2. జాయతామ్ 3. అజాయత 4. జాయేత
5. జనిష్యతే.

II. భావార్థక రూపములు:
1. జన్యతే 2. జన్యతామ్ 3. అజన్యత 4. జన్యేత 5. జనిష్యతే.

III. 1. జాత 2. జాయమాన 3. జనితుమ్ 4. జనిత్వా 5. సంజాయ.

(5) స్వాదులు

పరస్మైపది

89. శక్ = శక్తౌ (సమర్థుడగుట. To be able) అనిట్. అకర్మకః.

I. 1. శక్నోతి	శక్నుతః	శక్నువన్తి
శక్నోషి	శక్నుథః	శక్నుథ
శక్నోమి	శక్నువః	శక్నుమః
2. శక్నోతు / శక్నుతాత్	శక్నుతామ్	శక్నువన్తు
శక్నుహి / శక్నుతాత్	శక్నుతమ్	శక్నుత
శక్నవాని	శక్నవావ	శక్నవామ
3. అశక్నోత్	అశక్నుతామ్	అశక్నువన్
అశక్నోః	అశక్నుతమ్	అశక్నుత
అశక్నవమ్	అశక్నువ	అశక్నుమ
4. శక్నుయాత్	శక్నుయాతామ్	శక్నుయుః
శక్నుయాః	శక్నుయాతమ్	శక్నుయాత
శక్నుయామ్	శక్నుయావ	శక్నుయామ
5. శక్ష్యతి	శక్ష్యతః	శక్ష్యన్తి
శక్ష్యసి	శక్ష్యథః	శక్ష్యథ
శక్ష్యామి	శక్ష్యావః	శక్ష్యామః

II. భావార్థక రూపములు:

1. శక్యతే 2. శక్యతామ్ 3. అశక్యత 4. శక్యేత 5. శక్ష్యతే.

III. 1. శక్త 2. శక్నువత్ 3. శక్తుమ్ 4. శక్త్వా 5. సంశక్య.

ఉభయపది

90. వృ — వరణే (వరించుట. **To accept**) సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I	1.	వృణోతి	వృణుతః	వృణ్వన్తి
		వృణోషి	వృణుథః	వృణుథ
		వృణోమి	వృణువః }	వృణుమః }
			వృణ్వః }	వృణ్మః }
	2.	వృణోతు }	వృణుతామ్	వృణ్వన్తు
		వృణుతాత్ }		
		వృణు }	వృణుతమ్	వృణుత
		వృణుతాత్ }		
		వృణవాని	వృణవావ	వృణవామ
	3.	అవృణోత్	అవృణుతామ్	అవృణ్వన్
		అవృణోః	అవృణుతమ్	అవృణుత
		అవృణవమ్	అవృణువ }	అవృణుమ }
			అవృణ్వ }	అవృణ్మ }
	4.	వృణుయాత్	వృణుయాతామ్	వృణుయుః
		వృణుయాః	వృణుయాతమ్	వృణుయాత
		వృణుయామ్	వృణుయావ	వృణుయామ
	5.	వరిష్యతి	వరిష్యతః	వరిష్యన్తి
		వరిష్యసి	వరిష్యథః	వరిష్యథ
		వరిష్యామి	వరిష్యావః	వరిష్యామః
		వరీష్యతి	వరీష్యతః	వరీష్యన్తి
		వరీష్యసి	వరీష్యథః	వరీష్యథ
		వరీష్యామి	వరీష్యావః	వరీష్యామః

II 1. వృత 2. వృణ్వాత్ 3. వరితుమ్. వరీతుమ్ 4. వృత్వా
5. నిర్వృత్య.

ఆత్మనేపద రూపములు

I 1.	వృణుతే	వృణ్వాతే	వృణ్వతే
	వృణుషే	వృణ్వాథే	వృణుధ్వే
	వృణ్వే	వృణువహే } వృణ్వహే }	వృణుమహే } వృణ్మహే }
2.	వృణుతామ్	వృణ్వాతామ్	వృణ్వతామ్
	వృణుష్వ	వృణ్వాథామ్	వృణుధ్వమ్
	వృణవై	వృణవావహై	వృణవామహై
3.	అవృణుత	అవృణ్వాతామ్	అవృణ్వత
	అవృణుథాః	అవృణ్వాథామ్	అవృణుధ్వమ్
	అవృణ్వి	అవృణువహి } అవృణ్వహి }	అవృణుమహి అవృణ్మహి
4.	వృణ్వీత	వృణ్వీయాతామ్	వృణ్వీరన్
	వృణ్వీథాః	వృణ్వీయాథామ్	వృణ్వీధ్వమ్
	వృణ్వీయ	వృణ్వీవహి	వృణ్వీమహి

5. వరిష్యతే - వరీష్యతే

II పరస్మైపది వలె.

III 2. వృణాన. మిగిలినవి పరస్మైపది వలె.

(6) తుదాదులు

పరస్మైపది

91. లిఖ్ = అక్షరవిన్యాసే (వ్రాయుట. To write) సేట్. సకర్మకః.

I 1. లిఖతి 2. లిఖతు 3. అలిఖత్ 4. లిఖేత్ 5. లేఖిష్యతి.

II 1. లిఖ్యతే 2. లిఖ్యతామ్ 3. అలిఖ్యత 4. లిఖ్యేత 5. లేఖిష్యతే.

III 1. లిఖిత 2. లిఖత్ 3. లేఖితుమ్ 4. లిఖిత్వా 5. విలిఖ్య.

(7) రుధాదులు

పరస్మైపది

92. పిష్ = సంచూర్ణనే (పిండిచేయుట. To grind)
అనిట్. సకర్మకః.

I 1.	పినష్టి	పింష్టః	పింషన్తి
	పినక్షి	పింష్ఠః	పింష
	పినష్మి	పింష్వః	పింష్మః
2.	పినష్టు, పింష్టాత్	పింష్టామ్	పింషన్తు
	పిణ్డ్ఢి, పిణ్ఢి, పింష్టాత్	పింష్టమ్	పింష్ట
	పినషాని	పినషావ	పినషామ
3.	అపినత్	అపింష్టామ్	అపింషన్
	అపినః	అపింష్టమ్	అపింష్ట
	అపినషమ్	అపింష్వ	అపింష్మ
4.	పింష్యాత్	పింష్యాతామ్	పింష్యుః
	పింష్యాః	పింష్యాతమ్	పింష్యాత
	పింష్యామ్	పింష్యావ	పింష్యామ
5.	పేక్ష్యతి	పేక్ష్యతః	పేక్ష్యన్తి
	పేక్ష్యసి	పేక్ష్యథః	పేక్ష్యథ
	పేక్ష్యామి	పేక్ష్యావః	పేక్ష్యామః

II 1. పిష్యతే 2. పిష్యతామ్ 3. అపిష్యత 4. పిష్యేత 5. పేక్ష్యతే.

III 1. పిష్ట 2. పింషత్ 3. పేష్టుమ్ 4. పిష్ట్వా 5. నిష్పిష్య.

ఆత్మనేపది

93. ఇన్ధ్ = దీప్తౌ (ప్రకాశించు. To shine) సేట్. అకర్మకః.

I 1.	ఇన్ధే	ఇన్ధాతే	ఇన్ధతే
	ఇన్త్సే	ఇన్ధాథే	ఇన్ద్ధ్వే
	ఇన్ధే	ఇన్ధ్వహే	ఇన్ధ్మహే
2.	ఇన్ద్ధామ్	ఇన్ధాతామ్	ఇన్ధతామ్
	ఇన్త్స్వ	ఇన్ధాథామ్	ఇన్ద్ధ్వమ్
	ఇనధై	ఇనధావహై	ఇనధామహై
3.	ఐన్ధ	ఐన్ధాతామ్	ఐన్ధత
	ఐన్ద్ధాః	ఐన్ధాథామ్	ఐన్ధ్వమ్,
	ఐన్ధి	ఐన్ధ్వహి	ఐన్ధ్మహి
4.	ఇన్ధీత	ఇన్ధీయాతామ్	ఇన్ధీరన్
	ఇన్ధీథాః	ఇన్ధీయాథామ్	ఇన్ధీధ్వమ్
	ఇన్ధీయ	ఇన్ధీవహి	ఇన్ధీమహి
5.	ఇన్ధిష్యతే	ఇన్ధిష్యేతే	ఇన్ధిష్యన్తే
	ఇన్ధిష్యసే	ఇన్ధిష్యేథే	ఇన్ధిష్యధ్వే
	ఇన్ధిష్యే	ఇన్ధిష్యావహే	ఇన్ధిష్యామహే

II భావార్థక రూపములు:

1. ఇధ్యతే 2. ఇధ్యతామ్ 3. ఐధ్యత 4. ఇధ్యేత 5. ఇన్ధిష్యతే,

III 1. ఇద్ధ 2. ఇన్ధాన 3. ఇన్ధితుమ్ 4. ఇన్ధిత్వా 5. సమిధ్య.

ఉభయపది

94. భిద్ = విదారణే (చీల్చుట. To tear) అనిట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1.	భినత్తి	భిన్తః	భిన్దన్తి

ఉభయపది

96. కృ = కరణే (చేయుట. To do) అనిట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I 1.	కరోతి	కురుతః	కుర్వన్తి
	కరోషి	కురుథః	కురుథ
	కరోమి	కుర్వః	కుర్మః
2.	కరోతు, కురుతాత్	కురుతామ్	కుర్వన్తు
	కురు, కురుతాత్	కురుతమ్	కురుత
	కరవాణి	కరవావ	కరవామ
3.	అకరోత్	అకురుతామ్	అకుర్వన్
	అకరోః	అకురుతమ్	అకురుత
	అకరవమ్	అకుర్వ	అకుర్మ
4.	కుర్యాత్	కుర్యాతామ్	కుర్యుః
	కుర్యాః	కుర్యాతమ్	కుర్యాత
	కుర్యామ్	కుర్యావ	కుర్యామ
5.	కరిష్యతి		

II 1. క్రియతే 2. క్రియతామ్ 3. అక్రియత 4. క్రియేత 5. కరిష్యతే.

III 1. కృత 2. కుర్వత్ 3. కర్తుమ్ 4. కృత్వా 5. ప్రకృత్య.

ఆత్మనేపద రూపములు

I 1.	కురుతే	కుర్వాతే	కుర్వతే
	కురుషే	కుర్వాథే	కురుధ్వే
	కుర్వే	కుర్వహే	కుర్మహే
2.	కురుతామ్	కుర్వాతామ్	కుర్వతామ్
	కురుష్వ	కుర్వాథామ్	కురుధ్వమ్
	కరవై	కరవావహై	కరవామహై

3. అకురుత	అకుర్వాతామ్	అకుర్వత
అకురుథాః	అకుర్వాథామ్	అకురుధ్వమ్
అకుర్వి	అకుర్వహి	అకుర్మహి
4. కుర్వీత	కుర్వీయాతామ్	కుర్వీరన్
కుర్వీథాః	కుర్వీయాథామ్	కుర్వీధ్వమ్
కుర్వీయ	కుర్వీవహి	కుర్వీమహి

5. కరిష్యతే

II పరస్మైపది వలె.

III 2. కుర్వాణ. మిగిలినవి పరస్మైపది వలె.

(9) క్ర్యాదులు

పరస్మైపది

97. జ్ఞా (జాన్) = అవబోధనే (తెలిసికొనుట. To know) అనిట్. సకర్మకః.

I. 1. జానాతి	జానీతః	జానన్తి
జానాసి	జానీథః	జానీథ
జానామి	జానీవః	జానీమః
2. జానాతు, జానీతాత్	జానీతామ్	జానన్తు
జానీహి, జానీతాత్	జానీతమ్	జానీత
జానాని	జానావ	జానామ
3. అజానాత్	అజానీతామ్	అజానన్
అజానాః	అజానీతమ్	అజానీత
అజానామ్	అజానీవ	అజానీమ
4. జానీయాత్	జానీయాతామ్	జానీయుః
జానీయాః	జానీయాతమ్	జానీయాత
జానీయామ్	జానీయావ	జానీయామ

5. జ్ఞాస్యతి.

II. 1. జ్ఞాయతే 2. జ్ఞాయతామ్ 3. అజ్ఞాయత 4. జ్ఞాయేత
5. జ్ఞాస్యతే.

III. 1. జ్ఞాత 2. జానత్ 3. జ్ఞాతుమ్ 4. జ్ఞాత్వా 5. విజ్ఞాయ.

ఉభయపదులు

98. క్రీ = ద్రవ్యవినిమయే (కొనుట. To purchase) అనిట్.
సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. క్రీణాతి 2. క్రీణాతు 3. అక్రీణాత్ 4. క్రీణీయాత్
5. క్రేష్యతి.

II. 1. క్రీయతే 2. క్రీయతామ్ 3. అక్రీయత 4. క్రీయేత
5. క్రేష్యతే.

III. 1. క్రీత 2. క్రీణత్ 3. క్రేతుమ్ 4. క్రీత్వా 5. విక్రీయ.

ఆత్మనేపద రూపములు

I. 1.	క్రీణీతే	క్రీణాతే	క్రీణతే
	క్రీణీషే	క్రీణాథే	క్రీణీధ్వే
	క్రీణే	క్రీణీవహే	క్రీణీమహే
2.	క్రీణీతామ్	క్రీణాతామ్	క్రీణతామ్
	క్రీణీష్వ	క్రీణాథామ్	క్రీణీధ్వమ్
	క్రీణై	క్రీణావహై	క్రీణామహై
3.	అక్రీణీత	అక్రీణాతామ్	అక్రీణత
	అక్రీణీథాః	అక్రీణాథామ్	అక్రీణీధ్వమ్
	అక్రీణి	అక్రీణీవహి	అక్రీణీమహి
4.	క్రీణీత	క్రీణీయాతామ్	క్రీణీరన్
	క్రీణీథాః	క్రీణీయాథామ్	క్రీణీధ్వమ్
	క్రీణీయ	క్రీణీవహి	క్రీణీమహి

5. క్రేష్యతే

II. పరస్మైపదివలె.

III. 2. క్రీణాన. మిగిలినది పరస్మైపది వలె.

99. శ్రీ = పాకే (వండుట. To cook) సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. శ్రీణాతి 2. శ్రీణాతు 3. అశ్రీణాత్ 4. శ్రీణీయాత్
5. శ్రేష్యతి.

II. 1. శ్రీయతే 2. శ్రీయతామ్ 3. అశ్రీయత 4. శ్రీయేత
5. శ్రేష్యతే.

III. 1. శ్రీత 2. శ్రీణత్ 3. శ్రేతుమ్ 4. శ్రీత్వా 5. సంశ్రీయ.

ఆత్మనేపద రూపములు

I. 1. శ్రీణీతే 2. శ్రీణీతామ్ 3. అశ్రీణీత 4. శ్రీణీత 5. శ్రేష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. శ్రీణాన. మిగిలినవి పరస్మైపది వలె.

100. గ్రహ్ = ఉపాదానే (తీసికొనుట. To take, To accept)
సేట్. సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. గృహ్ణాతి 2. గృహ్ణాతు 3. అగృహ్ణాత్ 4. గృహ్ణీయాత్
5. గ్రహీష్యతి.

II. గృహ్యతే 2. గృహ్యతామ్ 3. అగృహ్యత 4. గృహ్యేత
5. గ్రహీష్యతి.

III. 1. గృహీత 2. గృహ్ణత్ 3. గ్రహీతుమ్ 4. గృహీత్వా
5. సంగృహ్య.

ఆత్మనేపద రూపములు

I. 1. గృహ్ణీతే 2. గృహ్ణీతామ్ 3. అగృహ్ణీత 4. గృహ్ణీత
5. గ్రహీష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. గృహ్ణాన. మిగిలినవి పరస్మైపది వలె.

101. పూ (పు) = పవనే (పవిత్రము చేయుట. To purify) సేట్.
సకర్మకః.

పరస్మైపద రూపములు

I. 1. పునాతి 2. పునాతు 3. అపునాత్ 4. పునీయాత్
5. పవిష్యతి.

II. 1. పూయతే 2. పూయతామ్ 3. అపూయత 4. పూయేత
5. పవిష్యతే.

III. 1. పూత 2. పునత్ 3. పవితుమ్ 4. పూత్వా 5. ప్రపూయ.

ఆత్మనేపద రూపములు

I. 1. పునీతే 2. పునీతామ్ 3. అపునీత 4. పునీత 5. పవిష్యతే.

II. పరస్మైపది వలె.

III. 2. పునాన. మిగిలినవి పరస్మైపది వలె.

చురాదులు

ఆత్మనేపది

102. అర్థ్ = ఉపయాచ్ఞాయామ్ (యాచించుట. To beg) సేట్.
సకర్మకః.

I. 1. అర్థయతే 2. అర్థయతామ్ 3. ఆర్థయత 4. అర్థయేత
5. అర్థయిష్యతే.

II. 1. అర్థ్యతే 2. అర్థ్యతామ్ 3. ఆర్థ్యత 4. అర్థ్యేత
5. అర్థయిష్యతే.

III. 1. అర్థిత 2. అర్థయత్ 3. అర్థయితుమ్ 4. అర్థయిత్వా
5. సమర్థ్య.

కొన్ని క్త ప్రత్యయాంత రూపములు

1. అస్ (దివాది) = విసరుట	అస్త
2. ఆప్ = పొందుట	ఆప్త
3. కమ్ = కోరుట, ప్రేమించుట	కాన్త
4. కృష్ = గీయుట, దున్నుట	కృష్ట
5. క్రమ్ = పోవుట	క్రాన్త
6. క్రుధ్ = కోపించుట	క్రుద్ధ
7. క్లమ్ = వాడుట	క్లాన్త
8. క్షమ్ = సహించుట	క్షాన్త
9. క్షుభ్ = అలజడిపడుట	క్షుబ్ధ
10. ఖన్ = త్రవ్వుట	ఖాత
11. గమ్ = వెళ్లుట	గత
12. గుహ్ = దాగుట	గూఢ
13. జన్ = పుట్టుట	జాత
14. తుష్ = తృప్తినందుట	తుష్ట
15. త్యజ్ = విడచుట	త్యక్త
16. దహ్ = తగులబెట్టుట	దగ్ధ
17. దిశ్ = చూపుట	దిష్ట
18. దుష్ = చెడగొట్టబడుట	దుష్ట
19. దృశ్ = చూచుట	దృష్ట
20. ధా = ఉంచుట, భరించుట	హిత
21. ధృష్ = గర్వించుట, సాహసించుట	ధృష్ట
22. నమ్ = వంగుట	నత
23. నశ్ = చెడుట	నష్ట
24. పచ్ = వండుట	పక్వ
25. పద్ = వెళ్లుట	పన్న

26. పుష్ = బలియుట	పుష్ట
27. ప్రచ్ఛ్ = అడుగుట	పృష్ట
28. బన్ధ్ = కట్టుట	బద్ధ
29. భజ్ = సేవించుట	భక్త
30. భుజ్ = తినుట	భుక్త
31. మన్ = తలచుట	మత
32. మస్జ్ = మునుగుట	మగ్న
33. ముచ్ = విడచుట	ముక్త
34. ముహ్ = అవివేకమునందుట	ముగ్ధ, మూఢ
35. మృ = చచ్చుట	మృత
36. యజ్ = పూజించుట	ఇష్ట
37. యుజ్ = కలియుట	యుక్త
38. రభ్ = వ్యాపృతుడగుట	రబ్ధ
39. రమ్ = క్రీడించుట	రత
40. రుహ్ = పెరుగుట	రూఢ
41. లభ్ = పొందుట	లబ్ధ
42. లుభ్ = అమితముగ కోరుట	లుబ్ధ
43. వచ్ = మాటలాడుట	ఉక్త
44. వద్ = మాటలాడుట	ఉదిత
45. వప్ = నాటుట	ఉప్త
46. వహ్ = మోయుట	ఊఢ
47. విశ్ = ప్రవేశించుట	విష్ట
48. వృత్ = ఉండుట	వృత్త
49. శంస్ = మెచ్చుకొనుట	శస్త
50. శమ్ = తగ్గుట	శాన్త
51. శ్లిష్ = కౌగలించుకొనుట	శ్లిష్ట
52. సహ్ = సహించుట	సోఢ

53. సృజ్ = పుట్టించుట సృష్ట
54. సృజ్ = విడచుట సృష్ట
55. స్పృశ్ = తాకుట స్పృష్ట
56. హన్ = చంపుట హత

సమాసములు

సారభూతమగు నర్థమును జెప్పునది వృత్తి. వృత్తిలోని యర్థమును దెలియజేయు వాక్యము విగ్రహము. సమాసములు-ఏకశేష-తద్ధిత-కృత్-సనాద్యన్త ధాతువృత్తు లని వృత్తు లైదువిధములు. అందు మిగిలిపోవు ననేక పదములుగలదియు, సమర్థమగు నాశ్రయముగలదియు-సమాసవృత్తి. సమాసమన ఏకీకరణరూపమగు సంశ్లేషము. 'సమస్యతే అనేకం పదమితి సమాసః' అనేక పదములిచట నొకటిగా సంశ్లేషము నందుచున్నవి గనుక సమాస మనబడుచున్నది.

ఈ సమాసము సామాన్యముగ రెండువిధములై యున్నది- 1. నిత్య సమాసము, 2. అనిత్య సమాసము. అవిగ్రహముగాని అస్వపదవిగ్రహము గాని నిత్యసమాసము. మిగిలినది అనిత్యసమాసము.

ప్రాయికముగ నవ్యయీభావము పూర్వపదార్థప్రధానము. తత్పురుష ముత్తరపదార్థ ప్రధానము: బహువ్రీహి యన్యపదార్థ ప్రధానము; ద్వన్ద్వ ముభయపదార్థప్రధానము, ఉన్మత్తగంగమ్-ఆయలీగవమ్ మొ॥ నవ్యయీ భావసమాసమునందును, అతిమాలః-అర్ధపిప్పలీ మొ॥ తత్పురుష సమాసము నందును- పఞ్చషాః-ద్విత్రాః మొ॥ బహువ్రీహి సమాసమునందును, దన్తోష్ఠం-పాణిపాదమ్ మొ॥ ద్వన్ద్వసమాసమునందును ఆయాలక్షణములు లేవు గనుక లక్షణాన్తరము లున్నవిగనుకను ఇచట ప్రాయికముగ నని చెప్పబడినది.

(2) అవ్యయీభావ సమాసము

ఇది సామాన్యముగ పూర్వపదార్థము ప్రధానముగ గలదియు, అవ్యయముకూడ నైయున్నది. ఇది మూడు రకములు:—1. అవ్యయరహితము, 2. అవ్యయపూర్వపదము, 3. అవ్యయోత్తరపదము.

I. అవ్యయరహితావ్యయీభావసమాసము:—

1. గఙ్గాయాః పారే = పారేగఙ్గమ్ = గంగానది యావలియొడ్డు.
2. గఙ్గాయాః మధ్యే = మధ్యేగఙ్గమ్ = గంగానది మధ్యభాగము
3. ఉన్మత్తా గఙ్గా యస్మిన్ దేశే తత్ = ఉన్మత్తగఙ్గమ్=గంగ యురకలు వేయుచుండు ప్రదేశము.
4. తిష్ఠన్తి గావో యస్మిన్ కాలే సః=తిష్ఠద్గు=పాలుపితుకు సమయము.
5. ఆయాన్తి గావో యస్మిన్ తదాయతీగవమ్ = గోవులు వచ్చు సమయము.

II. అవ్యయపూర్వపదావ్యయీభావ సమాసము:—

1. దిశోర్మధ్యే = అపదిశమ్ = దిక్కుల మధ్యభాగము
2. హరౌ = అధిహరి = విష్ణువునందు
3. కృష్ణస్య సమీపం = ఉపకృష్ణమ్ = కృష్ణునివద్ద
4. మద్రాణాం సమృద్ధిః=సుమద్రమ్=మద్రదేశీయుల సమృద్ధి
5. యవనానాం వ్యృద్ధిః=దుర్యవనమ్=యవనుల సంపదభావము
6. మక్షికాణా మభావః = నిర్మక్షికమ్, ఈగలు లేకపోవుట (నిశ్శేషముగ)
7. విష్ణోః పశ్చాత్ = అనువిష్ణు = విష్ణువు తరువాత
8. రూపస్య తుల్యమ్ = అనురూపమ్ = రూపమునకు తగినది
9. వృక్షం వృక్షం = ప్రతివృక్షమ్ = ప్రతియొక్క వృక్షమును
10. శక్తిమనతిక్రమ్య = యథాశక్తి = శక్తి నతిక్రమించక
11. హరేః సాదృశ్యం = సహరి = విష్ణువు పోలిక

12. జ్యేష్ఠస్య అనుపూర్వ్యేణ ఇతి = అనుజ్యేష్ఠమ్ = జ్యేష్ఠుని వెంట
13. చక్రేణ యుగపత్ = సచక్రమ్ = చక్రముతోకూడ
14. సదృశః సఖ్యా = ససఖి = సఖిసాదృశ్యముగల
15. క్షత్రాణాం సంపత్తిః=సక్షత్రమ్ = క్షత్రియులకు యోగ్యమగు పని
16. ఋద్ధేః ఆధిక్యం = సమృద్ధిః = ధనాధిక్యము
17. తృణమ ప్యపరిత్యజ్య = సతృణమ్ = గడ్డిపోచనుకూడ వదలక
18. రామాయణపర్యన్తం = సరామాయణమ్ = రామాయణమువఱకు
19. యావన్తఃశ్లోకాః = యావచ్ఛ్లోకమ్=శ్లోకము లెన్నిగలవో(యన్ని)
20. వనాత్ బహిః = బహిర్వనమ్ = వనబహిఃప్రదేశము
21. వనాత్ ప్రాక్ = ప్రాగ్వనమ్ = వనమునకు ముందు
22. బాలాన్ అభివ్యాప్య = ఆబాలమ్ = పిల్లలవఱకు
23. అగ్ని ప్రతి = ప్రత్యగ్ని = అగ్ని కభిముఖముగ
24. అపవిష్ణోః = అపవిష్ణు = విష్ణువును విడచి (సంసారబంధము)
25. పరివిష్ణోః = పరివిష్ణు = విష్ణువు చుట్టును
26. ముక్తిం వినా = ఆముక్తి, మోక్షమునకు పూర్వమువఱకు(సంసారము)

III. అవ్యయోత్తరపదావ్యయీభావ సమాసము—

1. శాకస్య లేశః = శాకప్రతి = కొంచెముకూర
2. అక్షేణ విపరీతం వృత్తం = అక్షపరి=పాచిక తిరుగబడినందున ఆట చెడినది

* అవ్యయం విభక్తి - సమీప-సమృద్ధి - వ్యృద్ధి - అర్థాభావ - అత్యయ-సంప్రతి - శబ్దప్రాదుర్భావ-పశ్చాత్ - యథా - ఆనుపూర్వ్య - యౌగపద్య - సాదృశ్య - సంపత్తి - సాకల్య - అన్తవచనేషు - [అష్టా: 2-1-6]

(2) తత్పురుష సమాసము

ఇది సామాన్యముగ ఉత్తరపదార్థ ప్రధానము. ఇది ప్రధానముగ 1. వ్యధికరణ తత్పురుషము, 2. సమానాధికరణ తత్పురుషమని రెండు

విధములు. అందు వ్యధికరణతత్పురుష మీాక్రింది విధముగ పదకొండు విధములు. 1. ప్రథమా తత్పురుషము, 2. ద్వితీయా తత్పురుషము, 3. తృతీయా తత్పురుషము, 4. చతుర్థీ తత్పురుషము, 5. పఞ్చమీా తత్పురుషము, 6. షష్ఠీ తత్పురుషము, 7. సప్తమీా తత్పురుషము, 8. నఞ్ తత్పురుషము, 9. ప్రాది సమానము, 10. ఉపపద సమానము, 11. మయూార వ్యంసకాదిసమాసము.

I. ప్రథమా తత్పురుషము.—

1. మాసో జాతస్య = మాసజాతః = నెలక్రింద పుట్టినవాడు

2. అర్ధం పిప్పల్యాః = అర్ధపిప్పలీ = పిప్పలిలో సగము

ఇది ఏకదేశ సమాసమనియు ప్రామాణికుల యభిప్రాయము. పాణిని ద్వితీయాది తత్పురుషములవలె దీనికి ప్రథమా తత్పురుషమని నిర్దేశము చేయలేదు.

II. ద్వితీయా తత్పురుషము.—

1. కృష్ణం శ్రితః = కృష్ణశ్రితః = కృష్ణునాశ్రయించినవాడు.

2. గ్రామం గతః = గ్రామగతః = గ్రామమునుగూర్చి వెళ్ళినవాడు.

III. తృతీయా తత్పురుషము.—

1. శఙ్కులయా ఖండః = శఙ్కులాఖండః = శఙ్కులయను ఆయుధముచేనైన ముక్క.

2. ధాన్యేనార్థః = ధాన్యార్థః = ధాన్యముచేనైన ధనము.

3. మాసేన పూర్వః = మాసపూర్వః = ఒక నెల ముందువాడు.

4. మాసేన అవరః = మాసావరః = ఒకనెల చిన్నవాడు.

IV. చతుర్థీ తత్పురుషము.—

1. కుండలాయ హిరణ్యం = కుండలహిరణ్యమ్ = కుండలముల కొఱకు బంగారము.

2. గవేభ్యః హితమ్ = గోహితమ్ = గోవులకొఱకు హితము.

V. పఞ్చమీ తత్పురుషము.—

1. చోరాత్ భయమ్ = చోరభయమ్ = దొంగలవలని భయము.
2. వృకాత్ భీతః=వృకభీతః=తోడేలువలన భయపడినవాడు.
3. జలాత్ జాతం = జలజాతమ్ = నీటినుండి పుట్టినది (పద్మము).

VI. షష్ఠీ తత్పురుషము:—

1. రాజ్ఞః పురుషః = రాజపురుషః = రాజుయొక్క మనిషి
2. దేవానాం పూజకః = దేవపూజకః = వేల్పుల ప్రెుక్కువాడు
3. దన్తానాం రాజా = రాజదన్తః=దన్తములలో శ్రేష్ఠము
4. హంసానాం రాజా = రాజహంసః = హంసలలో శ్రేష్ఠము

VII. సప్తమీ తత్పురుషము·—

1. అక్షేషు శౌండః = అక్షశౌండః = పాచికలలో నేర్పరి
2. స్థాల్యాం పక్వః = స్థాలీపక్వః = స్థాలిలో వండబడినది
3. ఆతపే శుష్కః = ఆతపశుష్కః = ఎండలో నెండినది
4. తీర్థే ధ్వాంక్ష ఇవ = తీర్థధ్వాంక్షః = ధ్వాంక్ష మన కాకి. తీర్థమున కాకివలె ఎవడు చిరకాలము గురుకులమున నుండడో వాడు.

VIII. నఞ్ తత్పురుషము:—

1. సందేహాస్య అభావః = అసన్దేహః = సందేహాభావము.
2. అశ్వభిన్నః=అనశ్వః = గుఱ్ఱము కానిది.
3. అల్పం ఉదరం = అనుదరమ్ = సన్నని పొట్ట.
4. సురవిరోధినః = అసురాః = దేవశత్రువులు

IX. ప్రాది సమాసము:—

1. ప్రగతః ఆచార్యః = ప్రాచార్యః = ప్రధానాచార్యుడు
2. అతిక్రాన్తః మాలాం = అతిమాలః = మాల నతిక్రమించినవాడు
3. అపకృష్టః కోకిలయా=అవకోకిలః = కోకిలచే పిలవబడినవాడు

4. పరిగ్లానః అధ్యయనాయ = పర్యధ్యయనః = అధ్యయనము కొఱకు అలసినవాడు
5. శోభనః పురుషః = సుపురుషః = మంచిపురుషుడు
6. కుత్సితో రాజా = కింరాజా = రక్షింపని (నీచుడగు) రాజు
7. కుత్సితః పురుషః=కాపురుషః=దుష్టుడగు పురుషుడు
8. కుత్సిత మన్నం = కదన్నమ్ = చెడిన అన్నము.

X. ఉపపదసమాసము:—

1. కుంభం కరోతీతి = కుంభకారః = కుంభముల చేయువాడు
2. జలాజ్జాతమ్ = జలజమ్=నీటినుండి పుట్టినది (పద్మము)
3. మన్దురాయాం జాతఇతి = మన్దురజః = అశ్వశాలలో పుట్టినది
4. అగ్రే భుక్త్వా = అగ్రేభోజమ్ = ముందు తిని

XI. మయూరవ్యంసకాది సమాసము:—

ఇది 1. సుబన్త సమాసము, 2. తిఙన్త సమాసమని, రెండు విధములు.

I. సుబన్త సమాసము —

1. వ్యంసకశ్చ అసౌ మయూరశ్చ=మయూరవ్యంసకః = దుష్టమగు నెమలి.
2. ఉదక్చ అవాక్చ = ఉచ్చావచమ్ = బహుప్రకారములు గలది.
3. నిశ్చితంచప్రచితంచ = నిశ్చప్రచమ్ = నిశ్చయింపబడి ప్రచార మొనర్పబడినది.
4. నాస్తి కిఞ్చన యస్యసః = అకిఞ్చనః = ఏమియు లేనివాడు
5. నాస్తి కుతో భయం యస్య సః = అకుతోభయః = ఎవరన్నను భయం లేనివాడు.
6. అన్యో రాజా = రాజాన్తరమ్ = వేఱొక రేడు
7. చిదేవ = చిన్మాత్రమ్ = జ్ఞానము.

II. త్రిజస్తసమాసము = ఇది రెండు విధములు:—1. క్రియాపూర్వపదము, 2. క్రియోభయపదము.

I. క్రియాపూర్వపదము:— జహి జోడం జహి జోడ మితి అభీక్ష్ణ్యేన య ఆహ సః = జహిజోడః = 'విడువుము జోడుని' 'విడువుము జోడుని' అని మాటి మాటికి అనువాడు. 2. జహిసింహః— మొ॥

II. క్రియోభయపదము:—

1. ఖాదత మోదత తేతి యస్యాం క్రియాయాం సా = ఖాదతమోదతా = ఏ పనిలో 'తినుడు సంతోషించుడు' అని యుండునో యది. 2. ఏహీడ మితి యస్మిన్ కర్మణి తత్ = ఏహీడమ్ — రమ్ము ప్రార్థించుచున్నానని దేనిలో చెప్పబడునో యది.

ఇది వ్యధికరణ తత్పురుషము.

సమానాధికరణ తత్పురుషము:— 1. కర్మధారయము, 2. ద్విగువని రెండువిధములు.

(4) కర్మధారయ సమాసము

కర్మధారయ సమాసము తొమ్మిది విధములు:—1. విశేషణ పూర్వ పదము, 2. విశేష్యపూర్వపదము, 3. విశేషణోభయపదము, 4. ఉప మాన పూర్వపదము, 5. ఉపమానోత్తర పదము, 6. సంభావనా పూర్వ పదము, 7. అవధారణాపూర్వపదము, 8. భిన్నపూర్వపదము, 9. లుప్త మధ్యమ పదము.

I. విశేషణపూర్వపదకర్మధారయము:—

1. నీలశ్చాసౌ ఘటశ్చ = నీలఘటః = నల్లని కుండ
2. నీలంచ తదుత్పలం చ = నీలోత్పలం = నల్లని కలువ

II. విశేష్యపూర్వపదకర్మధారయము.—

1. వైయాకరణశ్చాసౌ ఖసూచిశ్చ = వైయాకరణ ఖసూచిః = ఆకసముజూచు వ్యాకరణశాస్త్రజ్ఞుడు.

2. మీమాంసక శ్చాసౌ దుర్దురూటశ్చ=మీమాంసక దుర్దురూటః=
నాస్తికుడగు మీమాంసా శాస్త్రజ్ఞుడు

III. విశేషణోభయపదకర్మధారయము:—

1. కృష్ణ శ్చాసౌ సారఙ్గశ్చ=కృష్ణ సారఙ్గః = నల్లని లేడి
2. స్నాతశ్చాసౌ అనులిప్తశ్చ = స్నాతానులిప్తః = స్నానముజేసి,
మైపూతలందినవాడు.

IV. ఉపమానపూర్వపదకర్మధారయము.—

1. చన్ద్ర ఇవ ముఖమ్ = చన్ద్రముఖమ్ = చంద్రునివలె నున్న
ముఖము

2. ఘన ఇవ శ్యామః = ఘనశ్యామః = మేఘమువలె నల్లనివాడు.

V. ఉపమానోత్తరపదకర్మధారయము:—

1. పురుషో వ్యాఘ్ర ఇవ = పురుష వ్యాఘ్రః = పులివలెనున్న
పురుషుడు

2. నా సింహ ఇవ = నృసింహః = సింహమువంటి మనుష్యుడు
(నరసింహమూర్తి).

VI. సంభావనాపూర్వపదకర్మధారయము —

1. గుణ ఇతి బుద్ధిః = గుణబుద్ధిః = గుణమను భావన
2. ముఖమితి పద్మమ్=ముఖపద్మమ్ = ముఖమను పద్మము

VII. అవధారణాపూర్వపద కర్మధారయము:—

1. ముఖమేవ చన్ద్రః = ముఖచన్ద్రః = ముఖమే చంద్రుడు
2. విద్యైవ ధనం = విద్యాధనమ్ = విద్యయే ధనము

VIII. భిన్నపూర్వపదము:—

1. అశ్రేణయః శ్రేణయః సంపద్యమానాః కృతాః=శ్రేణీకృతాః=
వరుసలుగా లేనివి వరుసలుగ నుండునట్లు చేయబడినవి.

2. కృతఞ్చ తత్ అకృతఞ్చ = కృతాకృతమ్ — చేయబడినది, చేయబడనిది.

IX. లుప్తమధ్యమపదకర్మధారయము:—

1. శాకప్రియః పార్థివః = శాకపార్థివః = కూరలందు ప్రీతిగల రాజు, 2. దేవపూజకో బ్రాహ్మణః = దేవబ్రాహ్మణః = దేవతల పూజించు విప్రుడు. దీనిని శాకపార్థివాది సమాసమందురు.

(5) ద్విగు సమాసము

సంఖ్యాపూర్వమగు తత్పురుష విశేషమే ద్విగుసమాసమని చెప్ప బడుచున్నది. అయ్యదియు:—1. తద్ధితార్థ ద్విగువు. 2. ఉత్తరపద ద్విగువు. 3. సమాహారద్విగువు అను భేదముతో మూడు విధములు:—

I. తద్ధితార్థ ద్విగువు:—

1. పూర్వస్యాం శాలాయాం భవః — పౌర్వశాలః = తూర్పుగదిలో పుట్టినవాడు, 2. షణ్ణాం మాతౄణా మపత్యం పుమాన్ = షాణ్మాతురః = ఆఱుగురు తల్లుల కొడుకు. 3. ద్వయో ర్మాత్రో రపత్యం పుమాన్ = ద్వైమాతురః = ఇద్దఱు తల్లుల బిడ్డడు. 4. అష్టసు కపాలేషు సంస్కృతః పురోడాశః=అష్టాకపాలః= ఎనిమిది పాత్రలందు వండబడిన హవిస్సు.

దీనికే 'అనేకవద్భావిద్విగు' వనియు నామాంతరము గలదు.

II. ఉత్తరపద ద్విగువు:—

1. పఞ్చగావో ధనం యస్య సః = పఞ్చగవధనః=ఐదు యావులు ధనముగ గలవాడు, 2. దశసు గృహేషు ప్రవిష్టః = దశగృహ ప్రవిష్టః= పదియిండ్లలో ప్రవేశించినాడు. 3. ద్వే అహనీ జాతస్య యస్య = ద్వ్యహ్నజాతః = పుట్టి రెండురోజులైన శిశువు.

III. సమాహారద్విగువు:—

1. త్రయాణాం లోకానాం సమాహారః = త్రిలోకీ = మూడు లోకముల సమూహము. 2. పంచానాం తక్ష్ణాం సమాహారః = పంచతక్షీ, పంచతక్షమ్. 3. పంచానాం పాత్రాణాం సమాహారః=పంచపాత్రమ్= ఐదుపాత్రల సమూహము. దీనినే 'ఏకవద్భావీ ద్విగు' వనియు నందురు.

3. బహువ్రీహి సమాసము

ప్రాయికముగ బహువ్రీహి యన్యపదార్థ ప్రధానము, విశేష్య నిఘ్నము కూడనై యున్నది. అదియు నీ క్రింది ప్రకారముగ పదునారు విధములు. 1. ద్విపద బహువ్రీహి, 2. బహుపద బహువ్రీహి, 3. వ్యధికరణ బహువ్రీహి, 4. వికార బహువ్రీహి, 5. సంఘాత బహువ్రీహి, 6. అభ్యాస బహువ్రీహి, 7. వికల్ప బహువ్రీహి. 8. సామీప్య బహువ్రీహి, 9. దిగన్తరాళ బహువ్రీహి, 10. వ్యతిహారలక్షణ బహువ్రీహి, 11. సమసంబన్ధ బహువ్రీహి, 12. లుప్తమధ్యమపద బహువ్రీహి, 13. ఉపమాన బహువ్రీహి, 14. క్రియాపూర్వపద బహువ్రీహి, 15. నఞ్ బహువ్రీహి, 16. ప్రాది బహువ్రీహి.

I. అందును ద్విపద బహువ్రీహి:—

1. ద్వితీయా, 2. తృతీయా, 3. చతుర్థీ, 4. పఞ్చమీ, 5. షష్ఠీ, 6. సప్తమీ, 7. క్రియావిశేషణ బహువ్రీహి యను భేదములతో నేడు విధములు.

1. ద్వితీయా బహువ్రీహి:—

(1) ప్రాప్తః ఆనన్దః యం సః = ప్రాప్తానందః=ఎవనిని ఆనందము పొందెనో వాడు. (2) ఆరూఢః వానరః యం సః=ఆరూఢ వానరః = దేనిని కోతులెక్కినవో ఆ చెట్టు.

2. తృతీయా బహువ్రీహిః:—

(1) ఊఢో రథో యేన సః = ఊఢరథః = (అనడ్వాన్) దేనిచే రథము మోయబడెనో యది. (2) కృతం కృత్యం యేన సః = కృతకృత్యః = చేయదగినది ఎవనిచే చేయబడెనో వాడు.

3. చతుర్థీ బహువ్రీహిః:—

(1) ఉపహృతః పశుః యస్మై సః = ఉపహృతపశుః = ఎవనికై పశు వర్పింపబడినదో వాడు.

4. పంచమీ బహువ్రీహిః:—

(1) ఉద్ధృతః ఓదనః యస్యాః సా = ఉద్ధృతోదనా (స్థాలీ) దేని నుండి అన్నమెత్తబడినదో అది. (2) నిర్గతాః జనాః యస్మాత్ సః = నిర్జనః (దేశః) ఎటనుండి జనులు వెడలిరో అది.

5. షష్ఠీ బహువ్రీహిః:—

(1) పీతమమ్బరం యస్యసః = పీతామ్బరః = పచ్చని వస్త్రము కలవాడు. (2) శార్ఙ్గం ధను ర్యస్య సః = శార్ఙ్గధన్వా = శార్ఙ్గము ధనువుగా గలవాడు. (3) ద్వే అఙ్గులీ అస్య = ద్వ్యఙ్గులమ్ = (దారు) దారుభిన్న హస్తాది విషయమున 'ద్వ్యఙ్గులి', రెండంగుళములు గల కొయ్య.

6. సప్తమీ బహువ్రీహిః:—

(1) వీరాః పురుషాః యస్మిన్ సః వీరపురుషః (గ్రామః) ఎచట వీరపురుషులు గలరో యది (గ్రామము). (2) బహవో విహాగాః యస్మిన్ సః బహువిహాగః (తరుః) పెక్కు పక్షులుగల చెట్టు.

7. క్రియా విశేషణ బహువ్రీహిః:—

(1) నిర్గతా శఙ్కా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా నిశ్శఙ్కమ్ = ఏ పనిలో శంక యుండదో అది యట్లగునో యట్లు.

II. బహుపద బహువ్రీహిః—

1. ప్రియాః చిత్రా గావో యస్య సః = ప్రియచిత్రగుః = ప్రేమాస్పదములగు విచిత్రములగు ఆవులు గలవాడు. 2. శ్యామం ఉజ్జ్వలం వపుః యస్య సః = శ్యామోజ్జ్వలవపుః = శ్యామలవర్ణము గలిగి ప్రకాశించు శరీరము గలవాడు.

III. వ్యధికరణ బహువ్రీహిః—

1. కంఠే కాలో యస్య సః = కంఠేకాలః = ఎవనికి కంఠమున విషముగలదో వాడు. 2. గడుః కంఠే యస్య సః = గడు కంఠః = ఎవని కంఠమున అడ్డుకలదో వాడు. 3. చక్రం పాణౌ యస్య సః = చక్రపాణిః = ఎవని చేతిలో చక్రముకలదో వాడు.

IV. వికార బహువ్రీహిః—

1. సువర్ణ వికారః ఆభరణం యస్య సః = సువర్ణాభరణః=బంగారు వికారమగు ఆభరణము కలవాడు.

V. సంఘాత బహువ్రీహి —

1. కేశానాం సంఘాత శ్చూడా యస్య సః = కేశచూడః = వెంట్రుకల సమూహము ముడిగా గలవాడు.

VI. అభ్యాస బహువ్రీహిః—

1. త్రిరావృత్యా దశ = త్రిదశాః = పదికి మూడురెట్లు ముప్పది.

2. ద్విరావృత్యా శతం = ద్విశతమ్ = నూటికి రెండు రెట్లు = ఇన్నూరు.

VII. వికల్ప బహువ్రీహిః—

1. ద్వౌ వా త్రయో వా = ద్విత్రాః = ఇద్దఱు ముగ్గఱు.
2. పఞ్చ వా షడ్వా = పఞ్చషాః = ఐదాఱుగురు.
3. త్రయ శ్చత్వారో వా = త్రిచతురాః = ముగ్గఱు నలుగురు.

VIII. సామీప్య బహువ్రీహి:—

1. దశానాం సమీపే యే సన్తి తే ఉపదశాః=దాదాపు పదిమంది.

IX. దిగన్తరాళ బహువ్రీహి:—

1. దక్షిణస్యాశ్చ పూర్వస్యాశ్చ దిశో ర్యదన్తరాళం సా=దక్షిణ పూర్వా = దక్షిణమునకు తూర్పునకు మధ్యభాగము.

X. వ్యతిహారలక్షణ బహువ్రీహి:—

1. కేశేషు కేశేషు గృహీత్వేదం యుద్ధం ప్రవృత్తం=కేశాకేశి= జుట్లు జుట్లు పట్టుకొని జరిగిన యుద్ధము. 2. బాహుభిః బాహుభిః ప్రహృత్యేదం యుద్ధం ప్రవృత్తం = బాహూబాహవి = బాహువులతో బాహువులతో కొట్టుకొని నడచిన యుద్ధము. 3. ముష్టిభిః ముష్టిభిః ప్రహృత్యేదం యుద్ధం ప్రవృత్తం = ముష్టీముష్టి = పిడికిళ్ళతో పిడికిళ్ళతో కొట్టుకొనబడిన యుద్ధము.

XI. సమసంబన్ధ బహువ్రీహి:—

1. పుత్రేణ సహ వర్తత ఇతి సపుత్రః, సహపుత్రః = పుత్రునితో గూడియున్న వాడు.

XII. లుప్తమధ్యమపద బహువ్రీహి:—

1. కరే స్థితం ధనం యస్య సః = కరధనః = చేతిలో డబ్బు గల వాడు. 2. అన్తర్గతాని లోమాని యస్య సః = అన్తర్లోమః = లోపల లోమము లెవరికికలవో వాడు.

XIII. ఉపమాన బహువ్రీహి:—

1. చన్ద్ర ఇవ ముఖం యస్యాఃసా = చన్ద్రముఖీ = చంద్రునివంటి ముఖముకలది. 2. సూర్యస్య ప్రభేవ ప్రభా యస్య సః = సూర్యప్రభః = సూర్యునికాంతివంటి కాంతిగలవాడు.

XIV. క్రియాపూర్వపద బహువ్రీహి:—

అస్తి క్షీరం యస్యాః సా=అస్తిక్షీరా (గౌః) పాలుగలది (ఆవు).

XV. నఞ్ బహువ్రీహి.—

1. అవిద్యమానం ధనం యస్య సః = అధనః = లేనిధనము కల వాడు (పేద). 2. నాస్తి ప్రజా యస్య సః = అప్రజః = పిల్లలు లేని వాడు. 3. నాస్తి అఙ్గం యస్య సః = అనఙ్గః = శరీరము లేనివాడు.

XVI. ప్రాది బహువ్రీహి:—

1. ప్రపతితం పర్ణం యస్మాత్సః = ప్రపర్ణః = దేనినుండి ఆకు రాలినదో యది. 2. ఉన్నతా నాసికా యస్య సః = ఉన్నసః = ఎత్తు ముక్కు గలవాడు. 3. ప్రగతా నాసికా యస్య సః = ప్రణసః=పోయిన ముక్కు గలవాడు, ముక్కిడి. 4. విగతా నాసికా యస్య సః = విగ్రః, విఖ్యః = పోయినముక్కు గలవాడు, ముక్కిడి.

మఱల బహువ్రీహి: 1. తద్గుణసంవిజ్ఞానమని, 2. అతద్గుణసంవిజ్ఞాన మని రెండు విధములు.

1. తద్గుణసంవిజ్ఞాన బహువ్రీహి —(1) రక్తాక్షః (2) పీతామ్బరః, (3) లమ్బకర్ణః.

2. అతద్గుణసంవిజ్ఞాన బహువ్రీహి:— (1) చిత్రగుః (2) జితసేనః.

4. ద్వంద్వ సమాసము

ప్రాయికముగ ఉభయపదార్థప్రధానము ద్వన్ద్వము. అదియు రెండు విధములు:—1. ఇతరేతరయోగ ద్వన్ద్వము, 2. సమాహార ద్వన్ద్వము.

I. ఇతరేతరయోగ ద్వన్ద్వము:—

1. రామశ్చ లక్ష్మణశ్చ = రామలక్ష్మణౌ=రాముడు, లక్ష్మణుడు. 2. రమా చ వాణీ చ = రమావాణ్యౌ = లక్ష్మీ సరస్వతులు. 3. సుఖఞ్చ దుఃఖఞ్చ మహత్వఞ్చ = సుఖ దుఃఖ మహత్వాని = సుఖము, దుఃఖము,

గొప్పదనము. 4. జాయా చ పతిశ్చ = దమ్పతీ, జమ్పతీ, జాయాపతీవా= భార్యయు, భర్తయు.

II. సమాహార ద్వన్ద్వము:—

1. పాణీ చ పాదౌ చ ఏషాం సమాహారః = పాణిపాదమ్ = చేతులు కాళ్లు వీటి సమూహము. 2. భేర్యశ్చ పటహాశ్చ ఏషాం సమాహారః = భేరీపటహమ్=భేరులు-పటహములు వీటి సమూహము. 3. హస్తినశ్చ అశ్వాశ్చ రథాశ్చ పాదాతాశ్చ ఏషాం సమాహారః=హస్త్యశ్వ రథ పాదాతమ్=ఏనుగులు, గుఱ్ఱములు, రథములు, పదాతులు మొ॥ సమూహము.

అలుక్సమాసము

1. పురం దధాతీతి = పురంధ్రీ = పురమును పోషించుచున్నది.

2. ఓజసా కృతమ్ = ఓజసాకృతమ్ = బలముతో చేయబడినది.

3. ఆత్మనే పద్యత ఇత్యాత్మనేపదమ్ = తనకొఱకగుచున్నదిగాన.

4. స్తోకాత్ ముక్తః = స్తోకాన్ముక్తః = కొంచెములో తప్పిపోయిన వాడు. 5. పశ్యతో హరతి = పశ్యతోహరః = చూచుచుండగనే దొంగిలించువాడు. 6. సరసి జాతమ్ = సరసిజమ్ = సరస్సులో పుట్టినది. 7. యుధి స్థిరః = యుధిష్ఠిరః = యుద్ధమున స్థిరముగా నుండువాడు. 8. కంఠే కాలో యస్య సః = కంఠేకాలః = కంఠమున విషముకలవాడు.

ఐదు వృత్తులలో నిప్పటికి సమాసవృత్తి సాకల్యముగ నిరూపింపబడినది. మిగిలిన నాలుగు వృత్తులును నామమాత్రముగ నిర్దేశింపబడుచున్నవి.

1. ఏకశేషవృత్తి -ఇది మిగిలిపోవు ననేక పదార్థముల నొకపదముచే జెప్పును. ద్వంద్వసమాసమున కిది యపవాదము.

ఉదా:-మాతా చ పితా చ = పితరౌ = తల్లియుఁ దండ్రియు.

2. తద్ధితవృత్తి:-ఇది ప్రాతిపదికాధికారమున చెప్పబడిన ప్రత్యయములు చివఱగల ప్రాతిపదిక వృత్తి.

ఉదా _దశరథ స్యా పత్యం పుమాన్ = దాశరథిః = దశరథుని పురుష సంతానము.

3. కృద్వృత్తి _ఇది ధాత్వధికారమున చెప్పబడిన ప్రత్యయములు చివఱగల ప్రాతిపదికవృత్తి.

ఉదా:_వేత్తీతి విద్వాన్ = తెలియువాడు.

4. సనాద్యన్త ధాతువృత్తి _'సన్' మొ॥ ప్రత్యయములు చివఱగల ధాతువృత్తి నిట్లు చెప్పుదురు.

ఉదా _1. పఠితు మిచ్ఛతి = పిపఠిషతి = చదువగోరువాడు.

2. పుత్ర మాత్మన ఇచ్ఛతి = పుత్రీయతి = తనకు కుమారుని గోరు వాడు. 3. పుత్ర మాత్మన ఇచ్ఛతి = పుత్రకామ్యతి = తనకు పుత్రుని కోరువాడు. 4. కృష్ణ ఇవాచరతి = కృష్ణాయతే = కృష్ణునివలె ఆచరించు వాడు. 5. అలోహితః లోహిత ఇవాచరతి = లోహితాయతే = అలోహితుడును లోహితునివలె ఆచరించుచున్నాడు. 6. కృష్ణ ఇవాచరతి_ కృష్ణతి = కృష్ణునివలె ఆచరించుచున్నాడు. 7. కంసవధ మాచష్టే = కంసం ఘాతయతి = కంసవధను చెప్పుచున్నాడు. 8. పునః పునః, అతిశయేన వా భవతి = భోభూయతే = మాటమాటికి గాని హెచ్చుగాగాని యున్నది. 9. గోపాయతి (స్వార్థే) రక్షించుచున్నాడు. 10. భాండాని సమాచినోతి = సంభాండయతే = పాత్రలు పోగువేయుచున్నాడు.

ఆంధ్రానువాదము - 1

1. నరాణాం పాలకో నృపః.
   మనుష్యులకు పాలకుఁడు రాజు.
2. సముద్రస్య జలం లవణమ్.
   సముద్రపు నీరు ఉప్పన.
3. దేవస్య ప్రసాదేన జీవామి.
   భగవంతుని యనుగ్రహముచే జీవించుచున్నాను.

4. శాస్త్రాణాం తత్త్వం ప్రజ్ఞో బోధతి.
శాస్త్రముల యంతరార్థము పండితు డెఱుగును.

5. వీరయో ర్యుద్ధం భవతి.
వీర లిరువురకు యుద్ధము సంభవించును.

6. వారీణాం నిధి రుదధిః.
నీటికి నిధి సముద్రము.

7. ఆసనే ష్వూపవిశన్తి.
పీఠములపై కూర్చొందురు.

8. గిరేః శిఖరా ద్వృషః పతతి.
కొండ కొననుండి యెద్దు పడుచున్నది.

9. కాసారే కమలా న్యుద్భవన్తి.
చెఱువునందు కమలములు పుట్టుచున్నవి.

10. గజానాం యూథం చరతి.
ఏనుగుల గుంపు తిరుగు (మేయు) చున్నది.

11. గ్రీష్మే సూర్యస్య ప్రకాశ శ్చండో భవతి.
వేసవిని సూర్యుని యెండ తీవ్రముగ నుండును.

12. ఋషీణాం వచనం ప్రమాణమ్.
ఋషుల మాట ప్రమాణము.

13. జీవానాం మనుజః శ్రేష్ఠః.
ప్రాణులలో మనుజుఁ డుత్తముఁడు.

14. శఠానాం చరితం గర్హ్యామ్.
మోసగాండ్ర నడవడి నింద్యము.

15. కవయో లోకేషు వీరాణాం పరాక్రమాన్ ప్రథయన్తి.
కవులు లోకమున వీరుల పరాక్రమముల బ్రసిద్ధము లొనర్తురు.

16. హారే, పుస్తకం క్వాస్తి?
హారీ, పుస్తక మెచట నున్నది?

17. నగరే జనా వసన్తి.
పట్టణమున జనులు నివసింతురు.

18. రామస్య పుత్రా గ్రామం గచ్ఛన్తి.
రాముని కుమారులు గ్రామము పోవుచున్నారు.

19. వనేషు శ్వాపదాః సన్తి.
అడవులందు క్రూరమృగము లుండును.

20. ఆచార్యాః శిష్యాణాం ధర్మం కథయన్తి.
గురువులు శిష్యులకు ధర్మము తెలుపుదురు.

21. మనుష్యాణా మగదేన వ్యాధయో నశ్యన్తి.
మనుష్యులకు మందుతో రోగము లుపశమించును.

22. రామస్య సారథిః సుమంత్రో వనం రథం నయతి.
రాముని సారథి సుమంత్రుఁడు రథము నడవికి కొనిపోవుచున్నాడు.

23. చంద్రస్య ప్రకాశో జనానా మాహ్లాదకో భవతి.
చంద్రుని కాంతి జనుల కానందజనక మగుచున్నది.

24. గిరిషు వసన్తి సింహాః.
సింహాములు కొండలందు నివసించును.

25. అరీణాం సైనికాన్ నృపతి ర్జయతి.
శత్రుసైనికులను రాజు జయించుచున్నాడు.

26. యోధస్య పాణౌ ఖడ్గోఽస్తి.
యోధుని చేత కత్తి యున్నది.

27. ధూర్జటౌ యతీనాం చిత్త మస్తి
శివునందు యతుల మనసు (లగ్నమై) యున్నది.

అభ్యాసము - 1

1. దేవ	ప్రసాద	జీవ్	(లట్)
ఉదా: దేవస్య	ప్రసాదేన	జీవామి	(3)
2. కాసార	కమల	ఉద్_భూ	(లట్) 9
3. గజ	యూథ	చర్	(లట్) 10
4. గ్రీష్మ	సూర్య ప్రకాశ	చణ్డ భూ	(లట్) 11
5. నగర	జన	వస్	(లట్) 17
6. రామ	పుత్ర గ్రామ	గమ్	(లట్) 18
7. వన	శ్వాపద	అస్	(లట్) 19
8. ఆచార్య	శిష్య ధర్మ	కథ్	(లట్) 20
9. సింహ	గిరి	వస్	(లట్) 24
10. అరి సైనిక	నృపతి	జి	(లట్) 25
11. యోధ	పాణి ఖడ్గ	అస్	(లట్) 26
12. ధూర్జటి	యతి చిత్త	అస్	(లట్) 27

గమనిక : చివరనున్న యంకె అనువాద వాక్యపు సంఖ్యను సూచించును.

సంస్కృతానువాదము - 1

1. హరియొక్క పుత్రు లిరువురి నడవడి మెచ్చుకొనదగినది.
హరేః పుత్రయో రాచారః ప్రశస్యః.

2. ఇండ్లలో దీపము లున్నవి.
గృహేషు దీపాః సన్తి.

3. యక్షులు కుబేరుని సేవకులు.
యక్షా ధనపతే రనుచరాః.

4. కోతుల తోకలు పొడవు.
కపీనాం లాంగూలాని దీర్ఘాణి.

5. కవులలో కాళిదాసు మొదటివాడు.
కవీనాం కాళిదాసః ప్రథమః.

6. మనుజుని సేవకుఁడు గ్రామము పోవుచున్నాడు.
మనుజస్య భృత్యః గ్రామం గచ్ఛతి.

7. ప్రభువులు ప్రాసాదములందు నివసింతురు.
ప్రభవః ప్రాసాదేషు నివసన్తి.

8. ధనికులు హర్మ్యములందు వసింతురు.
ధనికా హర్మ్యేషు వసన్తి.

9. రాముఁడు మనుజులలో శ్రేష్ఠుఁడు.
రామః మనుజానాం శ్రేష్ఠః.

10. సరస్సులలోని జలము ఉప్పన.
సరస్సు జలం లవణమ్.

11. కొండ శిఖరములపై మంచు కలదు.
పర్వత శిఖరేషు హిమ మస్తి.

12. దొంగ బ్రాహ్మణుని విత్త మపహరించుచున్నాడు.
చోరః బ్రాహ్మణస్య విత్త మపహరతి.

13. ఉద్యానముల సౌందర్యమున కానందించితిని.
ఉపవనానాం సౌన్దర్యే ణాహ మతుష్యమ్.

14. వాఁడా చెట్టు యాకు తెచ్చును.
స తస్య వృక్షస్య పర్ణ మానయతి.

15. నే నగ్నిలో నేయి వైతును.
అహ మగ్నౌ ఘృతం ప్రక్షిపామి.

16. నావికుల శత్రుత్వము యుద్ధమునకు కారణము.
నావికానాం వైరం యుద్ధస్య కారణమ్.

17. మూర్ఖునకు మందు లేదు.
మూర్ఖస్య ఔషధం నాస్తి.

18. ఓ హారీ! వినయముచే ప్రజలు సంతోషింతురు.
(హే) హారే! వినయేన జనాః తృప్యన్తి.
19. ఆకాశమున మేఘములు కదలుచున్నవి.
ఆకాశే మేఘాః చలన్తి.
20. అడవులందు యోగులకు నివాసము.
అటవీషు యోగినాం నివాసః (భవతి.)
21. సముద్రమున ననేక రత్నము లున్నవి.
సముద్రే బహూని రత్నాని సన్తి.
22. ఉపవనమున పూలు చెట్ల నలంకరించును.
ఉపవనే పుష్పాణి వృక్షా నలంకుర్వన్తి.
23. ధీరుడు తన మదిలో కోపమున కవకాశ మీయడు.
ధీరః స్వమనసి కోపస్యావకాశం న యచ్ఛతి.
24. దేవుడు పాపుల పాపములను క్షమించును.
దేవః పాపానాం పాపాని క్షామ్యతి.
25. తామరలు నీట పెరుగును.
పద్మాని జలే రోహన్తి.

అభ్యాసము - 2

1. గృహ	దీప	అస్	(లట్)	(2)
2. భృత్య	గ్రామ	గమ్	(లట్)	(6)
3. ప్రభు	ప్రాసాద	ని_వస్	(లట్)	(7)
4. ధనిక	హర్మ్య	వస్	(లట్)	(8)
5. వినయ	జన	తృప్	(లట్)	(18)
6. ఆకాశ	మేఘ	చల్	(లట్)	(19)
7. సముద్ర	రత్న	అస్	(లట్)	(21)
8. పద్మ	జల	రుహ్	(లట్)	(25)

ఆంధ్రానువాదము - 2

1. మోదకాన్ స్వాదన్తే బ్రాహ్మణాః.
బ్రాహ్మణులు మధురభక్ష్యములు రుచిచూచుచున్నారు.

2. ధనికం ద్రవ్యం యాచేతే భిక్షుకా.
బిచ్చగాండ్రిర్వురు ధనికుని ధనము యాచించుచున్నారు.

3. స్వీయాన్ గుణాన్ కత్థేథే.
మీ రిద్దరు మీ గుణములను మెచ్చుకొనుచున్నారు.

4. ఉద్యోగా ద్ధనం లభధ్వే.
ఉద్యోగమువలన మీరు ధనము పొందుచున్నారు.

5. వృథా ప్రగల్భధ్వే.
వ్యర్థముగా డంబములాడుచున్నారు (మీరు).

6. బుధా మోక్షం విన్దంతే.
పండితులు మోక్షము నందుదురు.

7. కపటం శంకేథే.
మోసమును మీరిద్దరు శంకించుచున్నారు.

8. మిత్రాణా మభ్యుదయే నరా మోదన్తే.
మిత్రుల కభివృద్ధి యగునపుడు జను లానందింతురు.

9. మునీ నభివాదయావహే.
(మే మిరువురము) మునులకు నమస్కరించుచున్నాము.

10. మూర్ఖాణాం వైయాత్యం న సహామహే.
మూర్ఖుల మొండితనము సహింపజాలకున్నాము.

11. వృక్షేషు కుసుమాని వర్తన్తే.
చెట్లయందు పూవు లున్నవి.

12. ఆచార్యస్య నిర్దేశ మనురుధ్యధ్వే.
గురువు నాదేశము మీ రనుసరించుచున్నారు.

13. భృత్యానా మపరాధాన్ క్షమామహే.
సేవకుల యపరాధము క్షమించుచున్నాము.

14. రామస్య నయనే స్పందేతే.
రాముని (రెండు) కన్ను లదరుచున్నవి.

15. ఆకాశే విహగా డయన్తే.
ఆకాశమున పక్షు లెగురుచున్నవి.

16. కృష్ణస్య చాతుర్యేణ విస్మయన్తే జనాః.
కృష్ణుని నేర్పుచే జను లాశ్చర్యపడుచున్నారు.

17. దేవ స్యారాధనాయ గాన మారభామహే.
దేవు నారాధించుకొఱకు పాట నారంభించుచున్నాము.

18. దివా తారకాణి న ప్రకాశన్తే.
పగలు చుక్కలు వెలుగవు.

19. పాపా న వచనీయ మీక్షన్తే.
పాపులు నింద్యమును చూడరు (గమనింపరు).

20. సత్యం హితకరం చ వాక్యం భాషన్తే ప్రజ్ఞాః.
బుద్ధిమంతులు నిజము, మేలు కలిగించునది యగు వాక్యము పలుకుదురు.

21. శాసనస్య భంగం న క్షమన్తే నృపతయః.
రాజు లాజ్ఞ మీరుట సహింపరు.

22. గాయకాత్ సంగీతం శిక్షావహే.
(మే మిరువురము) గాయకునివద్ద సంగీత మభ్యసించుచున్నాము.

23. మోక్షాయ యతన్తే బుధాః.
పండితులు మోక్షముకొఱకు ప్రయత్నించుచున్నారు.

24. వాతేన వృక్షాః కమ్పన్తే.
గాలిచే చెట్లు కదలును.

25. దేవాన్ భోగాన్ భిక్షన్తే నరాః.
మానవులు దేవతలను సుఖములను కోరుదురు.

అభ్యాసము - 3

1. బ్రాహ్మణ	మోదక	స్వాద్	(లట్)	1
2. బుధ	మోక్ష	విద్	(లట్)	6
3. వృక్ష	కుసుమ	వృత్	(లట్)	11
4. రామ	నయన	స్పన్ద్	(లట్)	14
5. ఆకాశ	విహంగ	డయ్	(లట్)	15
6. బుధ	మోక్ష	యత్	(లట్)	23
7. వాత	వృక్ష	కమ్ప్	(లట్)	24

సంస్కృతానువాదము - 2

1. మనకు వసంతమున పండ్లు లభించును.
వసన్తే వయం ఫలాని లభామహే.

2. నీ వసత్యము మాటాడుదువు.
త్వ మసత్యం భాషసే.

3. కొండలు కంపించును.
పర్వతాః కంపన్తే.

4. నక్షత్రములు ప్రకాశించును.
తారకాః ప్రకాశన్తే.

5. నీవు నాట్యము నేర్చుకొనుచున్నావు.
త్వం నాట్యం శిక్షసే.

6. నారాయణుని మిత్రు లిరువు రాతని క్షేమముకొఱకు ప్రయత్నించు చున్నారు.
నారాయణస్య మిత్రే తస్య శివాయ యతేతే.

7. మే మిరువురము రాజును సేవించుచున్నాము.
ఆవాం రాజానం సేవావహే.
8. మీ రిరువురు మామిడిపండ్లు రుచి చూచుచున్నారు.
యువాం ఆమ్రాణి స్వాదేథే.
9. మేము ప్రాసాద శిఖరముపై నొక నెమలిని జూచుచున్నాము.
వయం ప్రాసాదస్య శిఖరే మయూరం ఈక్షామహే.
10. పులులు గడ్డినిగాని చెట్ల యాకులనుగాని తినవు (రుచి చూడవు).
వ్యాఘ్రాః తృణం వృక్షస్య పర్ణాని వా న స్వాదన్తే.
11. మే మిరువురము ఋషులను నమస్కరింతుము.
ఆవాం ఋషీన్ వన్దావహే.
12. సుఖదుఃఖములు లోకమునుండియే పుట్టినవి.
సుఖదుఃఖే లోకాదేవ జాయేతే.
13. మీ రిరువురు కారణము లేకనే కలహించుచున్నారు.
యువాం కారణం వినా యుధ్యేథే.
14. బిడ్డ లిరువురు తోటలో నాడుచున్నారు.
ద్వౌ బాలౌ ఉపవనే రమేతే.
15. మే మిరువురము హరినుండి శుభము నపేక్షించుచున్నాము.
ఆవాం హరేః కల్యాణ మపేక్షావహే.
16. మీ రిరువురు (మీ) మిత్రుల దోషములు క్షమించుచున్నారు.
యువాం మిత్రాణాం దోషాన్ క్షమేథే.
17. వారు ధీరుల గుణములను శ్లాఘింతురు.
తే ధీరాణాం గుణాన్ శ్లాఘన్తే.
18. పాపమునుండి క్లేశములు పుట్టును.
పాపాత్ క్లేశాః జాయన్తే.
19. మనుజులు చత్తురు.
మనుజాః మ్రియన్తే.

20. బిచ్చగాండ్రు బియ్యముకొఱకు యాచింతురు.
భిక్షుకాః తండులేభ్యః యాచన్తే.

21. చిలుకలు కిటికీలవద్ద ఎగురును.
శుకాః వాతాయనప్రాంతేషు డయన్తే.

22. మనుజులు (తమ) యత్నమునకు ఫలితము నందుదురు.
నరాః యత్నస్య ఫలం విన్దన్తే.

23. మూర్ఖుని యంగములు పెరుగును కాని (యాతని) తెలివి పెరుగదు.
మూర్ఖస్య గాత్రం వర్ధతే న తు జ్ఞానమ్.

24. మే మిరువురము మా శత్రువుల నిందలను సహించుచున్నాము.
ఆవాం అస్మాకం శత్రూణాం ఉపాలంభాన్ సహామహే.

25. యోధులు వివిధములగు నాయుధములచే (వారి) శత్రువులను నాశ మొనర్తురు.
యోధాః వివిధై రాయుధైః శత్రూన్ నిషూదన్తే.

అభ్యాసము - 4

1.	యుష్మద్	అసత్య	భాష్	(లట్)	2
2.	యుష్మద్	నాట్య	శిక్ష్	(లట్)	5
3.	అస్మద్	రాజన్	సేవ్	(లట్)	7
4.	అస్మద్	ఋషి	వన్ద్	(లట్)	11
5.	పాప	క్లేశ	జన్	(లట్)	18
6.	భిక్షుక	తణ్డుల	యాచ్	(లట్)	20

ఆంధ్రానువాదము - 3

1. రామో రావణ మజయత్.
రాముడు రావణుని జయించెను.

2. సీతా గోదావర్యా స్తీర మగచ్ఛత్.
సీత గోదావరి యొడ్డున కేగెను.

3. గంగాయా జల మపిబమ్.
గంగయొక్క నీరు త్రాగితిని.
4. యోధోఽరౌ శరా నక్షిపత్.
యోధుడు శత్రువుపై బాణములు వైచెను.
5. లలనే ఛాయాయా ముపావిశతామ్.
ఇద్దరు స్త్రీలు నీడను గూర్చుండిరి.
6. పుత్రాణాం ధర్మ మకథయః.
పుత్రులకు ధర్మము తెలిపితివి.
7. సీతాం వనేఽత్యజావ.
సీత నడవిని (మే మిరువురము) విడచితిమి.
8. సంకటేభ్యో జన మరక్షః.
కష్టములనుండి జనుల రక్షించితివి.
9. గిరేః శిఖరా దజా వపతతామ్.
కొండ కొననుండి రెండు మేకలు పడినవి.
10. రథం సమరాంగణ మనయమ్.
రథము యుద్ధభూమికి గొనిపోతిని.
11. హరి రశ్వ మారోహత్.
హరి గుఱ్ఱము నెక్కెను.
12. భిక్షుకేభ్యో నిష్కా నయచ్ఛమ్.
బిచ్చగాండ్రకు బంగారు నాణెము లిచ్చితిని.
13. దేవా నయజావ.
మే మిరువురము దేవుల బూజించితిమి.
14. అరణ్యే మహిషా నపశ్యమ్.
అరణ్యమున దున్నలను చూచితిని.
15. స్తేనా ధనికస్య ధన మచోరయతామ్.
దొంగ లిరువురు ధనికుని ధనము దొంగిలించిరి.

16. దశరథ స్తనయ మాహ్వాయత్ .
దశరథుఁడు కుమారుని బిలచెను.

17. ఈశ్వరస్య ప్రసాదేన హరేః క్లేశోఽనశ్యత్.
భగవంతుని యనుగ్రహముచే హరి కష్టము తొలగెను.

18. పురా భార్యయా సహోజ్జయిన్యా మవసమ్.
వెనుక భార్యతో గలసి యుజ్జయినిలో నుంటిని.

19. శిష్యా వాచార్య మనమతామ్.
ఇరువురు శిష్యు లాచార్యునకు బ్రణమిల్లిరి.

20. అవంత్యా మభవః.
అవంతిలో నుంటివి.

21. అయోధ్యాయా మాసీః.
అయోధ్యలో నుంటివి.

22. అగ్ని ర్వన మదహత్.
అగ్ని యడవిఁ గాల్చెను.

23. సంసార స్యాసారతా మబోధమ్.
సంసారపు నిస్సారతను తెలిసికొంటిని.

24. నృపస్య పురతోఽసత్య మవద చ్ఛరః.
రాజు నెదుట మూర్ఖు డసత్య మాడెను.

25. తదా మూర్ఖోఽస్మీ త్యవాగచ్ఛమ్.
అపుడు మూర్ఖుడ నని తెలిసికొంటిని.

అభ్యాసము - 5

1.	రామ	రావణ	జయ్ (లఙ్) 1
2.	గంగా	జల	పిబ్ (లఙ్) 3
3.	లలనా	ఛాయా	ఉప. విశ్ (లఙ్) 5
4.	హరి	అశ్వ	సమ్. ఆ. రుహ్ (లఙ్) 1

5. దశరథ	తనయ	ఆ. హ్వాయ్ (లఙ్) 16
6. శిష్య	ఆచార్య	నమ్ (లఙ్) 19
7. అగ్ని	వన	దహ్ (లఙ్) 22

సంస్కృతానువాదము – 3

1. చెఱువు నీ రెండినది.
సరసో జల మశుష్యత.
2. సేనాపతి సేనను యుద్ధభూమికి నడిపించెను.
సేనాపతిః సేనాం సమరాంగణ మనయత్.
3. (ఆతని) మిత్రు లిరువురు రాముని స్మరించిరి.
మిత్రే రామ మస్మరతామ్.
4. రాముని నడవడిచే (నీవు) సంతోషించితివి.
రామస్యాచారేణ అప్రీణాః.
5. మే మిరువురము తపస్వుల నోదార్చితిమి.
ఆవాం తపస్వినా వసాంత్వయావ.
6. దేవుడు భూమిని సృష్టించెను.
దేవో మహీ మసృజత్.
7. ఇరువురు జనులు తోటలోఁ బ్రవేశించిరి.
మనుజౌ ఉపవనం ప్రావిశతామ్.
8. హరిని నిందించితిని.
హరి మనిందమ్.
9. మీ రిరువు రడవులో నుంటిరి.
యువా మరణ్యే న్యవసతమ్.
10. వర్తకుల గుంపు ఒక నగరమునుండి వేరొక నగరమునకు తిరిగెను.
సార్థః నగరా న్నగర మాటత్.
11. (నేను) పని వెల్లడి చేసితిని.
కార్య మప్రథయమ్.

12. (మీ రిరువురు) హారి తోటనుండి పండ్లు తీసికొని పోయితిరి.
హారే రుపవనాత్ ఫలా న్యహారతమ్.
13. (నీవు) రాముని (కొరకు) కథ చెప్పితివి.
రామాయ కథా మకథయః.
14. (రెండు) పులులు గోశాలలోనికి పరుగెత్తినవి.
వ్యాఘ్రౌ గోష్ఠ మధావతామ్.
15. కృష్ణుడు పాదములు కడగికొనెను.
కృష్ణః పాదౌ ప్రాక్షాలయత్.
16. యోధుడు శత్రువునుండి స్త్రీలను గాపాడెను.
యోధః శత్రుభ్యో లలనా అరక్షత్.
17. తాబేలు మెల్లగా కదలెను.
కూర్మః శనై రచలత్.
18. అపు డభ్యుదయముపై (నే) యాశయు లేక జీవించితిని.
తదా (ఉహం) అభ్యుదయే ఆశాం విహాయ అవసమ్.
19. మే మిరువురము భోజనమునకు బియ్యము (అన్నము) వండితిమి.
ఆవాం భోజనాయ తండులాన్ అపచావ.
20. రాణి రాజ సభలోఁ బాడెను.
రాజ్ఞీ రాజ్ఞఃసభాయా మగాయత్.
21. బాలిక గుప్పెడు ధాన్యమును జింకకు వేసెను.
బాలా ముష్టిమితం ధాన్యం మృగ మచారయత్.
22. కారణము లేకనే నీ భార్యను విడచితివి.
కారణం వినైవ తవ భార్యా మత్యజః.
23. మీ రిరువురు కారణము లేకనే గ్రామము తగులబెట్టితిరి.
యువాం కారణం వినైవ గ్రామ మదహతమ్.
24. వాడు చెట్టు కొననుండి పడి చచ్చెను.
సః వృక్షస్య అగ్రాత్ న్యపతత్ అమ్రియత చ.
25. బిడ్డ ఆనందముతో నాట్యము చేసెను.
శిశుః ఆనందేన అనృత్యత్.

అభ్యాసము - 6

1. దేవ	మహీ	సృజ్	(లజ్)	6
2. మనుజ	ఉపవన	ప్ర - విశ్	(లజ్)	7
3. యుష్మద్	అరణ్య	ని - వస్	(లజ్)	9
4. వ్యాఘ్ర	గోష్ఠ	ధావ్	(లజ్)	14
5. కృష్ణ	పాద	ప్ర - క్షాళ్	(లజ్)	15
6. కూర్మ	శనైః	చల్	(లజ్)	17

ఆంధ్రానువాదము - 4

1. పాండవా రాజ్య మవిందంత.
   పాండవులు రాజ్యము పొందిరి.
2. ఆచార్యాన్ శిష్యా అభ్యవాదయన్త.
   గురువులకు శిష్యులు ప్రణమిల్లిరి.
3. సచివా భూప మభాషన్త.
   మంత్రులు రాజుతో మాటలాడిరి.
4. నార్యాః కబర్యాః పుష్పే అస్రంసేతామ్.
   స్త్రీ జుట్టుముడినుండి రెండు పూలు జారినవి.
5. జనేన వ్యహాస్యధ్వమ్.
   జనునిచే (మీరు) పరిహసింపబడితిరి.
6. రథ్యాయాం జనానాం సమూహ మైక్షామహి.
   మార్గమున జనుల గుంపు చూచితిమి.
7. రామస్య దుఃఖా న్యధ్వంసన్త.
   రాముని వేదనలు నశించినవి.
8. మిత్రాణాం త్యాగే నాలజ్జేథామ్.
   మిత్రులు విడచుటచే మీరిరువురు సిగ్గుపడిరి.
9. వృక్షేభ్యః శుకా ఉదడయన్త.
   చెట్లనుండి చిలుకలు పైకి ఎగసినవి.

10. మృగా వహన్యేతాం వ్యాధైః.
రెండు లేళ్లు బోయలచే చంపబడినవి.

11. జనానాం సుఖా యాయతావహి.
జనుల సుఖముకొఱకు (మే మిరువురము) ప్రయత్నించితిమి.

12. దేవైః సహాసురా అస్పర్ధన్త.
దేవతలతో రాక్షసులు తలపడిరి.

13. రమణైః సహ జ్యోత్స్నయా మరమన్త నార్యః.
స్త్రీలు ప్రియులతోగూడి వెన్నెలలో క్రీడించిరి.

14. ఉజ్జయిన్యాః కదా న్యవర్త్ధ్వ మితి జనై రపృచ్ఛ్యామహి.
ఉజ్జయినినుండి యెపుడు మరలివచ్చితిరని జనులచే నడుగబడితిమి.

15. వాతేన వృక్షా అకమ్పన్త.
గాలిచే చెట్లు కదలినవి.

16. అరీణాం పరాజయే నామోదన్త సేనాపతయః.
శత్రువు లోడుటచే సేనాను లానందించిరి.

17. గృహం ప్రావిశం శ్చోరాః పరం నాలభన్త ధనమ్.
దొంగ లింటఁ బ్రవేశించిరి కాని ధనము పొందలేదు.

18. కన్యా అవన్దన్త జనకమ్.
కన్యలు తండ్రికి ప్రణమిల్లిరి.

19. ఆచార్యా దస్త్రాణ్యశిక్షామహి.
గురువునుండి యస్త్రములు నేర్చికొంటిమి.

20. వీర్యేణ విద్యాయాశ్చ బలేన ప్రాకాశన్త.
పరాక్రమముచేతను, విద్యాబలముచేతను (వారు) ప్రకాశించిరి.

21. బీజ స్యారోపణ మారభన్త కృషీవలాః.
కర్షకులు విత్తులు నాటుట కారంభించిరి.

22. నారాయణస్య దుష్కృతాని నారోచన్త జనకాయ.
నారాయణుని చెడ్డపనులు తండ్రికి నచ్చలేదు.

23. నానిష్ట మాశంకామహే.
(మేము) కీడును సందేహింపలేదు.

24. ధనస్య రాశయో బ్రాహ్మణేభ్యోఽదీయన్త.
ధనముయొక్క రాశులు బ్రాహ్మణుల కీయబడినవి.

అభ్యాసము - 7

1. పాండవ	రాజ్య	విద్	(లఙ్)	1
2. ఆచార్య	శిష్య	అభి_వన్ద్	(లఙ్)	2
3. సచివ	భూప	భాష్	(లఙ్)	3
4. రామ	దుఃఖ	ధ్వంస్	(లఙ్)	7
5. వృక్ష	శుక	ఉద్_డయ్	(లఙ్)	9
6. వ్యాధ	మృగ	హన్ (కర్మణి)	(లఙ్)	10
7. వాత	వృక్ష	కమ్ప్	(లఙ్)	15
8. కన్యా	జనక	వన్ద్	(లఙ్)	18
9. ఆచార్య	అస్త్ర	శిక్ష్	(లఙ్)	19

సంస్కృతానువాదము - 4

1. కోతులు రాక్షసులతో యుద్ధము చేసినవి.
కపయః రాక్షసైః సహ యుధ్యన్త.
2. మే మిరువురము కాశీలో పండితులతో మాటలాడితిమి.
ఆవాం కాశ్యాం పండితైః సహాభాషావహి.
3. వారు నిందను శాంతముతో సహించిరి.
తే శాంత్యా ఉపాలంభ మసహన్త.
4. రెండు తారలు తూర్పున ప్రకాశించుచున్నవి.
నక్షత్రే ప్రాచ్యాం ప్రకాశేతే.
5. మీరు జనులచే ప్రశంసింపబడితిరి.
యూయం జనైః అశ్లాఘ్యధ్వమ్.

6. మీ రిరువురు రాము నాజ్ఞాపించితిరి.
యువాం రామ మాదిశతమ్.
7. ఋషులను భోజనమున కాహ్వానించితిమి.
ఋషీన్ భోజనా యాహ్వయామ.
8. వార్తాహరు లెప్పు డయోధ్య నుండి తిరిగి వచ్చిరి?
దూతాః కదాఽయోధ్యాయాః ప్రతిన్యవ ర్తన్త.
9. మేము వారి దయ నపేక్షింపలేదు.
వయం వారే ర్దయాం నాపేక్షామహి.
10. మేము బడిలో పుస్తకములు సంపాదించితిమి.
వయం పాఠశాలాయాం పుస్తకాని అలభామహి.
11. పరీక్షకు లిరువురు నాట్యమున నా బాలిక లిరువురను పరీక్షించిరి.
పరీక్షకా బాలికే నాట్యే పర్యైక్షేతామ్.
12. మేమిరువురము (మా) తల్లిని చూచుటచే నానందించితిమి.
ఆవాం మాతు ర్దర్శనే నానన్దావ.
13. మీ రిరువురు పని మొదలిడలేదు.
యువాం కార్యం నారభేథామ్.
14. మే మిరువురము ఋషికి నమస్కరించితిమి.
ఆవాం ఋషి మభ్యవందావహి.
15. వా రిద్దరు రాజువలన తిరస్కారము శంకించిరి.
తౌ ప్రభో రవధీరణా మశఙ్కేతామ్.
16. మేము గంధర్వుల కుటుంబమున బుట్టితిమి.
వయం గంధర్వాణాం కుటుంబే అజాయామహి.
17. పక్షులు తమ నాయకుని యుపదేశమును తిరస్కరించినవై వలలో పడినవి.
పక్షిణః నాయకస్యోపదేశ మవాధీరయన్, జాలే చ న్యపతన్.
18. బ్రాహ్మణుల దోషములు రాజుచే క్షమించబడెను.
బ్రాహ్మణానా మపరాధాః రాజ్ఞా అక్షమ్యన్త.

19. మీ రిరువురు పులిని చూచుటచే కంపించితిరి.
యువాం వ్యాఘ్రస్య దర్శనేన అకంపేథామ్.
20. మీరు ఏనుగును పట్టుకొనుటకు ప్రయత్నించిరి.
యూయం గజం బద్ధు మయతధ్వమ్.
21. బిడ్డ లిద్దరు తల్లి లేక నానందింప లేదు.
బాలౌ మాతరం వినా నారమతామ్.
22. రాముని గుణములు కవులచే పొగడబడెను.
రామస్య గుణాః కవిభి రశ్లాఘ్యన్త.
23. ఆచరణముచే వారు గొప్ప సంపద సంపాదించిరి.
ఆచరణేన తే మహతీం సంపద మాప్నువన్.
24. వా రిరువు రరణ్యమున బిడ్డను వెదకిరి.
తౌ శిశు మరణ్యే అమార్గేతామ్.
25. బాటసారులచే రెండు మామిడిపండ్లు రుచి చూడబడెను.
పాన్థైః ఆమ్రే అస్వాద్యేతామ్.

అభ్యాసము - 8

1. కపి	రాక్షస	యుధ్	(లఙ్)	1
2. నక్షత్ర	ప్రాచీ	ప్ర - కాశ్	(లట్)	4
3. యుష్మద్	రామ	ఆ - దిశ్	(లఙ్)	6
4. ఋషి	భోజన	ఆ - హ్వాయ్ (లఙ్)		7
5. యుష్మద్	కార్య	ఆ - రభ్	(లఙ్)	13
6. అస్మద్	ఋషి	అభి - వాద్	(లఙ్)	14
7. పాన్థ	ఆమ్ర	స్వాద్ - కర్మణి	(లఙ్)	25

ఆంధ్రానువాదము _ 5

1. సత్త్వం జయతు.
మంచితనము జయించుగాక!

2. వత్స! పితరం ప్రణమ.
నాయనా! తండ్రిని(కి) నమస్కరింపుము.

3. అయోధ్యాం దూతా గచ్ఛన్తు.
అయోధ్యకు దూతలు పోవుదురు గాక.

4. పుత్రా వశ్వ మారోహతామ్.
ఇద్దరు కుమారులు గుఱ్ఱము నెక్కుదురు గాక.

5. రే రే! మా వినయం త్యజత.
ఓరీ! విన్యయము విడువకుడు.

6. సఖ్యౌ! పుష్పా ణ్యానయతమ్.
(ఇరువురు) చెలులారా! పూలు తెచ్చియిండు.

7. వయస్యోపవనం ప్రవిశావ
మిత్రుని తోటలో మన మిరువురము ప్రవేశింతుముగాక!

8. జలం త్యజ ఘృతం పిబ.
నీరు విడువుము, నేయి త్రాగుము.

9. కథం వ్యాఘ్రాణాం సన్నిధౌ నివసాని.
పులుల వద్ద నెటుల నివసింతును.

10. లోకో దుర్గాణి తరతు, భద్రాణి పశ్యతు.
లోకము కష్టముల దాటుగాక. శుభముల జూచుగాక!

11. నరాణాం వ్యాధయో నశ్యంతు.
నరుల రోగములు నశించుగాక!

12. మయూరౌ ప్రాసాదస్య శిఖరే నృత్యేతామ్.
రెండు నెమళ్ళు సౌధాగ్రమున నృత్యము చేయుగాక!

13. బాలకాః అనృతం మా వదత.
బాలులారా! అసత్య మాడకుడు.

14. ఆసనయో ర్నిషీదతమ్.
పీఠములపై మీరిరువురు కూర్చుండుడు.

15. డింభ! జననీ మాహ్వాయ.
బాలుడా! తల్లిని పిలువుము.
16. భూపతయః సర్వదా ప్రజా ధర్మేణ రక్షన్తు
రాజు లెల్లప్పుడు ప్రజలను ధర్మముతో రక్షింతురు గాక!
17. జనః సదాఽఽనన్ద మనుభవతు.
మజనుడు ఎల్లపు డానంద మనుభవించుగాక.
18. శత్రోః ప్రతిక్రియా ముపదిశత.
శత్రువునకు ప్రతీకార ముపదేశింపుడు.
19. పితరౌ! ప్రసీదతమ్.
తల్లిదండ్రులారా! ప్రసన్నులు కండు.
20. సత్యాన్మా ప్రమాద్యామ.
సత్యమునుండి యవధానము మరల్చము.
21. సువర్ణకార స్సువర్ణం తోలయతు.
కంసాలి బంగారము తూచుగాక.
22. పిత్రో ర్గురోశ్చ వచన మనుతిష్ఠ.
తల్లిదండ్రులయొక్క, గురువుయొక్క మాట ననుష్ఠించుము.
23. పూజ్యాన్ పూజయ.
పూజింపదగినవారిని పూజింపుము.
24. విశ్రామ్యంతు పాంధా స్తరోశ్ఛాయాయామ్.
బాటసారులు చెట్టు నీడను విశ్రమింతురుగాక!
25. క్షాళయతాం హస్తౌ బాలౌ.
బాలు రిద్దరు రెండు చేతులు కడగికొందురుగాక!

అభ్యాసము - 9

1. దూత	అయోధ్యా	గమ్	(లోట్)	3
2. పుత్ర	అశ్వ	ఆ - రుహ్	(లోట్)	4
3. నర	వ్యాధి	నశ్	(లోట్)	11

4.	సువర్ణకార	సువర్ణ	తుల్	(లోట్) 21
5.	బాల	హస్త	ఝల్	(లోట్) 25

సంస్కృతానువాదము - 5

1. (నీ) సోదరుని పేరు తెలుపుము.
   తవ భ్రాతుర్నామ కథయ.
2. బిడ్డలారా! బడికి పొండు. (మీ) పాఠములు నేర్చికొనుడు.
   బాలాః! పాఠశాలాం గచ్ఛత. పాఠాన్ అభ్యస్యత.
3. భగవంతుడు రాజును రక్షించుగాక!
   భగవాన్ ప్రభుం రక్షతు.
4. మనము బుద్ధిమంతుల యుపదేశముల ననుసరింతుము గాక!
   వయం ధీరాణా ముపదేశా ననుసరామ.
5. దేవతలు తృప్తినందుదురు గాక!
   దేవాః తృప్యన్తు.
6. హరి, మాధవులు వాగుటలేదు.
   హరిమాధవౌ న జల్పతః.
7. రాముని జయమునందు సంశయము వీడుము.
   రామస్య జయే సంశయం త్యజ.
8. జనుల శత్రువులు నశింతురు గాక!
   జనానాం శత్రవః నశ్యన్తు.
9. పేదలకు ధన మిమ్ము.
   దరిద్రేభ్యో ధనం యచ్ఛ.
10. బాలుడా! నిప్పును ముట్టకుము.
    బాల! అగ్నిం మా స్పృశ.
11. వాడు సోమరసము త్రాగుగాక.
    సః సోమరసం పిబతు.

12. ఆతడు తన వంశమువారి గొప్ప పనులను స్మరించుగాక!
సః స్వవంశస్య శుభాని కార్యాణి స్మరతు.
13. మనము జనుల స్తోత్రములకు యోగ్యులగుదుముగాక!
వయం జనానాం స్తోత్రాణాం పాత్రాణి భవేమ.
14. మన మిత్రుల దోషములు క్షమింతుము గాక!
అస్మాకం మిత్రాణా మపరాధాన్ క్షమామహై.
15. బాలుడా, (నీ) తండ్రిని గాఢముగ కౌగలించుకొమ్ము.
బాల! గాఢ మాలింగస్వ పితరమ్.
16. బాలులారా! మూగజీవులకు బాధ కలిగించకుడు.
బాలాః! మూకజీవినః మా బాధయధ్వమ్.
17. హరి మనస్సు కోపముచే కలత నొందకుండుగాక!
హరేః మనః కోపేన పర్యాకులం మా భవతు.
18. మేము పాపమున దొరలకుందుముగాక!
వయం పాపే మా లురామ.
19. గొల్లవాడు గోవుల నింటికి కొనిపోవుగాక!
గోపః గాః గృహం నయతు.
20. బంగారముకొఱకు ప్రజల యాశ తగ్గుగాక!
సువర్ణాయ జనానా మాశా క్షీయతామ్.
21. కుమారు లిరువురు తల్లిని సంతోషపెట్టుదురుగాక!
సుతౌ మాతరం ప్రీణీతామ్.
22. భిక్షుకులు ధాన్యము నేరుకొందురుగాక!
భిక్షుకాః ధాన్యం ఉఞ్ఛన్తు.
23. మూర్ఖులు వాగుదురు గాక!
మూర్ఖాః జల్పన్తు.

అభ్యాసము - 10

1. భ్రాతృ	నామ	కథ్	(లోట్)	1
2. భగవత్	ప్రభు	రక్ష	(లోట్)	3

3. జన	శత్రు	నశ్	(లోట్)	8
4. దరిద్ర	ధన	యచ్ఛ్	(లోట్)	9
5. తద్	సోమరస	పిబ్	(లోట్)	11
6. పితృ	గాఢం	ఆ లిఙ్గ్	(లోట్)	15
7. సుత	మాతృ	ప్రీ	(లోట్)	21
8. భిక్షుక	ధాన్య	ఈక్ష్	(లోట్)	22

ఆంధ్రానువాదము - 6

1. శత్రుభిః సహ యుధ్యస్వ.
   శత్రువులతో యుద్ధము చేయుము.
2. చిత్తం స్వాస్థ్యం లభతామ్.
   మనస్సు ఆరోగ్యము నందుగాక!
3. శిష్యాః! గురూన్ వన్దధ్వమ్.
   శిష్యులారా! గురువులను నమస్కరింపుడు.
4. ప్రజాయా హితాయ పార్థివాః ప్రవర్తన్తామ్.
   ప్రజల మేలుకొఱకు రాజులు మెలగుదురుగాక!
5. కన్యే గీతం శిక్షేతామ్.
   ఇరువురు కన్యలు పాట నేర్చుకొందురుగాక!
6. భర్తారం సేవేథామ్.
   మీ రిద్దరు భర్తను సేవింతురు గాక!
7. కథం దుఃఖం సహై.
   దుఃఖ మెటులు సహింతును.
8. కీర్తయే యతామహై.
   కీర్తికొఱకు ప్రయత్నింతుము గాక!
9. భూపతే! విజయస్వ.
   రాజా! విజయము నందుము.

10. భ్రాతు ర్గుణాన్ మా శ్లాఘధ్వమ్.
సోదరుని గుణములను పొగడవద్దు.

11. నరా ధాన్యస్య సమృద్ధ్యా మోదన్తామ్.
మనుజులు ధాన్యపు (ఆధిక్యత) సంపదచే సంతసింతురుగాక!

12. ఆచారం ప్రతిపద్యేథామ్.
(మీ రిద్దరు) ఆచారమును అనుసరించుచున్నారు.

13. జనానాం ధర్మేఽభిలాషో వర్ధతామ్.
జనులకు ధర్మమం దభిలాష పెరుగుగాక.

14. శృగాలౌ మ్రియేతామ్.
రెండు నక్కలు చచ్చుగాక.

15. వార్తాః శ్రూయన్తామ్.
వార్తలు వినబడుగాక.

16. ప్రశ్రయ మవలంబస్వ.
మరియాద నవలంబించుము.

17. ప్రకాశన్తాం పరాక్రమేణ నృపస్య సూనవః.
రాజు కుమారులు పరాక్రమముచే ప్రకాశింతురుగాక!

18. రమతాం చిత్తం ఛాత్రాణాం విద్యాయామ్.
విద్యార్థుల మనస్సు విద్యయందు క్రీడించుగాక!

19. సంగీత మారభామహై.
సంగీత మారంభింతుముగాక!

20. ప్రజానాం కల్యాణాయ క్లేశాః సహ్యన్తాం నృపైః.
జనుల క్షేమము కొఱకు రాజులచే కష్టములు సహింపబడుగాక!

21. ప్రేక్షస్వ వనస్య శోభామ్.
అడవియొక్క సౌందర్యమును చూడుము.

22. సంకటేఽప్యనృతం మా భాషావహై.
మే మిద్దరము కష్టములలో గూడ ననత్యము మాటాడకుందుము గాక!

23. మానిష్ట మాశంకేథామ్.
మీ రిద్దరు కీడు శంకించకుడు.
24. శోభన్తాం తరవః ఫలానా ముద్గమేన.
కాయలు కాచుటచే చెట్లు శోభిల్లును గాక!
25. దురాచారేభ్యః కల్యాణం మాశంసధ్వమ్.
మీరు దురాచారములవలన శుభము నాశించవలదు.

అభ్యాసము - 11

1. శిష్య	గురు	వన్ద్	(లోట్)	3
2. కన్యా	గీత	శిక్ష్	(లోట్)	5
3. అస్మద్	దుఃఖ	సహ్	(లోట్)	7
4. అస్మద్	సంగీత	ఆ_రభ్	(లోట్)	19

సంస్కృతానువాదము - 6

1. రాజునకు శత్రువులారా! వణకుడు.
రాజ్ఞః శత్రవః! కమ్పధ్వమ్.
2. మామిడిపండు రుచి చూడుము.
ఆమ్రం స్వాదస్వ.
3. సంస్కృతము చదువుట నారంభించుము.
సంస్కృతస్య అధ్యయన మారభస్వ.
4. మేము భగవంతుని యాదేశముల ననుసరింతుము గాక!
వయం భగవతః ఆదేశాన్ అనురుధ్యామహై.
5. చంద్రుడు ప్రకాశించుగాక!
చంద్రః ప్రకాశతామ్.
6. రెండు పుస్తకము లిటకు తేబడుగాక!
పుస్తకే అత్ర ఆనీయేతామ్.
7. మీ రిరువురు దేవదత్తుని శత్రువుగా దలంపకుడు.
యువాం దేవదత్తం శత్రుం మా మన్యేథామ్.

8. మానవుని యభివృద్ధి కానందింపుడు.
మానవస్య అభ్యుదయే మోదధ్వమ్.

9. దుష్టుడా! చావుము.
ఖల! మ్రియస్వ.

10. మనుజులు తమ దుష్కృతములకు సిగ్గుపడుదురుగాక!
మనుజాః స్వదుష్కృతేభ్యః లజ్జన్తామ్.

11. మందు గుణములు పరీక్షింపబడుగాక!
ఔషధస్య గుణాః పరీక్ష్యన్తామ్.

12. అర్హులకు సంపద లీయబడుగాక!
యోగ్యేభ్యః సంపదో దీయన్తామ్.

13. జను లెల్లపుడు సత్యము నన్వేషింతురు గాక!
జనాః సదా సత్య మన్విష్యన్తామ్.

14. పాపులను పొగడకుము.
పాపాన్ మా స్తుహి.

15. పక్షులు చెట్ల కొమ్మలనుండి యెగురును గాక!
పక్షిణః వృక్షస్య శాఖాభ్యః డయన్తామ్.

16. మూర్ఖులు మంచితనపు ఋజుత్వమును నవ్విన నవ్వుదురు గాక!
మూర్ఖాః సత్త్వస్య ఆర్జవం హసన్తు నామ.

17. ధాన్యరాశులు బ్రాహ్మణుల కీయబడుగాక.
ధాన్యస్యరాశయః బ్రాహ్మణేభ్యో దీయన్తామ్.

18. రాజు (కొక) కుమారుడు గలుగు గాక!
రాజా పుత్రం లభతామ్.

19. నీ కోరికలు (నీవు) పొందుము.—
తవ అభీష్టాన్ లభస్వ.

20. నా తండ్రి యాజ్ఞల తిరస్కరింపకుందును గాక!
మమ పితుః శాసనాని మాఽవధీరయాని.

21. మేము ఇరువురము మా శత్రువులను నాశము చేయుదుము గాక!
ఆవాం అస్మాకం శత్రూన్ నాశయావ.

22. సేవకుని రెండు తప్పులు యజమాని క్షమించును గాక!
సేవకస్య అపరాధౌ స్వామీ క్షామ్యతు.

23. శ్రమచే నైశ్వర్యమును సంపాదింపుము. యాచింపకుము.
శ్రమేణైశ్వర్యం లభస్వ. మా యాచస్వ.

24. బాలు రిరువురు మధుర భక్ష్యముల నాస్వాదింతురు గాక!
బాలౌ మోదకా నాస్వాదయతామ్.

25. మేము ఇరువురము యుద్ధమున చంపబడకుందుము గాక!
ఆవాం యుద్ధే మా హన్యావహై.

అభ్యాసము - 12

1. సంస్కృత	అధ్యయన	ఆ_రభ్	(లోట్)	3
2. మనుజ	స్వదుష్కృత	లజ్జ	(లోట్)	10
3. రాజన్	పుత్ర	లభ్	(లోట్)	18
4. యుష్మద్	అభీష్ట	లభ్	(లోట్)	19
5. అస్మద్	యుద్ధ	మా_హన్	(లోట్)	25

ఆంధ్రానువాదము – 7

1. జలం పాతుం నదీ మగచ్ఛత్.
నీరు త్రాగుటకు నదికి పోయెను.

2. కుమ్భకారేణ ఘటః కృతః.
కుమ్మరిచే కుండ చేయబడినది.

3. హరిణా సర్పో దృష్టః.
హరిచే పాము చూడబడినది.

4. గ్రామం గంతు మిచ్ఛామి.
గ్రామము పోవ గోరుచున్నాను.

5. జనానాం పీడాః పరిహర్తు మీశ్వరః సమర్థోఽస్తి.
జనుల బాధలు తొలగించుటకు దేవుడు శక్తుడై యున్నాడు.

6. భార్యాం త్యక్త్వా వనం గతః.
భార్యను విడచి యడవికి వెడలెను.

7. రామస్య పీడా నష్టా.
రాముని బాధ తొలగినది.

8. ఉపాయ శ్చింతితః.
ఉపాయ మాలోచించబడినది.

9. గృహం ప్రవిష్టః కింకరః.
సేవకు డింట బ్రవేశించెను.

10. శంబూకేన కథితాం వార్తాం శ్రుత్వా రామోఽ ముహ్యత్.
శంబూకునిచే చెప్పబడిన వార్తను విని రాముడు మూర్ఛిల్లెను.

11. నద్యాస్తీరే చిరం విహృత్యోటజం నివృత్తా సీతా.
నది యొడ్డున చాలాకాలము విహరించి సీత పర్ణశాలకు మరలి వచ్చెను.

12. గృహం ప్రవిశ్య క్వ మాతే త్యపృచ్ఛత్.
ఇంట బ్రవేశించి తల్లి యెక్కడ యని యడిగెను.

13. లక్ష్మ్యా మదేన స్పృష్టోఽసి.
ధన గర్వముచే తాకబడితివి.

14. రామేణ బహవః కూపా స్తడాగా శ్ఛ్ఖాతాః.
రామునిచే చాల నూతులు, చెరువులు త్రవ్వబడినవి.

15. ఏవ ముక్తో హరి ర్బ్రాహ్మణాయ ధన మయచ్ఛత్.
ఇట్లు చెప్పబడినవాడై హరి బ్రాహ్మణునకు ధనమిచ్చెను.

16. అశ్వ మారోఢుం మతి ర్జాతా.
గుఱ్ఱము నెక్క బుద్ధి పుట్టెను.

17. శత్రూన్ జిత్వా నగరీం ప్రావిశత్.
శత్రువులను జయించి పట్టణము ప్రవేశించెను.

18. సఖీభిః పృష్టా లలనాఽ లజ్జత.
చెలులచే నడుగబడినదై యతివ సిగ్గుపడెను.

19. క్లేశః సోఢః సీతయా.
సీతచే కష్టము సహించబడెను.

20. పృథివ్యాం చరితుం యాజ్ఞియోఽశ్వో ముక్తః.
భూమిపై తిరుగుటకు యజ్ఞాశ్వము విడువబడెను.

21. వనాత్ ప్రతినివృత్య రామో రాజ్యం కర్తు మారభత.
అడవి నుండి మరలివచ్చి రాముడు రాజ్యముచేయ నారంభించెను.

22. పంకే పతితాం ధేను ముద్ధరతి.
బురదయందు పడిన యావును లేవనెత్తుచున్నాడు.

23. రక్షితోఽస్మి దేవేన.
దేవునిచే రక్షింపబడితిని.

24. బహూని కావ్యాని పఠితాని హరిణా.
హరిచే చాల కావ్యములు చదువబడినవి.

25. ఆతపేన క్లాంతా స్తరో ర్మూలం భజామః.
ఎండకు వాడి చెట్టు నీడ నాశ్రయించుచున్నాము.

అభ్యాసము - 13

1. కుమ్భకార	ఘట	కృ	(క్త)	2
2. హరి	సర్ప	దృశ్	(క్త)	3
3. రామ	పీడా	నశ్	(క్త)	7
4. కింకర	గృహ	ప్ర-విశ్	(క్త)	9
5. సీతా	క్లేశ	సహ్	(క్త)	19

సంస్కృతానువాదము - 8

1. గాలిచే మబ్బులు త్రోసివేయబడినవి.
వాయునా మేఘా నిరస్తాః.

2. కర్షకులచే పొలములు దున్నబడినవి. విత్తనములు నాటబడినవి.
కృషీవలైః క్షేత్రాణి కృష్టాని, బీజాని ఆరోపితాని.

3. విద్యార్థికి చక్కగ విద్య గరపిన పిమ్మట నాచార్యు డాతనికి వివాహమాడ ననుమతి నిచ్చెను.
విద్యార్థినం సమ్యగధ్యాప్య, ఆచార్యః తం పరిణయాయానుమేనే.

4. సముద్రము గాలిచే కలత చెందెను.
సముద్రః వాయునా క్షుబ్ధః.

5. కుక్క యడుగుల ననుసరించి యాతడు సూచించిన చోటికి వచ్చెను.
సారమేయస్య పద చిహ్నాన్యనుసృత్య, సః నిర్దిష్టం ప్రదేశ మాగచ్ఛత్.

6. సీత రావణుని భక్తికి సంతోషించెను.
సీతా రావణస్య భక్త్యా పరితుష్టా.

7. గుణములనువిత్తు భగవంతునిచే జనులహృదయములలో వేయబడెను.
గుణరూపోఽంకురః భగవతా జనానాం హృదయే ఆరోపితః.

8. శత్రువును జయింప సన్నద్ధుడవు కమ్ము.
శత్రుం జేతు ముద్యతో భవ.

9. యుద్ధమున చాలామంది సైనికులు మడిసిరి.
యుద్ధే బహవః సైనికాః హతాః.

10. ఆమె తన మరణించిన భర్తను స్మరించి మరల మూర్ఛ నందెను.
సా ఆత్మనో మృతభర్తారం స్మృత్వా పునరపి మూర్ఛితా.

11. అభిషేక సమయమున చెరసాలనుండి జను లెల్లరు విడువబడిరి.
అభిషేకసమయే సర్వే జనాః కారాగారాత్ విసృష్టాః.

12. బాలుడు చంద్రుని పట్టుకొన గోరుచున్నాడు.
బాలః చంద్రం ధర్తుం ఇచ్ఛతి.

13. నారాయణుడు తన ప్రయత్నమునకు ఫలము పొందెను.
నారాయణః స్వ యత్నస్య ఫలమలభత.

14. దేవతకు ప్రణమిల్లిన పిదప నాతడు గుడినుండి తిరిగివచ్చెను.
సః దేవతాం ప్రణమ్య, దేవ మన్దిరాత్ ప్రతినివృత్తః.

15. హరి తప్పులు తండ్రిచే క్షమింపబడినవి.
హరే రపరాధాః పిత్రా అక్షమ్యన్త.

16. కొండ నెక్కిన పిదప, నాత డొక సరస్సు చూచెను.
పర్వతమారుహ్య, స ఏకం సరః అపశ్యత్.

17. భయమునకు కారణము తొలగెను.
భయస్య కారణం అపగతమ్.

18. ఆతడు దుష్టులను మంచి మార్గమున నడుప ప్రయత్నించును.
సః దుష్టాన్ సన్మార్గే నేతుం ప్రయతతే.

19. ఆ బాలుడు సముద్రపు టొడ్డున విడువబడెను.
సః బాలః సముద్ర తటే త్యక్తః.

20. ప్రపంచము యొక్క దుఃఖముల ననుభవించిన పిమ్మట సన్యాసి యయ్యెను.
ప్రపంచస్య దుఃఖా న్యనుభూయ స యతి రభవత్.

21. మార్గమున ననేక గ్రామములు సైనికులచే తగులబెట్టబడెను.
మార్గే అనేకే గ్రామాః యోధైః దగ్ధాః.

22. తన మిత్రునకు బదులు పలికి యాత డూరకుండెను.
స్వం మిత్రం ప్రతిభాష్య స తూష్ణీం బభూవ.

23. హరి భార్య కొక కుమారుడు పుట్టెను.
హరి (రేః) భార్యాయాః పుత్రో జాతః

24. ఉదయము లేచినపిమ్మట, జనులు (వారి) ముఖములు కడగికొందురు
ప్రాత రుత్థాయ జనాః ముఖాని ప్రక్షాళయన్తి.

25. దొంగలు రాజు నధికారులచే బంధింపబడిరి.
చోరాః రాజ్ఞః అధికృద్భిః బద్ధాః.

అభ్యాసము - 13

1.	వాయు	మేఘ	నిర్_అస్	(క్త)	1
2.	కృషీవల	క్షేత్ర	కృష్	(క్త)	2
3.	సముద్ర	వాయు	క్షుభ్	(క్త)	4
4.	చోర	అధికృత్	బన్ధ్	(క్త)	25

(అభ్యాసము సమాప్తము)

ఆంధ్రానువాదము – 8

1. విపదాభిభూతోఽపి న ధర్మం త్యజేయమ్.
ఆపదచే నెదుర్కొనబడినను ధర్మము విడువను.
2. ఇచ్ఛామి సోమం పిబేద్భవాన్.
తాము సోమము త్రాగ గోరుదును.
3. కిం భో నృత్యం శిక్షేయోత గానమ్.
అయ్యా! నృత్యము నేర్తునా లేక పాటనా?
4. భూరిణా ప్రయత్నేన తత్త్వ మవగచ్ఛేః.
అధిక ప్రయత్నముచే నిజము తెలియగలవు.
5. పుత్రాః సుచరితైః పితరా ప్రీణయేయుః.
కుమారులు మంచి యాచరణములచే తల్లిదండ్రులను సంతోష పెట్టుదురు.
6. ఈశ్వరస్య పూజయా శాంతిం విందేవహి.
భగవంతుని పూజచే మే మిరువురము శాంతిని పొందుదుముగాక.
7. రజ్జుం సర్పం న మన్యేధ్వమ్.
త్రాడును (మీరు) పాముగా తలంపకుడు.
8. దుర్దశాం గతే నరి క్షుద్రోఽప్యహిత మాచరేత్.
మనుజుడు దుర్దశ నందగా హీనుడుగూడ కీడు చేయును.
9. వర్ధమానం వ్యాధిం జయన్తం శత్రుం చ నోపేక్షేత.
పెరుగుచున్న రోగమును, జయించుచున్న శత్రువును ఉపేక్షించ రాదు.

10. పండితానాం సమాజేఽపండితా మౌనం భజేయుః.
పండితుల సభయందు మూర్ఖులు మౌన మాశ్రయింపవలెను.

11. కుసుమైః సురభిణి హర్మ్యేఽధ్వఖేదం నయేథాః.
పూవులచే పరిమళించు భవనమున మార్గాయాసము పోగొట్టు కొనుము.

12. ప్రజానా మనురంజనాయ రాజానో యతేరన్.
రాజులు ప్రజల నానందపెట్టుటకు ప్రయత్నింపవలెను.

13. సువృత్తాయ నృపతయే ప్రజా న ద్రుహ్యేయుః.
మంచి నడవడి కల రాజునకు ప్రజలు ద్రోహము చేయరు.

14. యది హరి ర్విమార్గా న్నివర్తేత శోభనం భవేత్.
హరి చెడుమార్గమునుండి మరలినచో శుభము కలుగును.

15. ధర్మే రతాః ప్రజ్ఞా హరిం పశ్యేయుః.
ధర్మమం దాసక్తులగు బుద్ధిమంతులు హరిని దర్శింతురు.

16. వత్సౌ మాతు రాజ్ఞా మనురుధ్యేయాథామ్.
ఇరువురు బిడ్డలారా! తల్లి యాజ్ఞ పాటింపుడు.

17. ధైర్య మవలంబ్య శత్రుభిః సహ యుధ్యేథాః.
ధైర్యము వహించి శత్రువులతో యుద్ధము చేయుము.

18. నారాయణ స్యాలస్యా ద్దారిద్ర్యం నిష్పద్యేత.
నారాయణుని సోమరితనమువల్ల దారిద్ర్యము కలుగవచ్చును.

19. శిష్య స్యావినయం గురు ర్న సహేత.
శిష్యుని యవినయము గురువు సహింపరాదు.

20. విపత్తౌ ధీరో న ముహ్యేత్, ధర్మం వా న పరిత్యజేత్.
ఆపదయందు ధీరుడు తెలివిదప్పరాదు, ధర్మమును విడువరాదు.

21. ఇచ్ఛామి పునరపి పుణ్యాం భాగీరథీ మవగాహేవహీ త్యవద ద్రామం సీతా.
తిరిగి పవిత్రమైన గంగానదిలో మన మిరువురము స్నానము చేయవలెనని యున్నదని సీత రామునితో చెప్పెను.

22. సంశ్రయాయ ప్రాప్తే మిత్రే ప్రథమ సుకృతాని స్మృత్వా
క్షుద్రోఽపి న విముఖో భవేత్.
ఆశ్రయించుటకు మిత్రుడు వచ్చినపుడు మొదటి యుపకృతిని
తలచి నీచుడును పెడమొగము జూపడు.

23. తృషితాయ జలం యచ్ఛే ద్ధరే ద్దీనస్య చాపదమ్.
దప్పిక గొన్నవానికి నీరీయవలెను. దీనుని యాపద పోగొట్టవలెను.

24. నీచై రాఖ్యం గిరిమధివసే స్తత్ర విశ్రామహేతోః.
నీచైః అను పేరుగల కొండపై విశ్రాంతికొఱకు నిలువుము.

25. సూర్యే తప త్యావరణాయ దృష్టేః కల్పేత లోకస్య కథం
తమిస్రా.
సూర్యుడు వెలుగుచుండగా చీకటి యెటులు కనులు గప్పజాలును?

సంస్కృతానువాదము - 8

1. మీ రిద్దరు ఇంటికి తిరిగి వచ్చినపుడు చేతులు కాళ్ళు కడిగికొన
వలయును.
గృహం ప్రతినివృత్య యువాం హ స్తపాదౌ ప్రక్షాళయేతామ్.

2. మనుజులు తమ మిత్రులను మరువరాదు.
జనాః స్వమిత్రాణి న విస్మరేయుః.

3. నీవు విషము రుచి చూచుచో చచ్చెదవు.
యది త్వం విషం స్వదేథాః తర్హి మ్రియేథాః.

4. రెండు పుస్తకములు రెండు చేతులలో మోయవచ్చును.
పుస్తకే హస్తాభ్యాం నయేథాః.

5. మీ రిరువురు మీ గురువువద్ద న్యాయము నేర్వవలెను.
యువాం యుష్మద్గురోః సమీపే న్యాయం అధీయాయాథామ్.

6. మన మొక చెట్టు నీడను కూరుచుందము.
వయం కస్యచిత్ వృక్షస్య ఛాయాయా ముపవిశేమ.

7. రాజులు (తమ) ప్రజలను అపాయములనుండి రక్షింపవలెను.
రాజానః ప్రజాః అపాయేభ్యో రక్షేయుః.
8. మనము భగవంతుని పవిత్ర హృదయముతో పూజించవలెను.
వయం దేవం పవిత్రేణ హృదయేన పూజయేమహి.
9. (నీవు) పేదలకు ధన మీయవలయును.
దరిద్రేభ్యో ధనం యచ్ఛేః.
10. నీ ధర్మములలో తప్పు చేయరాదు.
తవ ధర్మేషు మా మాద్యేః.
11. జనులు కారణములేక వ్యాకుల పడరాదు.
జనాః వినా కారణం మా క్షుభ్యేయుః.
12. ఎవ్వడును ఇతరుల సొత్తు పొందరాదు.
న కోఽపి పరస్య సంపదం లభేత.
13. రాజు మూర్ఖులిద్దరు కొట్టబడవలెనని యాజ్ఞాపించెను.
రాజా మూర్ఖౌ తాడ్యేయాతామితి ఆజ్ఞాపయత్.
14. మనదేశ రక్షణకై మనము మరణించినచో పేరు పొందుదుము.
స్వదేశ రక్షణాయ యది వయం మ్రియేమ కీర్తిం లభేమ.
15. న్యాయస్థానములలో సాక్షులు నిజము పలుకవలెను.
న్యాయస్థానేషు సాక్షిణః సత్యం వదేయుః.
16. నేను కాశీ పోవుచో, చాల సంస్కృత గ్రంథములు తెచ్చెదను.
యద్యహం కాశీం గచ్ఛేయమ్, తర్హి బహూన్ సంస్కృత గ్రంథా
నానేష్యామి.
17. నీ వసత్యము పలుకుచో నీ యజమానులచే కొట్టబడెదవు.
యది త్వ మసత్యం వదేః, తర్హి త్వం స్వామిభిః తాడ్యేథాః.
18. రాజు శత్రువులతో యుద్ధము చేయుటకు సైనికులను పట్టణము
వెలుపలకు కొనిపోయెను.
రాజా శత్రుభి ర్యోద్ధుం, సైనికాన్ పట్టణస్య బహి రనయత్.

19. నేను చెడ్డపని చేయుచుండగ చూడబడినచో నా యజమానులచే శిక్షింపబడెదను.
యద్యహం పాపం కుర్వన్ దృశ్యేయమ్, తర్హి స్వామిభిః శిక్ష్యేయమ్.

20. ఆ పేదవారు పట్టణములో బిచ్చమెత్తుచో ధనము లభించునా?
యది తే దరిద్రాః పట్టణే యాచేరన్, తర్హి కిం తే ధనం లభేరన్.

21. నా తల్లిదండ్రులు సంతోషించుటకొఱకు నా తోబుట్టువులకు చాల ధన మిత్తును.
మమ పితరౌ తుష్యేతా మితీచ్ఛన్, మమ భగినీభ్యో భూరి ధనం యచ్ఛేయమ్.

22. ఆలుమగలు ప్రతి దిన మింట నగ్నిని పూజింపవలెను.
జాయాపతీ ప్రత్యహం గృహేఽగ్నిం పూజయేతామ్.

23. నరుడు తన ధర్మము ననుష్ఠించుటలో కష్టము సరకుచేయరాదు.
నరః స్వధర్మస్యానుష్ఠానే శ్రమం న గణయేత్.

24. విద్యార్థులు తమ గురువును నమస్కరింపవలెను.
విద్యార్థినః స్వగురుం ప్రణమేయుః.

25. విఘ్నములచే నడ్డగింపబడినను ప్రారంభించిన పని విడువరాదు.
విఘ్నై రావృతోఽపి ప్రారబ్ధం కార్యం న త్యజేత్.

కొన్ని ముఖ్య కృత్ప్రత్యయములు

1. భావార్థకములు:

1. అఙ్ (అ)	భిదా	భేదము
2. అథుచ్ (అథు)	శ్వయథుః	వాపు (రోగము)
3. అని	జననిః	పుట్టుక
4. అప్ (అ)	స్తవః	నుతించుట
5. క (అ)	విఘ్నః	అంతరాయము
6. క్తిన్ (తి)	కృతిః	పని

7. క్యప్ (య) కృత్యమ్ పని
8. ణముల్ (అమ్) కారం కారం చేసి చేసి

2. భావాద్యర్థకములు

1. అ పిపాసా దప్పిక
2. అ ఊహః ఊహ
3. ఖముఞ్ (అ) చోరంకారం దొంగ దొంగ యని యఱచుట
4. ఘఞ్ (అ) త్యాగః దానము చేయుట
5. యత్ (య) భవ్యమ్ కాదగినది
6. ర హింస్రః క్రూరము
7. ల్యుట్ (యు) కరణమ్ చేయుట

3. భావకర్మార్థకములు

1. అనీయర్ (అనీయ) కరణీయమ్ చేయదగినది
2. క్త (త) మితః కొలువబడినది
3. క్యప్ (య) కృత్యమ్ పని
4. ణ్యత్ (య) కార్యమ్ చేయదగినది. పని
5. తవ్యత్ (తవ్య) భవితవ్యమ్ కాదగినది
6. తవ్య కర్తవ్యమ్ చేయదగినది

4. కర్త్రర్థకములు.

1. అణ్ (అ) స్వర్ణకారః కమసాలి
2. అతృన్ (అత్) జరత్ ముదుసలి
3. ఉ దిదృక్షుః చూడ గోరినవాడు
4. ఉకఞ్ (ఉక) ఘాతుకః హింసించువాడు
5. క (అ) గిలః మొసలి
6. క్తవతు (తవత్) స్థితవాన్ ఉండినవాడు
7. క్విన్ (-) దృక్ చూపు
8. క్విప్ (-) ప్రసూః తల్లి

9. ఖచ్ (అ)	ప్రియంవదః	ప్రియము పలుకువాడు
10. ఖల్ (అ)	సుకరమ్	సుఖముగ చేయదగినది
11. ణిని (ఇన్)	స్థాయీ	నిలచునది
12. తృచ్ (తృ)	భోక్తా	తినువాడు
13. ల్యుట్ (యు_అన)	నందనః	కుమారుఁడు
14. వనిప్ (వన్)	యజ్వా	యాగమొనర్చినవాడు

5. శీలార్థకములు:

1. ఆరు	శరారు	చంపునది
2. ఆలుచ్ (ఆలు)	స్పృహయాలుః	కోరువాడు
3. ఇని (ఇన్)	జనిః	పుట్టుక
4. ఇష్ణుచ్ (ఇష్ణు)	ప్రభవిష్ణుః	ప్రభావశీలుఁడు
5. క్ను (ను)	స్థాస్నుః	స్థిరముగ నుండునది
6. క్మరచ్ (మర)	అద్మరః	తిండిపోతు
7. క్వనిప్ (వన్)	సుదామా	బాగుగ నిచ్చువాడు
8. క్వరప్ (వర)	జిత్వరః	జయించువాడు
9. తృన్ (తృ)	భోక్తా	భుజించువాడు
10. వుఞ్ (వు_అక)	నిందకః	నిందించువాడు

6. శీలాద్యర్థకములు:

1. ఇత్ను	స్తనయిత్నుః	ఉరుమునది (మబ్బు)
2. క్రు (రు)	భీరుః	పిరికివాడు
3. క్రుకన్ (రుక)	భీరుకః	,,
4. క్లుకన్ (లుక)	భీలుకః	,,
5. ఖిష్ణుచ్ (ఇష్ణు)	ఆఢ్యంభవిష్ణుః	మెచ్చుకొనదగిన స్వభావము కలవాడు
6. గ్స్ను (ను)	జిష్ణుః	జయించు స్వభావము కలవాడు

7. ఘినుణ్ (ఇన్)	త్యాగీ	దాత
8. ఘురచ్ (ఉర)	భంగురః	నశించునది
9. చానశ్	భుంజానః	అనుభవించువాడు

7. వివిధములు·

1. ధాతువు తెలుపుట:

ఇక్ (ఇ)	వచిః	వచ్ ధాతువు

2. అధికరణము·

కిః (ఇ)	జలధిః	సముద్రము

3. భావాధికరణము

క్విప్ (–)	సంపత్	సంపద

4. తజ్జాతము:

క్త్రి (త్రి)	పక్త్రిమము	పండినది

5. ప్రకృత్యర్థము.

క్త్వా (త్వా)	గత్వా	వెడలి

6. భూతము:

క్వస్ (వస్)	తస్థివాన్	ఉండినవాడు

7. భావము (క్రియార్థక్రియ)

తుమున్ (తుమ్)	కర్తుమ్	చేయుటకు

8. కరణము:

ఉసి (ఉస్)	చక్షుః	కన్ను

కొన్ని ముఖ్య తద్ధిత ప్రత్యయములు

1. అపత్యార్థకములు:

1. ఆరక్ (ఆర)	గాంధారః	ఉడుము పిల్ల
2. ఐరక్ (ఐర)	చాటకైరః	పిచ్చుక మగపిల్ల
3. రక్ (ర_ఇక)	రైవతికః	రేవతి కుమారుడు
4. ఢక్ (ఢ_ఏయిన్)	గౌధేరః	ఉడుముపిల్ల

5. ణ్య (య)	దైత్యః	దితి కుమారుడు
6. వ్యత్ (వ్య)	భ్రాతృవ్యః	సోదరుని బిడ్డ

2. అపత్యాద్యర్థకములు

1. అఞ్ (అ)	వైదః	విదునకు సంబంధించినవాడు
2. అణ్ (అ)	శైవః	శివునకు సంబంధించినవాడు
3. ఇఞ్ (ఇ)	కార్ష్ణిః	కృష్ణుని కుమారుడు
4. ఛణ్ (ఛ-ఈయ)	పైతృష్వస్రీయః	మేనత్త కుమారుఁడు
5. ఢక్ (ఢ-ఏయ)	ఆగ్నేయః	అగ్నికుమారుఁడు లేక అగ్ని దేవతగా కలది
6. ఫక్ (ఫ-ఆయన)	నాడాయనః	నడుని కుమారుఁడు
7. ఫిఞ్ (ఫి-ఆయని)	నైకాయనిః	నీకుని కుమారుఁడు
8. ఫిన్ (ఫి-ఆయని)	గ్లుచుకాయనిః	గ్లుచుకుని కుమారుడు
9. యఞ్ (య)	గార్గ్యః	గర్గుని కుమారుడు గోత్రాపత్యమును
10. ష్ఫ (ఫ-ఆయన)	కాత్యాయనః	కాత్యుని కుమారుడు

3. గోత్రార్థకములు:

1. ఫక్ (ఫ-ఆయన)	వాత్స్యాయనః	వత్సగోత్రమున పుట్టినవాడు
2. యఞ్ (య)	గార్గ్యః	గర్గ ,, ,,
3. ష్యఙ్ (య)	క్రౌడ్యా	క్రౌడి కుమార్తె

4. స్వార్థకములు

1. ఈకక్ (ఈక)	తార్తీయీకః	మూడవది
2. క	అధికః	ఎక్కువ
3. కటచ్ (కట)	సంకటమ్	కష్టము
4. తాతిల్ (తాతి)	సర్వతాతిః	(అన్ని)

5. ధీముఞ్ (ధీమ్)	ద్వైధీః	రెండు విధములు
6. ర	కుటీరః	కుటీరము
7. శంకటచ్ (శంకట)	విశంకటః	విస్తారము

5. సమూహార్థకములు:

1. ణస్ (అ)	పార్శ్వమ్	పర్శు సమూహము
2. త్ర	గోత్రా	గో సమూహము
3. య	వాత్యా	సుడిగాలి (వాత సమూహము)
4. వుఞ్ (వు_అక)	రాజకమ్	రాజ సమూహము
5. స్కంధచ్ (స్కంధ)	గజస్కంధః	ఏనుగుల గుంపు

6. సమూహాద్యర్థకములు

1. ఊలచ్ (ఊల)	వాతూలః	వాయు సమూహము
2. కటచ్ (కట)	అవికటమ్	మేకల సమూహము
3. నఞ్ (న)	స్త్రైణమ్	స్త్రీ సమూహము
4. స్నఞ్ (స్న)	పౌంస్నమ్	పురుష సమూహము

7. విభక్త్యర్థకములు:

1. అత్ (అ)	క్వ	ఎక్కడ
2. అతసుచ్ (అతస్)	దక్షిణతః	దక్షిణ దిశను
3. అసి (అస్)	పురః	ఎదుట (ప్రథమాది)
4. అస్తాతి (అస్తాత్)	అధస్తాత్	క్రింద ,,
5. ఆచ్ (ఆ)	దక్షిణా	దక్షిణము ,,
6. ఆతి (ఆత్)	దక్షిణాత్	,, ,,
7. ఏనప్ (ఏన)	దక్షిణేన	,, (ప్రథమా సప్తమ్యా)
8. తసి (తస్)	గ్రామతః	గ్రామమునుండి మొ॥ (పంచమ్యాది)
9. త్రల్ (త్ర)	కుత్ర	ఎచట (సప్తమ్యాది)

10. రిల్ (రి)	ఉపరి	పైన	(ప్రథమాది)
11. రిష్టాతిల్ (రిష్టాత్)	ఉపరిష్టాత్	,,	,,
12. ర్హిల్ (ర్హి)	కర్హి	ఎప్పుడు	(సప్తమీ)
13. హ	ఇహ	ఇచట	,,

8. పరిమాణార్థకములు

1. ఈకన్ (ఈక)	ఖారీకమ్	ఖారి పరిమిత ద్రవ్యము
2. వతుప్ (వత్)	యావాన్	ఎంత మాత్రము

9. ప్రకారార్థకములు:

1. ఏధాచ్ (ఏధా)	ద్వేధా	రెండు విధములుగ
2. థము (థమ్)	కథమ్	ఏ విధముగ
3. ధా	యథా	ఏ విధముగనో (అట్లు)
4. ధముఞ్ (ధమ్)	ద్వైధమ్	రెండు విధములు
5. ధ్యముఞ్ (ధ్యమ్)	ఐకధ్యమ్	ఒక విధము

10. భవాద్యర్థకములు·

1. ఏణ్య	ప్రావృషేణ్యః	వర్షాకాలమున పుట్టినది
2 ఏత్య	దూరేత్యః	దూరమున పుట్టినవాడు
3. ఖ (ఖ–ఈన)	కులీనః	(మంచి) కులమున పుట్టినవాడు
4. ఖఞ్ (ఖ–ఈన)	గోష్ఠీనః	గోశాలలో పుట్టినవాడు
5. ఛ (ఛ–ఈయ)	త్వదీయః	నీవు పుట్టినవాడు
6. ఛస్ (ఛ–ఈయ)	భవదీయః	,,
7. ఞ (అ)	పౌర్వశాలః	తూర్పు యింటిలో పుట్టినవాడు
8. ఠక్ (ఠ–ఇక)	కాశికః	కాశిలో పుట్టినవాడు
9. ఞ్య (య)	గాంభీర్యమ్	గంభీరత
10. ఞ్యజ్ (య)	కౌసల్యః	కోసలదేశమున పుట్టినవాడు
11. ట్యు (యు–అన)	సాయంతనః	సాయంకాలమున పుట్టినది
12. ఠఞ్ (ఠ–ఇక)	దైనికః	పగలు పుట్టినది

13. డిమచ్ (ఇమ)	అంతిమః	చివర పుట్టినది
14. త్యక్ (త్య)	దాక్షిణాత్యః	దక్షిణమున బుట్టినవాడు
15. త్యప్ (త్య)	ఇహాత్యః	ఇచట బుట్టినవాడు
16. మ	ఆదిమః	తొలుత బుట్టినవాడు

11. మత్వర్థకములు:

1. ఆటచ్ (ఆట)	వాచాటః	అమితభాషి
2. ఆమినిచ్ (ఆమిన్)	స్వామీ	సొత్తు కలవాడు
3. ఆలచ్ (ఆల)	వాచాలః	అమితభాషి
4. ఆలుచ్ (ఆలు)	హృదయాలుః	సహృదయుఁడు
5. ఇని (ఇన్)	జ్ఞానీ	జ్ఞానము కలవాడు
6. ఇలచ్ (ఇల)	ఫేనిలః	నురుగు కలది
7. ఈమసచ్ (ఈమస)	మలీమసః	మలినము
8. ఉరచ్ (ఉర)	దంతురః	మంచి దంతములు గలది
9. గ్మిని (గ్మిన్)	వాగ్మీ	మంచి మాటకారి
10. ఠన్ (ఠ_ఇక)	ధనికః	ధనము కలవాడు
11. డ్వలచ్ (వల)	నడ్వలః	గడ్డి గల ప్రదేశము
12. తప్ (త)	పర్వతః	కొండ
13. తి	కాంతిః	ప్రకాశము
14. న	అంగనా	సుందరి
15. మ	ద్రుమః	చెట్టు
16. ర	మధురః	తియ్యనిది
17. లచ్ (ల)	చూడాలః	మంచి జుట్టు కలది
18. వ	కేశవః	కేశిని చంపినవాడు
19. వలచ్ (వల)	శిఖావలః	శిఖ కలవాడు
20. విని (విన్)	యశస్వీ	కీర్తిమంతుడు
21. శ	రోమశః	రోమములు కలవాడు

K 11

12. వివిధములు

క్రింది 'ఘటనా'ది పదము లన్నిటికిని 'అర్థకము' అని చేర్చి చదువునది.

1. ఘటనార్థకము	అరచ్ (అర)	కర్మరః	కర్మశూరుఁడు
2. భాగాది	అన్ (అ)	భాగః	భాగము
3. అవయవ	అయచ్ (అయ)	ఉభయమ్	రెండవయవములు కలది
4. అసహాయ	ఆకినిచ్ (ఆకిన్)	ఏకాకీ	ఒంటరి
,,	నా	వినా	లేక
5. సంజాత	ఇతచ్ (ఇత)	కోరకిత	మొగ్గ తొడిగినది
6. ప్రకర్ష	ఇష్ఠన్ (ఇష్ఠ)	లఘిష్ఠ	మిక్కిలి చిన్నది
,,	ఈయసున్ (ఈయస్)	ప్రేయాన్	మిక్కిలి ఇష్టుఁడు
,,	జాతీయర్ (జాతీయ)	పటుజాతీయః	మిక్కిలి సమర్థుఁడు
7. సంవత్సర	ఆరి	పరారి	సంవత్సరము
,,	ఉతి (ఉత్)	పరుత్	
,,	సమసణ్ (సమస్)	ఐషమః	
8. దిన	ఏద్యవి	పరేద్యవి	మరుసటి రోజు
,,	ఏద్యుసుచ్ (ఏద్యుస్)	పరేద్యుః	,,
,,	ద్యస్	సద్యః	అప్పుడే
,,	దుస్	ఉభయద్యుః	రెండు రోజులు
9. కుత్సిత	క	అశ్వకః	గుఱ్ఱము

స్త్రీ ప్రత్యయములు

1. 'ఆ'కారము మాత్రము మిగులు ప్రత్యయములు—
   1. టాప్, 2. డాప్. 3. చాప్.
2. 'ఈ'కారము మాత్రము మిగులు ప్రత్యయములు—
   1. ఙీప్. 2. ఙీష్, 3. ఙీన్.
3. ఊకారము మిగులు ప్రత్యయము—ఊఙ్.
4. తి—యువన్ శబ్దమున నకారస్థానమున 'తి' అను తద్ధిత ప్రత్యయము వచ్చును.
5. 'ష్ఫ' అను తద్ధిత ప్రత్యయము. ష్ఫాంత ప్రాతిపదికకు ఙీష్ (ఈ) వచ్చును.

1. టాప్ (ఆ) ప్రత్యయాంత రూపములు

ప్రకృతి	స్త్రీ ప్రత్యయాంతము	అర్థము
1. అజ	అజా	ఆడు మేక
2. ఏడక	ఏడకా	ఆడుగొఱ్ఱె
3. అశ్వ	అశ్వా	ఆడుగుఱ్ఱము
4. చటక	చటకా	ఆడు పిచ్చుక
5. మూషిక	మూషికా	ఆడుఎలుక
6. బాల	బాలా	బాలిక
7. వత్స	వత్సా	ఆడపిల్ల
8. హోడ	హోడా	బాలిక
9. మంద	మందా	మూరుఖురాలు
10. విలాత	విలాతా	బాలిక
11. ఖట్వ	ఖట్వా	మంచము
*12. సంఫల	సంఫలా	సమృద్ధిగా పండ్లు కలది

* 12 నుండి 16 వఱకు సంఫలా మున్నగు నైదును ఓషధుల పేళ్లు.

13. భస్త్రఫల	భస్త్రఫలా	కమ్మరి కొలిమితిత్తివంటి పండ్లు కలది
14. అజినఫల	అజినఫలా	తోలువంటి పండ్లు కలది
15. శణఫల	శణఫలా	జనుమువంటి పండ్లు కలది
16. పిండఫల	పిండఫలా	పిండములవలె గుండ్రని పండ్లు కలది
17. సత్పుష్ప	సత్పుష్పా	పూలు కలది
18. ప్రాక్ పుష్ప	ప్రాక్ పుష్పా	తూర్పున పూలు కలది
19. ప్రత్యక్ పుష్ప	ప్రత్యక్ పుష్పా	పడమట పూలు కలది
20. కాండపుష్ప	కాండపుష్పా	స్కంధమున పూలు కలది
21. ప్రాంతపుష్ప	ప్రాంతపుష్పా	ప్రక్కల పూలు కలది
22. శతపుష్ప	శతపుష్పా	నూరు పూలు కలది
23. ఏకపుష్ప	ఏకపుష్పా	ఒక్కే పూవు కలది
24. శూద్ర	శూద్రా	శూద్రజాతి స్త్రీ
25. క్రుంచ్	క్రుంచా	ఆడుక్రొంచ పిట్ట
26. ఉష్ణిహ్	ఉష్ణిహా	ఒక ఛందస్సు
27. దేవవిశ్	దేవవిశా	'మరుత్తు' అను దేవగణమునకు చెందిన స్త్రీ
28. జ్యేష్ఠ	జ్యేష్ఠా	మొదట పుట్టినది, జ్యేష్ఠుని భార్య
29. కనిష్ఠ	కనిష్ఠా	కడగొట్టుది, కడగొట్టువాని భార్య
30. కోకిల	కోకిలా	ఆడుకోకిల
31. అమూల	అమూలా	మొదలు లేనిది
32. ద్విపద	ద్విపదా	రెండు పదముల ఋక్కు
33. ఏకపద	ఏకపదా	ఒక పదముకల ఋక్కు
34. సర్వక	సర్వికా	ప్రతి యొక స్త్రీ

35. కారక	కారికా	పనిచేయు స్త్రీ
36. నౌక	నౌకా	నావ
37. శక	శకా	సమర్థురాలగు స్త్రీ
38. బహుపరివ్రాజక	బహుపరివ్రాజకా	చాలమంది సన్యాసులు కల నగరి
39. నందన	నందనా	ఆనందింప జేయునది(పుత్రిక)
40. కటుక	కటుకా	కారపు రుచి కలది
41. రాక	రాకా	పూర్ణచంద్రుఁడు కల రాత్రి (పూర్ణిమ)
42. మామక	మామికా	నాది
43. నరక	నరికా	నరులను బిలుచు స్త్రీ
44. దాక్షిణాత్యక	దాక్షిణాత్యికా	దక్షిణ దిక్కున సమీపమున నుండు స్త్రీ
45. ఇహాత్యక	ఇహాత్యికా	ఇచట నుండు స్త్రీ
46. యక	యకా	ఏ స్త్రీ (యెూ ఆమె)
47. సక	సకా	ఆమె
43. ఉపత్యక	ఉపత్యకా	కొండ చెంత నున్న భూమి
49. అధిత్యక	అధిత్యకా	కొండమీది నేల, ఎత్తైన నేల
50. జీవక	జీవకా	జీవించునది
51. భవక	భవకా	ఉండునది
52. దేవదత్తక	దేవదత్తికా, దేవకా	దేవదత్త యను స్త్రీ
53. క్షిపక	క్షిపకా	ప్రేరణ చేయునది
54. ధ్రువక	ధ్రువకా	స్థిరముగ నుండునది
55. కన్యక	కన్యకా	అవివాహిత
56. తారక	తారకా, తారికా*	నక్షత్రము *దాటించునది
57. వర్ణక	వర్ణకా, వర్ణికా*	వస్త్రము*స్తోత్రము చేయునది
58. వర్తక	వర్తకా, వర్తికా	మీన వల్లంకి పిట్ట

59. అష్టక	అష్టకా, అష్టికా	శ్రాద్ధము, ఎనిమిది (అధ్యాయములు) కలవి,అష్టాధ్యాయి
60. సూతక	సూతకా, సూతికా	బాలింతరాలు
61. పుత్రక	పుత్రకా, పుత్రికా	కొమరిత
62. బృందారక	బృందారకా, బృందారికా	'దూపిముఖ్య' యను దేవత
63. ఆర్యక	ఆర్యకా, ఆర్యికా	ఆర్యురాలు
64. చటకక	చటకకా, చటకికా	ఆడుపిచ్చుక
65. సాంకాశ్యక	సాంకాశ్యికా	చేరువ నున్న నగరి
66. అశ్వక	అశ్వికా	ఆడుగుఱ్ఱము
67. శుభంయక	శుభంయికా	శుభము కలిగించునది
68. సునయక	సునయికా	మంచి నీతి కలది
69. సుపాకక	సుపాకికా	బాగుగ వంట చేయునది
70. అనేషక	అనేషకా	అపరిచిత కానిది (తెలిసినది)
71. పరమైషక	పరమైషకా	శ్రేష్ఠురాలగు నామె
72. అద్వక	అద్వకే	తెలియబడని రెండు
73. పరమద్వక	పరమద్వకే	శ్రేష్ఠములగు రెండు
74. స్వక	స్వికా	తనది
75. పరమస్వక	పరమస్వికా	శ్రేష్ఠమగు తనది
76. నిర్భస్త్రక	నిర్భస్త్రకా, నిర్భస్త్రికా	కమ్మరి కొలిమితిత్తి నుండి పైకి వచ్చినది
77. ఏషక	ఏషకా, ఏషికా	తెలియబడని ఇది
78. ఏతక	ఏతకే (ద్వి)	అజ్ఞాతలగు వీరిద్దరు
79. అజక	అజకా, అజికా	ఆడుమేక
80. జ్ఞక	జ్ఞకా, జ్ఞికా	తెలియబడని పండితురాలు
81. ద్వక	ద్వకే, ద్వికే	తెలియబడని ఇద్దరు స్త్రీలు

82. నిస్స్వక	నిస్స్వకా, నిస్స్వికా	ధనము లేని స్త్రీ
83. గంగక	గంగకా, గంగికా	తెలియబడని గంగ
84. అఖట్వక	అఖట్వికా	(తెలియబడని) మంచము లేని స్త్రీ
85. గంగాక	గంగాకా	తెలియబడని గంగ
86. శుభ్రక	శుభ్రికా	తెలియబడని పరిశుద్ధ స్త్రీ
87. బహుకురుచర	బహుకురుచరా	చాలమంది కురుచరులు కల నగరి
88. ద్వైప్య	ద్వైప్యా	ద్వీపమున నున్నది
89. దైవ్య	దైవ్యా	దేవుని బిడ్డ
90. కన్య	కన్యా	అవివాహిత
91. త్రిఫల	త్రిఫలా	మూడు పండ్లు కలది
92. త్ర్యనీక	త్ర్యనీకా	మూడు సేనలు కలది
93. పంచాశ్వ	పంచాశ్వా	ఐదు గుఱ్ఱములచే కొనబడినది
